To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా తగారం గ్రామంలోని అంబకుంట. మరియు కుమ్మరి, బచ్చయ్య మరమ్మతు చేయునందుకుగాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా నెమిలిగొండ గ్రామంలోని పోలకమ్మ చెరువు మరమ్మతు మరియు ఈ చెరువులోకి వచ్చే కట్టు కాల్వ త్రవ్వకుండా వున్నందుకుగాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా తిమ్మంపేట గ్రామంలోని శాపురింగ్ కుంట, జాలుకుంట, వంకాయకుంట, తూము రిపేర్ చేయునందుకు మరియు గుడి చెరువుకు వచ్చే గొదురు వాగు వద్ద పూడిక త్రవ్వటం. తొట్టకట్టడం మొదలైన రిపేయిర్సు గురించి వ్రాస్తున్నా చేయనందుకు గాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా తమ్మడపల్లి (పట్టి ఇవ్వగూడ) గ్రామం పెద (ఫ్లూర) చెరువులోకి నీరు రావడానికి కాల్వనుండి మూడు తలకాయల గండివద్ద తూము నిర్మాణం జరుగనందుకుగాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా తిడుగు గ్రామంలోని ధన చెరువులోని ఉప్పుంగల్ మీదుగా శికల్ ఆనకట్టునుండి కాల్వ మరమ్మత్ చేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా కోహ వెల్మె చోళ్ల మత్తడికి ఆనకట్ట కట్టనందుకు గాను.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా వర్ధన్నపేట కోనారెడ్డి చెర్వులోకి కూనూరు నుండి నీటికాల్వ రావటానికి

ఆనకట్ట నిర్మాణం జర్పనందుకు మరియు యిదే కాల్వకు తిడుగు, కూవ చెర్వు గ్రామాల వాలాకు తూములు వేరుగా కట్టనందున మర్రి చెర్వులోకి ప్రత్యేకమైన తూము నిర్మాణం జర్పనందుకు గాను

Rs.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా ఉప్పుంగల్ కూనూరు గర్మిళ్ళ పల్లి గ్రామాలకు నీటి సౌకర్యానికి ఉపయోగ పడే ముత్తంబండవద్ద ఆనకట్ట నిర్మాణానికి ఎలాంటి చర్య తీసుకోనందుకుగాను

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా మల్కాపురం గ్రామంలోని తూముకుంట ... పూనుకో నందుకుగాను

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా కృష్ణాజిగూడెం పాత చెరువుకు తాటికుంట వాగుకు ఆనకట్ట నిర్మాణం మరియు వాగునుండి వచ్చే కాల్వ మరమ్మత్ చేయనందుకుగాను

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా ఒగులాపురం పూరచెరువు బందరు తూము చెడిపోయిన దాన్ని మరమ్మతు చేయనందుకుగాను

To reduce the allotment of Rs 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా ఒగులాపురం గ్రామంలోని (చిన్నతండా) మిర్యాలకుంట (పెద్దతండా) గౌని చంద్రకుంట, చింతకుంట, మరియు మఖ్దాం చెరువుకు తూములు లేవు పోయినవి. మరియు బంగారువద్ద (ఎరుకలదాని వాగుకు) కుంటవేయాలని దరఖాస్తులు పెట్టుకున్నా యింతవరకు ఎలాంటి చర్య తీసుకోనందుకు గాను

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా రమ్మా డిల్లి (కట్టగూడారూ) చెరువు రిపేర్ చేయుటానికి దరఖాస్తు యిచ్చి నప్పటికి ఎలాంటి చర్య తీసుకోనందుకు గాను

To reduce the allotment of Rs 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా నారారం చెరువులోకి వచ్చే కలకుండవారి వాగుకు కోల మోటువద్ద ఆనకట్ట నిర్మాణం జరుపనందుకుగాను

Rs.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

వరంగల్ తాలూకా నూరారంలో కాముకోట వ్యాకుంట మరమ్మత్తు చేయనందుకుగాను

Mr. Deputy Speaker:—Cut motions moved.

Shi B Dharma Bhiksham:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

నల్లగొండ తాలూకాలోని గడ్డంవారి ఎడవెల్లి వాగుపై ప్రాజెక్టు నిర్మాణమునకై ప్లానులు సిద్ధమైనప్పటికి నిర్మాణం సాగించకపోవటం గురించి

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు కట్టను పెంచడం ద్వారా, అదనంగా సాగు తెచ్చే అవకాశాలను ఉపయోగించక పోయినందుకు చర్చించుటకుగాను

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri K. *Ramachandra Reddy*:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

తెలంగాణా ప్రాంతానికి చాల ముఖ్యమైన పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి సరిపోను దబ్బు కేటాయించుటలో ప్రభుత్వము చూపుతున్న అయిష్టతను నిరసించుటకుగాను

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

నల్లగొండ జిల్లాలోని చిన్న నీటి వనరులను మరమ్మతు పూర్తి చేయనందుకు గాను

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri S. Vemayya:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

For the failure of the Government to provide irrgation facilities to an extent of 30 acres of land at Palicherla village, Gudur taluk, Nellore district, to the Harijans and other poor ryots of the village.

	Rs.
To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by	100

To urge on Government to form a new tank at Mahbuguntapalem, Velupodu village, Kovur taluk, Nellore for the purpose of irrigating about 150 acres of the Government waste lands of the village.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

For the failure of the Government to complete the Kadivedi tank drainage scheme of Varimi village, Kovur taluk, Nellore district, though it has been taken up 10 years back.

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri M. Ramgopal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

For failure to repair the canals under Nizamsagar canal.

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

For failure to allot sufficient funds for Pochampad Project.

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri D. Seetharamaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,06,90,400 for irrigation by 100

To urge the Government to take up repairs of the supply channel of Chinnatippa Samudram tank (Madanapalli tank, Chittoor district) as it is breached in several points and the tank is not surplused even during heavy rains.

Mr. Deputy Speaker:—Cut motions moved.

DEMAND No. XLVII—CAPITAL OUTLAY ON MULTI-PURPOSE RIVER SCHEMES—Rs. 22,00,14,600

Sri Pillalamarri Venkateswarlu:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,00,14,600 for Capital Outlay on Multi-purpose River Schemes by. 100

For failure of the Government to allot sufficient funds for the Pochampad Project.

Rs.

To reduce the allotment of Rs. 22,00,14,600 for Capital Outlay on Multi-purpose River Schemes by 100

నాగార్జున సాగర్ ఎడమ కాలవను ఖమ్మం జిల్లా ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నందుకు, ఎడమ కాల్వ ఎలైన్‌మెంటును మార్పించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్న విషయం వర్శించుటకు

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri Poola Subbaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,00,14,600 for Capital Outlay on Multi-purpose River Schemes by. 100

Failure of the Government to start Pulivanithan channel in Cuddapah district, to relieve the chronic famine areas.

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri S. Vemayya:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,00,14,600 for Capital Outlay on Multi-purpose River Schemes by. 100

For failure of the Government to take up the Kavali Canal Scheme during the current Five-Year Plan.

To reduce the allotment of Rs. 22,00,14,600 for Capital Outlay on Multi-purpose River Schemes by. 100

To urge on Government to speed up the execution of Canupur canal work within a period of two years.

Mr. Deputy Speaker:—Cut motions moved.

DEMAND No. XLVIII—CAPITAL OUTLAY ON IRRIGATION—Rs. 11,37,22,200

Sri Pillamarri Venkateswarlu:—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 11,37,22,200 for Capital Outlay on irrigation by 100

The failure of the Government to sanction sufficient funds for the completion of the Nagarjunasagar Project and disapprove the methods adopted by the centre in sanctioning finance to the Nagarjunasagar Project.

Rs.

To reduce the allotment of Rs. 11,37,22,200 for Capital Outlay on irrigation by 100

To disapprove the policy of the Government in neglecting Vamsadhara Project.

Mr. Deputy Speaker:—Cut motions moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఒక మేజర్ డిమాండ్‌పైన చర్చ జరుగుతున్నప్పుడు దానికి సంబంధించిన మంత్రిగారు లేకపోతే, మేము ఎవరికి చెప్పుకోవాలి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మంత్రిగారు ఉంటారు. ఇప్పుడే బయటకు వెళ్లారు. వస్తారు. మీరు మాట్లాడండి.

పబ్లిక్ వర్క్సు మంత్రి (శ్రీ టి.వి. రాఘవులు):—అధ్యక్షా, నేను ఉన్నాను, జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంది. నేను నోట్ చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈ సబ్జక్టు యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యం ఆ సబ్జక్టుకు సంబంధించిన మంత్రిగారికే తెలుస్తుంది. ఇంకొకరు నోట్ చేసినందువల్ల ప్రయోజనం ఉండదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—వారు ఇప్పుడే వస్తారు. వారు అక్కడ లవుడ్‌స్పీకర్ పెట్టుకొని వింటూ ఉంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసెంబ్లీని ఈ విధంగా చూస్తే మేము—ఇక్కడ మాట్లాడినందువల్ల ప్రయోజనంలేదు. ఆయన రాకపోతే బహుశా మేము మాట్లాడటం అనవసరము. మేము చాలా ఇష్యూస్‌మీద మాట్లాడదలచుకొన్నప్పుడు—దానికి సంబంధించిన మంత్రిగారు ఇక్కడ లేకపోతే మాట్లాడటము అనవసరము. ఓపెనింగ్ స్పీచ్ ఇస్తున్నప్పుడైనా మంత్రిగారు లేకపోతే, వారెట్లా జవాబు చెబుతారు ?

We are not going to address some other Minister.

Mr. Deputy Speaker:—He may begin. The Minister will come.

Sri Vavilala Gopalakrishnayya:—Let him come and then I will begin.

Mr. Deputy Speaker:—He can speak later on. Somebody else will begin.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—డిస్కషన్ ప్రారంభించమంటే మీరు కాబట్టి ఇంకెవరు ఎట్లా మాట్లాడుతారు ?

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు (కొత్తపేట):—అధ్యక్షా, మా పార్టీ పక్షాన చెప్పింది. కేబినెట్ జాయింట్ రెస్పాన్సిబిలిటీ, మేము ఉన్నాము, నోట్ చేసుకొంటున్నాము అని ఒక సీనియర్ మంత్రిగారు చెప్పినప్పుడు -మేము మాట్లాడము అని ప్రొటెస్ట్ చేయటం న్యాయమా.

Mr. Deputy Speaker:—Opposition will have the first opportunity. Sri Vavilala is raising merely a technical point.

Sri Vavilala Gopalakrishnayya:—It is most essential. It is not only technical.

Mr. Deputy Speaker:—They come and they go. After all, this is some adjustment. Sri Vavilala is not protesting; he is simply expressing. I think.

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు:—ఆయన మాట్లాడక పోతే అభ్యంతరంలేదు. ఇంకొకరు మాట్లాడుతారు. మాట్లాడేవారికి అవకాశం ఇవ్వండి.

Mr. Deputy Speaker:—By this time, hon. Member could have commenced his speech

Sri Vavilala Gopalakrishnaiah:—I am aware of the time factor, but at the same time, I should know to whom I am speaking.

Mr. Deputy Speaker:—While giving reply, if he does not reply to some of his points, then he can raise.

Sri Vavilala Gopalakrishnaiah:—At that stage, you may say there is no time.

Mr. Deputy Speaker:—Then he can repeat the same point when he is here.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మన పక్షంమీద వారు ఇటువంటి గౌరవం చూపిస్తున్నార అనుకొంటున్నాము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అది అగౌరవము కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—తమరు చెబుతున్నారు కాబట్టి నేను చెబుతున్నాను.
With all the protest, I will speak.

Mr. Deputy Speaker:—Don't do it as a protest.

Sri Pillamarri Venkateswarlu:—Not against you, Sir.

Mr. Deputy Speaker:—If he is not there, it does not amount to any disrespect.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, తమరు పాయింట్ రెయిజ్ చేశారు కనుక నేను చెబుతున్నాను. ఇప్పుడు ప్రశ్నేమ అవి కాదు. ఒపెనింగ్ స్పీచ్‌లో అన్ని పాయింట్స్ కవర్ చేస్తారు. ఏదో సీక్రెట్ ట్రాగటాలిక్, ఎందుకో పోతే ఫరవాలేదు. కనీసం ఒపెనింగ్ ప్రారంభించే టప్పుడు అయినా కాసేపు కూర్చునిపోతే ఏమి? మంత్రిగారు డిమాండ్‌పై చర్చ ప్రారంభించేటప్పుడు ఇక్కడ

కూర్చోవలసిన అవసరం ఉంది. పార్లమెంట్‌లో చర్చ టైమ్‌లో దానికి సంబంధించిన మంత్రి లేకపోతే ఎన్ని తగాదాలు వస్తున్నవో తమకు తెలుసు. ఇది ముఖ్యమైన సబ్జెక్ట్. వారు ముఖ్యమైన మినిస్టర్. ఆయన కాదంటే ఇంకొకరు ఎవరు సంక్షన్ చేయలేరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—గోపాలకృష్ణయ్యగారు తీసుకొన్న స్టాండ్—నేను ఓవర్‌రూల్ చేయను, మినిస్టర్ ఉంటేనే మాట్లాడుతాను—అని అనటం ఆ యాటిట్యూడ్ సరైనదికాదు. అది డిస్‌రెస్పెక్ట్ చేయటమని చెప్పటం సరైనదికాదు. వారు ఉండటం అవసరమని చెప్పవచ్చును. అదిగో మంత్రిగారు వస్తున్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :— అధ్యక్షా, ప్రొటెస్ట్ అని చెప్పటం సరైనది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—గోపాలకృష్ణయ్యగారూ, ఇక ఉపన్యాసం మొదలు పెట్టండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మూడవ ప్రణాళిక ఆఖరిదశలో సమయంలో మనము ఉన్నాము. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రమని అనుకొంటున్నాము. అసలు భారతదేశమే ఎగ్రికల్చర్ కంట్రీ అని అనుకొంటున్నాము. కృష్ణా, గోదావరి ఆనకట్టలతో మన రాష్ట్రం సస్యశ్యామలం అయినదని అనుకొంటున్నాము. మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి, ఆహార సమృద్ధికి తోడ్పడుతున్నటువంటి గోదావరి ఆనకట్ట ఈనాడు చాలా ప్రమాదస్థితిలో ఉన్నదని మిత్రా కమిటీవారు రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ఈ శాసనసభకు ఇంతవరకు అందించకుండా ఎందువల్ల దాచిపెట్టవలసి వచ్చినదని అడుగుతున్నాను. ఆ కమిటీవారు వెంటనే బారేజి కట్టకపోతే ప్రమాదం వస్తుందని చెప్పారు. మేము కూడ అది ఎంత డామేజి అయినదో, ఈ మిత్రా కమిటీతో వెళ్ళి చూశాము. అనేక చోట్ల క్రాక్ అయి ఆ ఆనకట్ట ఎప్పుడు పోతుందో అన్నట్లు ఉంది. నీరు ఆ ఆనకట్టను ఎప్పుడు పడగొడుతుందో తెలియదు. ఇది పోతే 12 లక్షల ఎకరాలు ఎందుకూ కొరగాకుండా పోతుంది. అట్టి ప్రమాద పరిస్థితి ఉన్నప్పుడు దానిని గురించి బడ్జెట్ స్పీచ్‌లోగాని, ఈ డిమాండ్స్ ఎలొకేషన్స్‌లోగాని లేకపోవటం చాలా విషాదకరము. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన యొక్క బాధ్యతను గుర్తించాలి. ఇతరులకు బియ్యం పంపించేటప్పుడు ఉన్నటువంటి శ్రద్ధ ఆ బియ్యం ఉత్పత్తి చేయటానికి కావలసినటువంటి బారేజి నిర్మాణం విషయంలో చూపించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, నేను తీవ్రంగా ప్రభుత్వ వర్గాన్ని హెచ్చరిస్తున్నాను. ఇదివరకే కృష్ణా ఆయకట్టుకు కావలసిన నీరు చాలటంలేదని, రెండవ పంటకు కావలసిన నీరు ఇతర రాష్ట్రాలనుండి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ మూడు ప్రణాళికల కాలంలోను కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. ప్రధానంగా ఎక్కడ పంటలు పండిస్తారో, అక్కడే పంటకు కావలసిన నీరు ఇవ్వవలసిన అవకాశం ఉన్నప్పటికీ, కృష్ణా గోదావరి జలాలకు సంబంధించిన ఒడంబడికలో మన ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించటంలో విఫలము అయినది. చివరకు ఇతర రాష్ట్రాలతో ఒప్పందం కుదుర్చుకోవటంలో—మనకు రావలసిన నీటిని చాలా తగ్గించు కొన్నటువంటి దురదృష్టస్థితి ఏర్పడటానికి ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఏనాటికైనా ఆంధ్రదేశము-చరిత్రలో వీరు చేసిన నీటి సమస్యా ద్రోహం మాత్రం ఎప్పటికీ మరచిపోదు. ఇంటర్ స్టేట్స్ ఎగ్రిమెంట్స్ విషయం వచ్చినప్పుడు—నీళ్ళ విషయం వచ్చినప్పుడు, [illegible] విషయం వచ్చినప్పుడు, ఒక సంగతి తేల్చుకుండా, అన్నీ వాయిదా వేస్తూ కూర్చుని- ఇంతవరకు ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పటం తప్పితే వాస్తవంగా ప్రారంభించటము ఉన్నది లేదు. కేంద్ర ప్రభుత్వంతో సమయం వచ్చినప్పుడు లొంగటం, సమయం లేనప్పుడు పోట్లాడటం, ఆంధ్ర ప్రయోజనం వచ్చినప్పుడు లొంగిపోవటం

స్వంత వ్యవహారాలు వచ్చినప్పుడు పోట్లాడటం జరిగినందువల్ల, ఆంధ్ర ప్రదేశ్‌కు జరగవలసిన ప్రయోజనం జరగక నష్టపడుతున్నది. ఇంతవరకు అప్పర్ సీలేరు, వంశధార ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి రాలేదని చెప్పటానికి కారణం ఏమిటి? అని అడుగుతున్నాను. హై లెవెల్ చానల్ ఉంది. ఇప్పటికీ నీళ్ల విషయంలో తగాదా అట్లాగే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో పూర్తిగా ఆలోచించి ప్రయత్నం చేయకపోతే నష్టమని చెబుతున్నాను. అయితే ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన నాడా ప్రవీణుడు సమర్థుడు అయిన ఇంజనీర్ కేంద్రమంత్రిగా ఉండకపోతే—ఈ ప్రభుత్వ విధానంలో, ఈ నీటి సమస్యలలో ఒకటికూడ జరిగి ఉండేది కాదు. ఆంధ్ర ప్రజల తరఫున ఈ శాసన సభద్వారా మేము వారికి అనేకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాము. వారియొక్క రక్షణవల్లనే ఇంతవరకైనా జరిగిందని చెబుతున్నాను. కాని ఈ ప్రభుత్వం వారికి కావలసిన సహాయం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు ఆయనను వాటర్ డప్పన్‌చేసి, ఆయన ఏమి చేశారు, అని అసెంబ్లీలో మాట్లాడటం తగని మాట. అది ప్రభుత్వం మాట్లాడవలసిన మాటకాదు. పోచంపాడు ప్రాజెక్టు వస్తుంది వస్తుంది తయారు చేస్తున్నాం అంటారు. ఎప్పటికి వస్తుంది? ఒక ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతూ, అందులో ఒక ఇంజనీరింగ్ సెక్షన్ తీసివేశామంటారు మళ్ళీ ఉంచాము అంటారు. దాని విషయంలో ఒక నిర్ణయంలేదు. పోచంపాడు ప్రాజెక్టు విషయంలో మొదట వేసుకొన్న మేజర్ స్కీము అంతా పోయి, చివరకు నామమాత్రంగా తయారు చేసినందువల్ల, దానివల్ల తెలంగాణా ప్రజలకు ఏర్పడుతున్న నష్టానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. చరిత్రలో ఈ నష్టాన్ని ప్రజలు ఎదుర్కోవలసి ఉన్నదనేది మనంఎవరమూ మరచిపోకూడదు.

[Sri B. Sreerama Murthy in the Chair]

అందువల్ల కారణం ఏమిటి? కడం ప్రాజెక్టు ప్రారంభించాము అన్నారు. కడం ప్రాజెక్టు సమగ్రంగా పూర్తి అయిందా? దానిలో మళ్లీ extensive scheme, intensive scheme కడం దగ్గర చేస్తున్నాము అన్నారు. దాని వల్ల ఎంత నష్టం అయింది? ఎందువల్ల ఇంజనీరింగ్ పొరపాట్లు జరిగినాయి? వాటి మీద ఏమి విచారణ చేశారు? విచారణ చేసిన తరువాత ఆ పొరపాటు జరగకుండా మరొక చోట ఏమి చేశారు అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి బాధ్యత ఎక్కడ ఉన్నది. ప్రభుత్వానికి తప్పులు చేసేది తప్పితే దానిని దిద్దుకొనే బాధ్యత లేదు అని నేను మనవి చేయాల్సి వస్తున్నది. గుంటూరు కాలువ ప్రారంభించాము అని చెప్పారు. నిజమే అనుకున్నాము. మళ్లీ ఆపివేశారు అని తెలుస్తున్నది. ఇది నిజమా అబద్ధమా తెలియడం లేదు. చిన్న బ్రహ్మానంద రెడ్డిగారు మాట్లాడుతూ అదేమి లేదు. కొన్ని వంకరులు తిరగడం వల్ల diversion కు ఒకటి ఏదో ఆలోచించాము. అది ఆ హాము అన్నారు. కాలువ త్రవ్వకం లేదు అని మనవి చేస్తున్నాను ఇక్కడ workers ఎవరు లేరు. ఆ ప్రారంభోత్సవానికి మేము కూడ వెళ్ళాము. మిగిలిందల్లా ప్రారంభోత్సవం తప్పితే activity మాత్రం ఏమి లేకుండా ఉన్నది. అది ఎందువల్ల జరిగిందో శాసన సభకు జవాబు చెప్పుకోవాలని కోరుతున్నాము. కనుపూరు కాలువ ఉన్నది. అది మద్రాసులో ఉంటే వైరుధ్యం ఫలితంగా ఒకరు నీళ్ళు రావు అంటారు. ఒకరు నీరు వస్తుంది అంటారు నాగార్జున సాగర్ రెండవ phase తీసుకోక పోయినట్లయితే కనుపూర్ కాలవకు నీళ్ళు వచ్చేది. అసంభవం అవుతుంది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చేసినదని అడుగుతున్నాము. దాని విషయం

వచ్చేటప్పటికి మనం లొంగుబాటు చూపించి ఎట్లాగైనా సరే అంటున్నాము. ఇప్పుడు నాగార్జునసాగర్ canal లో దానికి కావలసిన 22 వేల క్యూసెక్కుల capacity ని స్వీకరించుకొని 10 వేల క్యూసెక్కులకు సంబంధించిన ఒక canal ను త్రవ్వుకొన్నాము. రెండవ tunnel ఎప్పుడు త్రవ్వుతారు. ఇవ్వాళ ఈ tunnel పూర్తి అయిపోయిన తరువాత మరొక tunnel త్రవ్వడానికి సాధ్యం కాదు. ప్రభుత్వం చెప్పవచ్చు. Canal ను line చేస్తాము కనుక line చేసినప్పుడు capacity పెరుగుతున్నది అందువల్ల flow ఎక్కువ అవుతుంది. ఎక్కువ నీటి వస్తుంది అంటారు. నేను అది ఒప్పుకుంటాను. ప్రాథమికంగా ఏదైతే bottleneck ఉన్నదో అది ముఖ్యం. Project కు tunnel లేకుండాపోతే—అసలు గొంతులో నుండి రాకుండా సరాసరి ఎట్లా పోతాయి? ఈ bottle neck ను ఏమి చేస్తున్నారు? దాని విషయం ప్రభుత్వం యింతవరకు ఏమి ఆలోచించింది? 3వ ప్రణాళిక అయిపోయింది. ఇప్పటికి 100 కోట్లు ఖర్చు చేశాము. ప్రణాళికలో చెప్పారు గాని దాని ప్రాతిపదిక పూర్తిగారావలసినంత రాకపోవడం చాల దురదృష్టం అని చెపుతున్నాను. ఒక వైపు కరువుతో బాధపడుతున్నాము. ఒకవైపు బంపర్ క్రాప్ వచ్చినదని సంతోషించాము. నిజంగా ఆనందించవలసిన విషయమే. ఎందువల్ల బంపర్ క్రాప్ వచ్చినదో మనం గుర్తు ఉంచుకోవాలి. వర్షాలు ఎక్కువ అయినట్లయితే ఆ వర్షం నీరు అంతా మురుగు క్రింద పోయి ఆయకట్టు area అంతా మురుగులో కొట్టుకొని వస్తున్నది. అక్కడ వాళ్ళంతా వర్షమే లేకుండా బాధపడినా మురుగు లేకుండా పోయింది. పంట హాయిగా పండి లభించింది ఇవతల కరువు ఉన్నప్పటికీ అది పండినందుకు మనలను మనమే అభినందించు కుందాము. ఈ అవమాన్ని జాగ్రత్తగా ఉంచుకొని వరదలు వచ్చినట్లయితే నివారించడానికి కావలసిన ప్రాతిపదిక ఏమి చేశారని అడుగుతున్నాను. అలా వేయడానికి కమిటీని కోరాము. మిత్రా కమిటి వచ్చినది. మిత్రా కమిటి సమగ్రమైన రిపోర్టు ఇచ్చినది. ఇంతవరకు శాసన సభకు ఆ రిపోర్టు ఇవ్వలేదు. ఎందువల్ల ఇవ్వలేదు ఆ report లో కృష్ణా గోదావరి డెల్టాల క్రింద మొత్తం సమగ్రమైన స్కీము, కొల్లేరు క్రింద ప్రత్యేకమైనటువంటివంటివి యివన్నీ చేశారు. కొల్లేరు విషయంలో మనం ఆలోచించినప్పుడు హాలెండు నుంచి మనకు expert వచ్చారు. హాలెండులో కొట్టుకు పోతున్న సమయంలో వారు చేసిన కృషి మనం జ్ఞాపకం పెట్టుకొన్నట్లయితే ఏనాటికైనానరే, కృష్ణాజిల్లా ఆయకట్టుగాని, పశ్చిమ గోదావరి జిల్లా ఆయకట్టు బ్రతకాలి అనేటట్లయితే ఆ మాదిరి స్కీము మనం తీసుకోక తప్పదు. ప్రత్యేకంగా కొల్లేరు floods కు సంబంధించి ఒక బోర్డు ఏర్పరచి దానికి కావలసిన స్కీమ్ను చేసినట్లయితే చాల ఉపయోగపడుతుంది. లేకపోతే నిరంతరంగా ఉండే వరదబాధ తప్పదు. అదే పరిస్థితిలో గుంటూరు జిల్లాలో కూడ తుంగభద్ర, భట్టిప్రోలు drains ఉన్నాయి. వాటి విషయంలో కూడ కావలసిన స్కీమ్స్ యింతవరకు తీసుకోకుండా ఉన్నారు. అందువలన సముద్రం నీరు యితరులకు వస్తే మొత్తం పంట పాడు అవుతున్నది. దానికి ఏమి చేశారు అని అడుగు తున్నాను. మనకు యిప్పుడు steel plant రాబోతున్నది మనం చాల ఉవ్విళ్ళూరుతున్నాము. ఆ steel plant వచ్చేదానికి ముందుగా, దానికి ప్రాతిపదికగా కావలసిన prerequisites అన్నీ పూర్తి చేయకపోతే అన్నీ అప్పుడు అందుకోవడం చాల కష్టం అవుతుంది. దానికి కావలసినది ఏమిటి అని ఆలోచించినప్పుడు water scheme చాల ప్రధానమైనది. దానికి రేవడస్కీము ఆలోచించారు, తాండవస్కీము ఆలోచించారు, ఏలేశ్వరం కాలువ

కూడ రావడానికి వీలు ఉన్నది అంటున్నారు గోదావరి నారాయణపురం బేరేజి కట్టి దానిలో నుంచి నీళ్లు తీసుకు రావడానికి వీలు అవుతుందేమో ఆలోచించండి. వాళ్ళు ఒక స్కీము తీసుకువచ్చేటప్పుడు దానికి కావలసిన prerequisites తీసుకురాకపోతే ఈ కారణంతో కొన్ని అవకాశం ఉంటుంది. కనుక దానికి ఏదైతే అవసరాలు ఉన్నాయో అవన్నీ వెంటనే పూర్తి చేయడానికి ఆ పథకం ఏమిటో వారికి కూడ చెప్పండి. దానికి serious గా scheme work out చేయాలి. మనకు steel plant నీళ్లకు కావలసిన prerequisites పూర్తి చేయనందువల్ల రాకపోయినట్లయితే చరిత్రలో ముందు వాళ్ళు ఎవరు మనలను సహించరు, గౌరవించరు అని మనవి చేస్తున్నాను. దానికి బాధ్యత ఈ ప్రభుత్వం వహించాలి దానికి బాధ్యత ఈ ప్రభుత్వం వహించాలి. మూడవ ప్లాన్ పూర్తి అయిపోతోంది. నాలుగవ plan లో enter అవుతున్నాము. నాలుగవ plan లో స్కీము ఆలోచించినట్లయితే ఇదివరకు మొత్తానికన్న చాల తగ్గి పోయిందనేది మరచి పోవద్దు. 4వ plan లో 8 కోట్ల రూపాయలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి చేయాలనే అభిప్రాయంతో ఉంచాము అని చెప్తున్నారు. ఇంక 16 కోట్ల రూపాయలలో ఏమి మిగులుతుందని అడుగుతున్నాను. అన్నపూర్ణ అని ప్రతి చోట చెప్పుకుంటున్నాము ఈ అన్నపూర్ణకు తిండి లేదు. అన్నపూర్ణకు సొస్థ్యం లేదు. ఈ అన్నపూర్ణమ్మకు మాత్రం ప్రతిక గలిగిన స్థితి లేదు గాని యితరులకు మాత్రం అన్నపూర్ణ అని పంపించివేస్తే ఏమి అవుతుంది ? స్వయం సమృద్ధి అయిన ఆహార విధానం కావాలి అనేటట్లయితే ఏనాటికైనా పంట పండగలిగిన ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్ కనుక దానికి కావలసిన వనరులన్నీ ప్రభుత్వం ఎంతవరకు అయితే అంతవరకు కేంద్ర ప్రభుత్వంతో పోట్లాడి సాధించ వలసిన అవసరం ఉన్నది అది చేయకపోతే ప్రజలు మీమీద పెట్టిన బాధ్యతను మీరు ద్రోహంచేసిన వారు అవుతారని మనవి చేస్తున్నాను. Medium irrigation minor irrigation schemes ఉన్నాయి. Minor irrigation schemes మనకు పెరుగుతున్నాయి. Minor irrigation schems విషయంలో 600 ఎకరాలు submersion అవుతుంది, 1,000, ఎకరాలు సాగు అవుతుంది అని చెప్తున్నారు. 600 ఎకరాలు బాగా ఉన్నది submersion ఎందుకు ? మంచి పంటలతో ఉన్నది, 400 ఎకరాల కోసం, పాడు చేయడం దేనికి ? ఇంకో స్కీము తీసుకోలేరా ? మన వాళ్ళు అది తీసుకోలేరు. ఎప్పుడూ డబ్బు వస్తున్నది ఖర్చు చేస్తున్నాము అనేటటువంటిది plan తప్పితే దాని మీద return ఎంతవస్తున్నది ? పంట ఎంత వస్తున్నది, ఎన్ని ఎకరాలు సాగుఅయింది అనేది యింతవరకు తేలకుండా ఉన్నది. ఇంతవరకు ఉన్న స్కీమ్స్ అన్నీ ఆలోచిస్తున్నప్పుడు ఎంతసేపటికి expenditure planning అయిపోతున్నది తప్పితే result planning కానటువంటి ఈ ప్రాతిపదిక విధానం ఎన్నాళ్ళు అయితే ఈ planning లో జరుగుతుందా ? అది భారతదేశ సౌభాగ్యానికి, economic planning కు గాని, ఆర్థికాభివృద్ధికి గాని ఉపయోగ పడదు. ఎంత డబ్బు ఖర్చు అయింది ? కోటి రూపాయలు మూట కట్టి సముద్రంలో పారేస్తే ఖర్చు అయినట్లే వ్రాసుకోవచ్చు. Minor irrigation లో వచ్చిన స్కీమ్స్ అన్నీ ఏదో సంతృప్తి పరచ దానికి, అక్కడ ఉన్నటువంటి వాళ్లకు ఎవరికో ఉపయోగ పరచుకోడానికి, special adjustment కోసం వాటికోసం చేయడం తరువాత అది ఎవరికో యిచ్చి వేయడం మరీ చిన్న స్కీమ్స్ వచ్చేటప్పటికి చిన్న వాళ్లకు యిస్తున్నారు. వాటికి expenditure ఏమి అయింది. కట్టారా, బాగా ఉన్నదా అని ఆలోచించే స్థితి కూడ

లేకుండా పోతున్నది. నేను చూసినవి కొన్ని projects ఉన్నాయి. ఒక పొలం ఉన్నది. భూమి high level లో ఉన్నది. కాలువ, నీరు వచ్చే భూమి low level లో ఉన్నది. Low level లో భూము ఉండి, high level లో పొలం ఉంటే నీరు ఎట్లా పారుతుంది? అది మొదట estimates లో పొరపాటు అయింది అన్నారు. ఏ ఇంజనీరుగారు వచ్చినా నేను చూపిస్తాను. సత్తెనపల్లి తాలూకాలో ఒక చెరువు కూడ కట్టి ఉంచారు. ఇప్పటికి కూడ monument క్రింద ఉన్నది. Minor irrigation schemes ఎలా ఎందుకట్ల పోతున్నాయి అంటే—దానికి కావలసిన data పూర్తిగా తీసుకోవడంగాని technical side complete చేయడంగాని లేకుండా అవతల ఉన్నటువంటి personal influence ఉండాలా పరటకా, ఎవరికి ఏది సంతృప్తి పరచుతుందో చేద్దాము అంటే—ఎవరికి ఏమి సంతృప్తి పరచిన నాకేమి అభ్యంతరం లేదు గాని national interest నష్ట పడకుండా ఉండేటట్లుగా, ఒకటా రెండా అన్నప్పుడు మీకు అనుకూలమైన వారినే తీసుకోండి. నాకేమి నష్టం లేదు. బాధ లేదు. National interest నష్టపై ఆ డబ్బు అంతా ఎందుకు కొరగాకుండా పోయేటట్లయితే మనం ఇచ్చి నటువంటి డబ్బు పరదేశాలనుంచి అప్పులు తీసుకు వచ్చిన డబ్బు వృధా అయిపోతే మనం ఏమి అవుతాము అని అడుగుతున్నాను. మంజీరా స్కీము అన్నారు, అది దీనిలోనికి రాకపోయినప్పటికీ సంబంధించి సంబంధించినది. అది ఏ stage లో ఉన్నదో మనకు తెలియకుండా ఉన్నది. ఇవన్నీ major schemes. మంజీరాకు కూడ కొంతభాగు ఉన్నది. గోదావరికు కొంత భాగు ఉన్నది. తాండవకు భాగు ఉన్నది. ఇవన్నీ ఉన్నాయి. వీటన్నిటికి సమగ్రంగా ఆలోచించే పథకం లేకుండా మనం చేసేటట్లయితే నష్టం వస్తుంది. Reserve చేస్తాము అన్నారు. పోలవరంవద్ద బారేజ్ వచ్చేవరకూ దీనికి ఫీడ్ చేస్తామంటే అందుకు నాకభ్యంతరంలేదు. అందుకు తప్పకుండా దేశంకూడా ఒప్పుకుంటుంది. ఈ సందర్భంలో మరొకమాట కూడా చెప్పవలసి వున్నది. అది నాగార్జున సాగర్‌కు సంబంధించి, నాగార్జునసాగర్ గూర్చి ఎందువలన నదే నదే చెప్పవలసి వస్తున్నదంటే—కేంద్ర ప్రభుత్వం జై జవాన్, జై కిసాన్ అంటున్నది. జై జవాన్, జై కిసాన్ అని కేకలు వేయడంతప్ప కిసాన్‌కు కావలసిన సౌకర్యాలను గూర్చి ఏరేమైనా ఆలోచిస్తున్నారా అని నేను అడుగుతున్నాను. ఒటు సైనికులకు హసారు సివ్వడానికి జై జవాన్ అన్నారు. అట్లానే ఇక్కడ కూడా జై కిసాన్ అన్నారు. కేకలు తప్ప రైతులకు కావలసిన ప్రాథమికమైన సౌకర్యాలనూ ఏర్పాటు చేయడానికి కూడా వీరు ఆలోచించడంలేదు. ఇంక, దేశం స్వయంపోషక స్థాయికి రాలేదు అంటే ఎందుకువస్తుంది; ఎట్లా వస్తుంది? స్కీములలో అన్నీ పొరబాట్లే. నాగార్జునసాగర్ సాధించుకోవడంలో అది ప్రజా ఉద్యమంగా మారి ప్రజలే దానిని సాధించుకున్నారు. ఈ ప్రభుత్వ అది తన ప్రతాపంగా చెప్పుకోవ డానికి వీల్లేదు. ఆ విషయం మరచిపోకూడదు. ఎందుకంటే ప్రభుత్వంలోవున్న అధికారులు ఆనాడు ఈ స్కీముకు సంబంధించి వచ్చినప్పుడు సిప్పు, సిక్స్త్ ప్రయారిటీలను ఇచ్చారు. కాని, తమకు బలం వున్నదని ప్రజానీకం నిలువబడి, పోట్లాడి, కేంద్రాన్ని ఉద్రూతలూగించి సాధించుకున్నది. ఇది రేపు చరిత్రవ్రాసే చరిత్రకారుడు మరచి పోగూడదు. ఆ రోజున త్రివేదిగారు వెళ్ళి దీనిని ఇప్పుడున్న అవసరంచెప్పి, లేకపోతే 55 ఎన్నికలలో ఏమి జరుగుతుందో కూడా చెప్పడంవలన ఇది వచ్చింది. అందువలన, ప్రభుత్వం తన మంత్రివర్గంద్వారా దీనిని సాధించుకున్నట్లుగా భావించడానికి వీల్లేదు. ఐనప్పటికి సంతోషమే. కాని, ఇంప్లిమెంటేషన్ ఎలా వున్నది అడుగుతున్నాను. ఇందులో రెండ-

విషయాలున్నవి. కేంద్ర ప్రభుత్వ తాత్సారం వున్నది. కేంద్రంలో వున్నవారు ఆహార సమస్యకంటే తమ స్వంత సమస్యలే ప్రధానంగా అవుపడుతున్నవి. ఉత్పత్తిచేసే ప్రాంతానికి కావలసిన అవసరాలు ఏమిటో చూడాలి; వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలి, అది ముఖ్యమైనది. కాని వారికి ఇవేమీ అవు పడడంలేదు. తమ స్వంత సమస్యలే చాలా ప్రధానంగా అవు పడుతున్నాయి తీరా మంచి స్థాపైలోకి వెళ్లిన తరువాత డబ్బు లేదంటారు. కంట్రాక్టర్సు వర్కు ఓకెఫ్ చేసిన తరువాత డబ్బులేదని, ఇంజనీర్సుకు ఉత్సాహంలేకుండాచేసి అధికోత్పత్తి, అధికోత్పత్తి అంటే ఎట్లా అవుతుంది? 11 సంవత్సరాలు ఎందుకని అవస్థపడవలసి వచ్చింది ఈ ప్రాజెక్టు విషయంలో? ఎందుకని పొడిగిసూ పోవలసి వస్తున్నది? ఎందుకంటే—ప్రాపర్ప్లానింగ్ లేకపోవడంవల్ల, దీనివలన ఎంప్లాయిమెంటుప్రాబ్లెమ్ కూడా సాల్వ్ కావాలి. మెషినరీ విషయంవుంది. మేము తయారు జేస్తామన్నారు. అందుకు అభినందనలు. కాని, ప్రతి విషయంలో కేంద్రం ఇచ్చే డబ్బు తక్కువ అవుతున్నది. చాలడంలేదు. మన ప్రభుత్వం మాత్రం ఫైనల్‌గా చెప్పడంలేదు. గట్టిగా చెప్పడంలేదు. ఎందువలన గట్టిగా చెప్పరు? ఇంకా ఒక అడుగు భూమికి కూడా నీరు ఇచ్చే పరిస్థితిలేనప్పుడు అప్పుడే మగం తీర్చమని అడుగుతుంటె ఎందుకని గటిగా చెప్పరు. మారిటోరియం అడుగుతున్నామన్నారు. ఒక కమిటీ వచ్చింది. అది సంతానం కమిటీ. వారు చెప్పారు. ఆ తర్వాత ఏమైనది? ఒక చెంప మారిటోరియం ఇచ్చారని చెబుతారు మరొక చెంప మారిటోరియం ఇవ్వనట్లుగా చెబుతారు, అకౌంట్‌లో మాత్రం ఖర్చు అవుపడుతుంది బడ్జెట్‌లో చూస్తే ప్రొవిజన్ అవుపడుతుంది. అసలు విషయం ఏమిటో మాత్రం సరిగా చెప్పరు అందువలన కేంద్ర ప్రభుత్వాన్ని మారిటోరియం వెంటనే డిక్లేర్ చేయమని అడగవలసివుంది. ఇది పూర్తిగా తయారయిన తరువాత, రెండవ సంవత్సరం పంట వచ్చేంతవరకూ కూడా దీనికి మేము వడ్డీ చెల్లించలేము అని చెప్పవలసి వుంది. అయిదుకోట్ల రూపాయిలు వడ్డీ క్రింద ఇచ్చేస్తే ఇంక మన బడ్జెటు ఏవిధంగా వడుస్తుందని నేను అడుగుతున్నాను. ఇంక, మన ప్రభుత్వ వ్యవహారాలగూర్చి చెబుతాను. ఎంతో ఖర్చుపెట్టి కట్టిన తరువాత, మన బ్రిడ్జెస్ ఎందుకని కొట్టుకు పోవలసి వస్తున్నదని అడుగుతున్నాను. దానికి బాధ్యత ఎవరు వహిస్తారు అని అడుగుతున్నాను. ఎవరూ ఆ బాధ్యత తీసుకోరు తొందరగా పనులు జరుగుతున్నాయి. కాని, ఈ అతి తొందరలో పనులు ఎంతకాలంవరకు నిలుస్తాయి అనేది ఆలోచించవలసి వున్నది. పెద్దపెద్ద వారందరూ తమ అప్తులకు కంట్రాక్టులు ఇస్తున్నారు. టెండర్సు పిలిచినప్పుడు రెండవ వారెవరైనా వస్తే 'మీరు రావద్దు, వస్తే మీ సంగతి చూచుకుంటాము'అని వారిని రానివ్వకుండాచేసి, ఇన్‌ప్లేట్ చేసిన ఎస్టిమేట్ వీరికి ఇచ్చేస్తున్నారు. ఇటువంటి పనులు పెద్ద వారెవ్వరైతే చేస్తారో, చిన్న ఇంజనీర్సుకూడా ఆ పనే మొదలు పెడతారు. నేను పేర్లు ఇప్పుడు చెబితే బాగుండదని ఊరుకుంటున్నాను. ఒకచోట ఊరికి ప్రక్కన ఒక బ్రిడ్జి కట్టడానికి 12 వేలకు ఎస్టిమేట్ వేసి మొదట తరువాత వెంటనే దానిని ఇన్‌ప్లేట్‌చేసి, 55 వేలకు ఎస్టిమేట్ తయారుచేశారు. దానికి ఎవరు వస్తారంటే, వారి బంధువులు తప్ప మరొకరు రారు. ఎందువలన ఈ విధంగా జరుగుతున్నది? మన ఇంజనీర్సు యొక్క స్కిల్‌కు నేను నమోవాకాలు అర్పిస్తున్నాను. ఇతర స్టేట్స్‌లో కంటే మన స్టేట్‌లోన్నే మంచి, ఎఫిషియెంట్ ఇంజనీర్సు వున్నారు. అందులో సందేహమేమీలేదు. చాలా అమోఘమైన వారున్నారు. అందుకు మనం ధన్యవాదాలు సమర్పించాలి. అయితే అది ఒక్కటే మన ఈ సందర్భంలో గుర్తుపెట్టుకుని తక్కిన విషయాలను విస్మరించకూడదు. జరుగుతున్న పొరబాట్లు, ఇంజనీర్సు చేస్తున్నటువంటివి, చాలా వున్నాయి. వీటిని కండెమ్ చేయకపోయినట్లయితే ఖర్చు ఇంకా ఎక్కువ అయిపోతూ వుంటుంది. ఇదంతా రైతాంగంపై పడుతుంది. మనకు వచ్చే రిటర్న్ తగ్గుతుంది.

శ్రీ టి. వి. రాఘవులు :— 12 నుండి 55 వేలకు ఎస్టిమేట్ పెంచారన్న ఆ డిక్షిన్ ఎక్కడ వుంది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నరసరావుపేట ఊరికి ప్రక్కగా కడుతున్న డిస్టిన్ చూబడుతూ వుంటుంది. నాగార్జున సాగర్‌లోనే ఇటువంటివి జరుగుతున్నాయి. పెద్దపెద్ద వారు లకు లక్షలకు ఇచ్చుకోవడం పేర్లు చెబితే చెప్పినట్లు అవుతుంది. పరిశీలన చేయండి, ఎవరెవరు ఎక్కడెక్కడ వున్నారో తెలుస్తుంది. కంట్రాక్టర్ల పేర్లు తీసుకోండి. వారి బంధువుల పేర్లు తీసుకోండి, అంతా బయటకు వస్తుంది. అందువలన ఈ విధానంలోనుండే ముందు బయటపడవలసి వున్నది.

ఆ తరువాత, ఇప్పుడు కాల్వలు త్రవ్వుతున్నారు. డ్రాప్పు వేయడం బాగానే వుంది. దీనివలన గ్రామసీమలలో కొంత ఇబ్బంది దారులలో కలుగుతున్నది. ఆ విషయం గమనించవలసి వున్నది. రైట్ కెనాల్ ప్రారంభించిన తరువాత, జాలకల్లు ప్రాంతము నష్టపోయినప్పటికి, కొంచెం పాలంలోకి వెడుతున్నదని డైవర్ట్ చేయడానికి ప్రయత్నించారా లేదా అని అడుగుతున్నాను. అది బోర్డులోకి వచ్చింది. కాంపెన్‌సేషన్ మూడు నాలుగు వందలు ఇవ్వవలసివచ్చింది. 63 వ సంవత్సరంలో ఏ ధరలు వున్నాయో, వాటి ప్రకారం ఆ ప్రకారంగా ఇవ్వాలని ఒక ఆక్టు చేశాము. దాని ప్రకారం పదకొండు, పన్నెండువందలు ఇచ్చారు. అది హైకోర్టు నుండి లేపివేశారో, లేదో తెలియదు. ఇటువంటి పరిస్థితులు జరుగుతున్నాయి. ఇంజనీర్లు వేసినా, కాల్వలు ఈ ప్రక్కనుండి వెళ్ళాలంటే మరొక ప్రక్కకు తిప్పి కొట్టేస్తున్నారు. దండపాడు 26 వ నంబరు కాల్వ ఉదాహరణకు తీసుకోండి. మొదట ఎలైన్‌మెంటు ఇచ్చారు. ఏదో ఒక రైతు పొలంనుండి పోతున్నదని అతనికి ఇష్టంలేకపోతే దానిని మళ్ళీ ఇంకొకవైపుకు మార్చారు. ఈవిధంగా ఎలైన్‌మెంట్ కూడా మారిపోయింది. ఈవిధంగా జరుగుతున్నవన్నీ ఇప్పుడు ఏకరువు పెట్టడం సాధ్యంకాదు. టైము అయిపోతున్నది.

కాంపెన్‌సేషన్ ఇచ్చే విషయంలో జరుగుతున్న జాప్యం చూడండి. పొలం తీసుకుంటారు. రెండు సంవత్సరాలు అయినప్పటికి కాంపెన్‌సేషన్ ఇవ్వరు. మెట్ట భూమి, కాల్వలో పోయింది. అతనికి వంద వస్తుందో రెండువందలే వస్తుందో అతనికి ఇచ్చేస్తే అతను బ్రతకడమో, లేదో చూసుకుంటాడు. ఆఫీసర్లుకు చెప్పాను. స్పెషల్ ఆఫీసర్లుకు చెప్పాను. 'ఏమి చేయమంటారు; ప్రొవిజన్ లేదు' అంటారు. ప్రొవిజన్ లేనప్పుడు అతనివద్ద నుండి పొలం స్వాధీనపరచుకోవడం ఏమి న్యాయం? అదేవిధంగా ధరలు నిర్ణయించే టప్పుడు జరుగుతున్న పొరపాట్లు. మరొక విషయం. శ్రీశైలం ప్రాజెక్టు క్రింద లక్ష ఎకరాలు సబ్ మర్జన్ కాబోతున్నది. వారికి న్యాయమైన ధర ఇచ్చి స్వాధీనపరచుకోవడం సమంజసం అవుతుంది. అక్కడ ఎటువంటి రాజకీయ అభిప్రాయాలులేవు. మొత్తం అంతా కొట్టుకుపోతున్నది. వారికి గనుక డబ్బు ఇవ్వకపోతే వారు బ్రతకలేరు. ఈ ఆక్టు నాగార్జున సాగర్‌వరకే, వీరికి ఎట్లా ఇవ్వాలి? ఏ ధర ప్రకారం అని మళ్ళీ మొదటికి రాకుండా, శ్రీశైలానికి కూడా ఇది అమలు జరిగేటట్లు చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

అది జనరల్ కాంపెన్సేషను క్రింద పోతుంది కాని ఇది మాత్రం నాగార్జునసాగర్ ఏరియాకు మాత్రమే ఆక్టు వచ్చింది తప్ప, అది మాత్రం లేదు. శ్రీశైలం కోసం ఏమాటు ఇన్‌ప్లేటెడ్‌గా ఆత్మబంధువులకు ఇచ్చిన మొత్తాలు ఇవ్వకపోతే ఇవ్వక పోయారు కాని వీరికేమ

అందరికీ ఒక ధర ఇస్తే సంతృప్తి అయినా పొందుతారు సంతోషం కాకపోయినా. కాబట్టి అది చేయాలని కోరుతున్నాను. నాగార్జున సాగర్ క్రింద నాలుగు లక్షల 50 వేల ఎకరాలు సాగుకు తెస్తున్నామని చెబుతున్నారు. అక్కడ 26 బుల్‌డోజర్లు వున్నాయి, వాటికి పనిలేదు. కొన్నిచోట్ల అధికారవర్గంవారు వుంటే వారికి పనిచేస్తున్నాయి. లాండ్ మార్టిగేజి బ్యాంక్‌వుంది, కోఆపరేటివ్ బ్యాంక్ వుంది. సత్తెనపల్లికి ఒక చిక్కు వచ్చింది. లాండ్ మార్టిగేజి బ్యాంకుకు శ్రీ రామరెడ్డిగారు ప్రెసిడెంటు. ఆయనకు, అక్కడవున్న గవర్నమెంటు ప్లీడరు అయిన సత్తిరెడ్డిగారికి వివాదం వచ్చింది. ఈ కేసులన్నీ నాకే కావాలంటారు ఆయన. ఆయన వెంకటరెడ్డిగారికి ఇష్టుడు. తనకు ఇవ్వలేదని— శ్రీ రామిరెడ్డిగారు బ్రహ్మానందరెడ్డిగారికి బంధువులు. వారి ఇంట్లో ఇది కుటుంబ కలహంవచ్చి వారు ఒక ప్లీడరును గురజాలలో అపాయింట్ చేశారు. ఆయన, ఈయన వుండగా పని జరగడం లేదనేటప్పటికి, పని జరగక పోతే ఎట్లా అని శ్రీ రామిరెడ్డిగారు ఊరిలో 4 మంది ప్లీడర్లను అపాయింట్ చేశారు. ప్లీడరులు అంతా సంతకాలు చేస్తుంటే ఆలస్యం అయిపోయి తనకు రావలసిన రెమ్యూనరేషన్ రాలేదనే అభిప్రాయంతో సత్తిరెడ్డిగారు కాగితాలు తీసుకొని కేసు చేస్తానన్నారు. ఆయన చేయడానికి వీలులేదన్నారు. వెంటనే వర్కింగ్ కమిటీలోవున్న మెంబర్లను అందరినీ మీటింగుకు రాకుండా చేశారు. 14 వేల అప్లికేషనులు, 60 లక్షల రూపాయల అప్పు కోసం పెట్టినవి వున్నాయి. 26 వ తేదీన మీటింగు, మళ్లా ఈవేళ మీటింగు, కాని ఇప్పుడు సూపర్‌సీడ్ చేస్తే ఎట్లా అని ఆలోచిస్తున్నారు. ఈ నెలాఖరుతో ఇవ్వవలసిన డబ్బంతా అయిపోతుంది. అగ్రికల్చరల్ రీ-ఫినాన్షియల్ కార్పొరేషను ఇచ్చిన డబ్బు ఏప్రిల్ ఒకటవ తేదీకి ఎండ్ అయిపోతుంది. ఆ తరువాత ఇవ్వడానికి వీలులేదు. గుంటూరు జిల్లాలో సత్తెనపల్లి బ్యాంకు క్రింద 2 కోట్ల 50 లక్షల రూపాయలు రైతాంగానికి ఇవ్వాలి. అందువల్ల 60, 80 లక్షలు పెట్టాము అన్నారు. ఇప్పుడు మనం మార్చి ఎండింగ్‌లో వున్నాము. ఇప్పుడు కాగితాలు తీసుకుపోయి వ్యవహారాలు చేయాలంటే జరగడంలేదు. అది సూపర్‌సీడ్ అయినా, వున్నా కాని నా పాయింట్ ఏమంటే సత్తెనపల్లిలో వెంటనే రైతాంగానికి ఇచ్చి బుల్‌డోజర్లు పనిచేయడానికి ప్రయత్నించకపోతే అనుకున్న ప్లానంతా అప్‌సెట్ అయిపోతుందని మనవి చేస్తున్నాను. ఇది ఇట్లా వుండగా టెక్నికల్‌గా ఇంకొక చిక్కు వచ్చింది. బుల్‌డోజర్లు అక్కడకు తెచ్చారు అవి ఎక్కడ వుండాలనే వివాదం వచ్చింది. ఎవరి బంధువులు వుంటే వారు తీసుకుపోతారు. బుల్‌డోజర్లు పని చేయవు ఒక ఊరిలో 50 ఎకరాల బీడువుంది. ఇదివరకు ఎప్పుడూ సాగుచేయలేదు దానిని రిక్లెయిమ్ చేయాలనేటప్పటికి, బుల్‌డోజర్లు అక్కడకు తీసుకు వెళ్లారు. ఇంకొక ఊరిలో వుండవలసిన బుల్‌డోజరు అక్కడకు వెళ్లింది కనుక ఆ వూరిలో పని చేయనక్కరలేదు. ఇప్పుడు అక్కడ 26 బుల్‌డోజర్లు తిరుగుతున్నాయి. వాటితో రిపేర్లు జరగాలి. అప్పగా గాని, కొనుక్కున్నవి గాని ఇతర దేశాలనుంచి తెచ్చినవి ఒక గంట నడిపితే 25 రు.లు అవుతుంది. ఒక గంట వుట్టినే వుంటే వేస్ట్ అవుతుంది. వేస్ట్ కాకుండా ఓవర్ వర్క్ వచ్చేటప్పటికి, అన్ని పొలాలు చదును చేయబోయేటప్పటికి బుల్‌డోజర్స్ చాలవు, టైము చాలదు, అడ్జస్ట్‌మెంట్ చాలదు. ఇప్పుడున్న పద్ధతిలో ఎక్కడెక్కడ డబ్బు ఇచ్చి—కోఆపరేటివ్ బ్యాంకు వీరికి ఇవ్వక్కరలేదు. ముందు డబ్బిచ్చేశారు. తర్వాత బుల్‌డోజర్లువచ్చాయి. వాళ్లు డబ్బు కట్టుతాము అన్నారు. ప్రోసీజరు తెలియకుండా—పని కాకుండా వున్నాయి. కొన్ని పొలాలకు ఇస్తే వారికి ముందు అయిపోతుంది. మనకు రాలేదు కనుక మీరు ఒగండని వీరికి పంపించడం, ఇవన్నీ కాకుండా, బుల్‌డోజర్లు నిల్వపోకుండా యాక్టివ్‌గా పని చేయాలి, పొలాలు చదును కావడం కావాలి. ఈ పరిస్థితి తెలంగాణా

ఏరియాలోకూడ వుండవచ్చు రాకపోతే, సంతోషం. ఇది అడ్మినిస్ట్రేటివ్ సైడున. ఇంకొక పద్ధతివుంది టెక్నికల్ సైడున. సర్వే చేయాలని చెప్పారు, చేస్తున్నారు. కాని, పంట కాలవ ఎక్కడ పోతుందో ఇంతవరకు తెలియదు. ఇంతవరకు అలైన్‌మెంట్ చెప్పలేదు. డిస్ట్రిబ్యూటరీ వుంది, సబ్ డిస్ట్రిబ్యూటరీవుంది, మైనర్ డిస్ట్రిబ్యూటరీస్ వున్నాయి. డ్రాఫ్ట్ ఏదో పెట్టుతున్నారు కాని బుల్‌డోజర్లు వచ్చి స్లోప్ తీసుకురావాలి. స్లోప్ తెలియని కారణాన స్లోప్ చూపించవలసిన చోట హై లెవెల్ పెట్టితే నష్టం, హై లెవెల్ చూపించవలసిన చోట లో లెవెల్ పెట్టితే కష్టం. ఇది ఒక్క సత్తెనపల్లికేకాదు, అన్నిచోట్ల కూడ. ఇప్పటికే త్రవ్వాలా లేదా అనే ప్రశ్న కాదు, ఎప్పుడైనా త్రవ్వవచ్చు కాని ఏ ఏ లెవెల్స్‌లో ఏ వైపునుంచి పంట కాలవలు, బోదెకాలవలు వస్తాయో చెబితే బాగుంటుంది. నాగార్జున సాగర్ వస్తుందంటే సంతోషం కాని చేస్తే తగాదాలుకూడ వస్తాయి. [illegible] పెరుగుతున్న కొద్ది తగాదాలు తప్పవు. డెల్టా ఏరియాలలో క్రిమినల్ తగాదాలలో ఎక్కువ భాగం నీళ్ళ తగాదాలే వుంటాయి. దానికి నేను భయపడడంలేదు. ఐ యామ్ నాట్ ఎగినెస్ట్ ఇట్. డబ్బు ఖర్చుపెట్టి బుల్‌డోజర్లను పని చేయించడంలో సరిగా చేయకపోతే కష్టం. తరువాత, డ్రైనేజి చేయాలంటే కష్టం. నేను ఇంజనీర్లకు చెప్పాను, బ్యాంకుకు చెప్పాను, డెప్యూటీ రిజిస్ట్రారు స్పెషలు ఆఫీసరు—వారితోకూడ చెప్పాను. ఎవరితో చెప్పినా రైతువద్దకు వెడితే మాత్రం ఏమి చేయాలి అంటారు. అడ్మినిస్ట్రేటివ్ సైడున—సేవాయం భూములు, సర్వీసు ఇనాం భూములు వున్నాయి. అప్పులు ఇవ్వాలి, ప్రభుత్వంనుంచి-బ్యాంకులు ఇస్తున్నాయి. ఎవరు ఇవ్వాలో తేలలేదు. కనీసం 10 పర్సెంటు అయినా సర్వీసు ఇనాముల క్రింద భూములు వున్నాయి. ఈ భూములను ప్రభుత్వం హామీగా పెట్టుకొని అప్పులు ఇవ్వకపోతే పని చేయడం అసాధ్యమవుతుంది. అవి కాలీగా వుంటే ఏవరేజిన ప్రాజక్టును దెబ్బతీంటుంది. అవన్నీ వస్తే అమెరికాకు కాదు ఎవరికైనా జవాబు చెప్ప గలుగుతాము. ప్రభుత్వం ఎందువల్ల శ్రద్ధ తీసుకోవడం లేదో తెలియడం లేదు. ఈ మధ్య బ్రహ్మానందరెడ్డిగారు మీటింగు పెట్టారు మా వూరిలో. జవాబ్ని గమనిస్తాము. సుబ్బారెడ్డిగారు, వారు రెండు ముక్కలు చెప్పారు నాగార్జున సాగర్ గురించి. కాని రైతాంగానికి వున్న సమస్యలను గుర్తించి చేసే పరిస్థితి లేకపోతే నష్టం వస్తుంది. అలైన్‌మెంటు మాత్రం తేలలేదంటారు. ఇంజనీర్లను అడిగితే అలైన్‌మెంట్స్ వేరే వున్నాయి అంటారు. లాండ్ ఎవరిని తీసుకున్నారో వారికి [illegible], వారు డబ్బు సంగతి తెలియదు అంటున్నారు. బుల్‌డోజరువారిని అడిగితే అప్లికేషను పెట్టారా, పని చేస్తాము అంటారు. బుల్ డోజర్ లెవెల్ ఎట్లా చేయాలనేదానికి టెక్నికల్ డేటా బేసిస్ లేదు. 50 గజాలు ఒక స్లోపు వేసేటట్లయితే సమానంగా కొద్దిగా [illegible] వదలి పెట్టితే ఇందులో వచ్చిన నీరు అందులోకి పోతే నీరు వేస్ట్ కాకుండా వుంటుంది. సాగు చేయడానికి ఇబ్బంది లేకుండా వుంటుంది, అది నేను ఒప్పుకుంటాను. అది బేసిక్‌గా కరెక్ట్. కాని అది బ్లైండ్ బేసిస్ అవుతుంది. టెక్నికల్ బేసిక్ గనుకనే—అలైన్‌మెంట్ ఆఫ్ కెనాల్ ఎటువస్తుందో, వాటర్ ఎటు ప్రవహిస్తుందో తెలిసిన తరువాత చేస్తే కల్టివేషనుకు అది పర్ఫెక్ట్ అవుతుంది. అది చేయాలని కోరుతున్నాము. అట్లా చేయకపోతే ముందు సంవత్సరానికి పంటకు నీరు రాదని చెప్పుతున్నాము. కాలవలు యింకా పూర్తికాలేదు. పూర్తి కాకపోతే అభ్యంతరంలేదు. మట్టి పని చేయడం అంత కష్టం కాదు. రెండు నెలల్లో చేసేయవచ్చు. మాసనరీ వర్కు వుంది. బ్రిడ్జెస్ వున్నాయి. మనం బ్రిడ్జి కట్టాలంటే మన ఇంజనీర్లు రెండు దినాల్లో కట్టేయవచ్చు. కాని రైల్వే బ్రిడ్జిలు వున్నాయి. వాటి సాంక్షను ఎంతో తర్వాత వస్తాను. రైల్వేవారు అయితే ఎన్ని కావాలమీద పోతారో అన్ని కావాలని అన్న 15-20

రోజులు కావాలి వారికి. అందువల్ల వారు రెండు మూడు నెలలు తీసుకుంటున్నారు. వారికి కావలసిన మెటీరియల్ మనం ఇస్తున్నాము ఈ రెండింటికి కోఆర్డినేషను సరిగా లేకపోతే ముందు నష్టం వస్తుంది రైతాంగం ఎంత ఉత్సాహంగా వున్నారో అంత ఈక్వల్‌గా భయంగా కూడ వున్నారు. పంట పండుతుంది, తోటలంట తిండము ఇంకా ఎంత లేశవుందో ఇది అవుతుందా అని ఒకల భయంకూడ వేస్తోంది. కోఆర్డినేషన సరిగా లెదు. కో ఆర్డినేషనుకు ఒకరిని డెప్యూటీ డైరెక్టరును వేశారు. ఆయన ఇక్కడ కూర్చుని చేస్తున్నాడు. కోఆపరేటివ్ వుంది ఒటానమస్ బాడి. ఇంజనీర్సు, డిపార్టుమెంటువారు వున్నారు. ఈ స్కీము క్రింద నీరు తీసుకువచ్చి జూన్‌లో పంటకు ఇవ్వకపోతే అప్రతిష్ట పాలవుతాము ఒకకారణం ఏమిటంటే ఇంతడబ్బు ఖర్చుపెట్టిన తర్వాత చేయకపోతే కేంద్రప్రభుత్వం ఎందుకు మీకు డబ్బు ఇవ్వాలని అడుగుతోంది. రెండవ కారణం—ఇంకా ప్రజాందోళన ఉండి. ప్రజా ఉద్యమం ఉండి. ఉద్రూత లాగించే ఉద్యమంలో పంట తీసుకు రాకపోతే ప్రజలకు సరిపోదు అనిపిస్తుంది. మూడవది—ఇతర చోట్ల ఎవరికి కాకుండా కావాలసినంత సాగుచేయడానికి ప్రజలు తయారుగా వున్నారు. ఇంకా technical difficulties, administrative difficulties, political difficulties అన్నీ ఉన్నాయి. వీటిని సర్దకపోతే మరొక సమస్య వస్తుంది. ఈ ప్రాజెక్టు క్రింద చెయక పోతే అమెరికా ఇండియా గవర్నమెంటును అడుగుతుంది, ఉందికదా, అమెరికా తోడికోడలు మాదిరి, అత్త అడిగినట్లు అడుగుతుంది, మనం జవాబు చెప్పాలి, అమెరికానుంచి ఆహారం తీసుకోవాలనే వారము మేము ఎవ్వరమూ కాదు, అక్కడికి బిచ్చానికి ఎందుకు పోవాలి ? అయితే మనం ఒక సీలలో ఇరుక్కున్నాము. ఒక రంగుల రాట్నంలో తిరుగుతున్నాము, మీరు self-sufficient కావడానికి effort ఏమి చేశారని అడుగుతున్నారు, ఏమి చేశారో రుజువు చేయకపోతే దేశం చాలా అప్రతిష్టపాలు అవుతుంది, మొత్తం పథకం గురించి సమగ్రంగా ఆలోచించి చేయవలసిన ఉంటుంది, నాగార్జునసాగర్‌కు కుడివైపున పని జరిగినంతగా ఎడమవైపున జరుగలేదని మిత్రులు చెబుతున్నారు, ఎందుకు జరుగలేదు ? అక్కడ ఇంకా బ్రిడ్జి కట్టలేదు, హైదరాబాదునుంచి విజయవాడ, విజయవాడనుంచి హైదరాబాదు వస్తున్నాము. కాని బ్రిడ్జిమీద నుంచి రావడంలేదు. ప్రక్కనుంచి వస్తున్నాము బ్రిడ్జిని త్వరితగా కట్టకపోతే ఎట్లా పిల్లు వస్తాయి ? ఇటువంటి ప్రతిబంధకాలు చాలా ఉన్నాయి, మనం ఏప్రెలులోనికి enter అవుతున్నాము. జూన్ నెలకు సాగుకావాలంటున్నాము. ఇది ఏమైనా Alladdin and the wonderful lamp అవుతుందా miracle కావడానికి, ఇవి అన్నీ ఆలోచించాలి, physical targets చేరుకున్నామా? రైతులకు ఇద్దామనుకున్న అయిదు కోట్లు ఎంతవరకు ఇచ్చారు? సరిగా ఇచ్చారా? కొందరికి రెండు మూడు instalments ఇస్తున్నారు; కొందరికి ఇవ్వడు కాదు, పెమ్మంటున్నారు, అందులో డబ్బులు వసూలు చేస్తున్నారు. Funds కు అని బంగారం అని loans అని వెంకటేశ్వర ముడుపు ప్రతి దానికి చెల్లించవలసినదే. తిరిగి ఇచ్చేటప్పుడు తగ్గిస్తారా, లేదు. డబ్బు తీసుకోడంలో రైతాంగానికి చాలా అసౌకర్యాలు కలిగించారు, డబ్బు కట్టాలి అన్నారు. 8% capital క్రింద తీసుకుంటున్నాము అన్నారు. అప్పు తీసుకోడానికి capital ఎందుకు? బ్యాంకు బ్రతికి ఉండవద్దా అన్నారు పోరంబోకు సాగు చేసుకోడానికి వంద రూపాయిలు అడిగితే అందులో ఎనిమిది రూపాయిలు capital అంటే ఎట్లా?

నాకు బ్యాంకు వద్దు, Capital వద్దు, నేను పొలంపొద తీసుకుంటాను అంటారు, ఇండియా మొత్తానికే కోఆపరేటివ్ పద్ధతి అనోచిస్తున్నారు అంటారు. ఆర్థిక విధానంలో ఈ క్రిందులయేపద్ధతి ఇది. రైతాంగానికి ఇచ్చే సౌకర్యం ప్రయోజనం పొందటంలేదు. రమారా మబ్బులు జాస్తీ అయిపోయాయి. ఈ బారం అంతా తీసుకుంటే 18½% interest కట్టవలసి అవుతోంది, దానికి సమగ్రమైన విధానం ఆలోచించి జూన్ నెలకు నీరు వారేటట్లు చేస్తేనే గాని తలకాయ ఎత్తడానికిలేదు. అందుకు కృషి చేయాలి, దానికి ఎటువంటి ప్రమాదం జరుగకుండదనే నేను కోరు కుంటున్నాను, అందరి దేవుళ్లను కోరుకుంటాను, అయితే ఇంత త్వరగా కడుతున్నాముకదా, ఏ పొర పాటైనా జరిగితే ఏమి అవుతుంది. గుంటూరు, కృష్ణా జిల్లాలు map లో చూడడానికి వీలుంటుందా అసలు ? ఇప్పుడు కడుతున్నవన్నీ తాత్కాలికంగా కడుతున్నారేమో అనిపిస్తుంది, నేను intensive గా తిరిగి వచ్చాను, కాలువలు చూశాను, I am grateful to the Engineers, పని enthusiastic గా జరుగుతోంది, అయితే malpractices కన్ట్రాక్టర్ల బెదిరింపులు లేకపోలేదు, కంట్రాక్టర్ల పై పెద్దవారి పలుకుబడి లేకపోలేదు, ఆ పలుకుబడి ఇంజనీర్లపై కూడా పగం పడక పోలేదు. దానితో ఇంజనీర్లు చేసే తప్పులు లేక పోలేదు. కృష్ణా, గోదావరి waters సందర్భంలోను సీలేరు waters సందర్భంలోను కాంగ్రెసు ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని చరిత్రను ప్రజలు ఎప్పుడూ మరిచిపోరని వారికి జ్ఞాపకం చేస్తున్నాను. బడ్జెటులో ప్రతిపాదనలు ఉత్సాహంగాలేవని నాలుగవ ప్రణాళిక మరింత భీకరంగా ఉంటుందని మన స్టేట్ ఎటువైపు పోతున్నదో తెలియకుండా ఉన్నది. దేశాన్ని సస్యశ్యామలం చేయడానికి ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(The quorrum bell was rung)

శ్రీ ఇ. బలరామిరెడ్డి : (గిద్దలూరు) :—అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. పెద్ద తరహా ప్రాజెక్టులైన నాగార్జున సాగర్, పోచంపాడు, తుంగభద్ర హైలెవెలు కెనాలు, రాజోలిబండ డైవర్షన్ స్కీము వివిధ దశలలో ఉన్నాయి. వాటిని త్వరగా పూర్తి అయేటట్లు చేయవలసిన ధర్మం, తీవ్రమైన కృషి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. వివిధ దశలలో ఉన్న వాటిని త్వరగా నిర్మాణంచేస్తే ఆంధ్రదేశం సస్యశ్యామలం అవుతుంది. ఆహారోత్పత్తి విషయంలోను ధాన్యా గారం అనిపించు కుంటుంది, ఇతర రాష్ట్రాలకు ఎక్కువ ధాన్యాన్ని ఎగుమతి చేసే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటోంది. జూన్ నాటికి ఏడులక్షల ఎకరాలకు నీరు సప్లయి చేసేందుకు మంత్రిగారు హామీ ఇచ్చారు. ఇంజనీరింగ్ సిబ్బంది దానికి తీవ్రమైన కృషి చేస్తున్నారు. ఇందులో సందేహంలేదని నేను భావిస్తున్నాను. చాలా సంతోషం, మంత్రిగారికి ఇంజనీరింగ్ సిబ్బందికి అభినందనలు తెలుపు తున్నాను, ఒక విషయం విచారకరం , right canal కు ఈసంవత్సరం బడ్జెట్‌లో ఏమాత్రం కేటాయించలేదు. Drought affected తాలూకాలైన మార్కాపురం, పొదిలి, దర్శి తాలూకాలకు సంబంధించినది right canal, right canal విషయమై పూర్తిగా అశ్రద్ధ వహించారని చెప్పటకు విచారిస్తున్నాను. మీడియం ప్రాజెక్టులు రాయలసీమలో నిర్మాణంలో ఉన్నాయి. బహుధా ప్రాజెక్టుకు మొన్నమొన్ననే ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుకూడా ఉన్నారు. త్వరగా నిర్మాణంచేసే విషయంలో మనకు హామీ ఇచ్చారు, సందేహంలేదు, అదే విధంగా గుంతకల్లు కెనాలు, పులివెందుల ప్రాజెక్టు ఏటి విషయంలో మనకు

తప్పకుండా శ్రద్ధ చూపవలసి ఉన్నది. నా నియోజకవర్గంలో 10-16 లక్షల ఎస్టిమేటులో ఒక స్కీము తయారు చేశారు, అది గుంటూరు [illegible] ప్రాంతానికి [illegible] నుంచి మేము ఎంతోకాల [illegible] చేస్తున్నాము మా నియోజకవర్గం ప్రాక్టికల్‌గా [illegible] ఉన్నది. ఏ కెనాల్సు రావడానికి వీలులేదు, ఈ ఒక్క ప్రాజెక్టు నిర్మాణం విషయంలోను ఎంతో ప్రయత్నించాము విజ్ఞప్తులు పంపుకున్నాము, దాని నాలుగవ ప్రణాళికలో చేర్చుకోవడం [illegible], మంత్రివర్యులకు అనేక దఫాలు [illegible] వచ్చినప్పుడు వారికి కూడా అనేక విజ్ఞప్తులు చేసుకున్నాము, రెండుమూడు పర్యాయాలు సాగులోనికి వచ్చాయి. [illegible] నియోజకవర్గానికి సంబంధించినంతవరకు అది ఒకే ఒక మీడియం ప్రాజెక్టు [illegible] నిర్మాణం ప్రారంభించడానికి [illegible] ఆశిస్తున్నాను, మైనరు ఇరిగేషను స్కీములు అనేక రకాలుగా [illegible] ఉంటున్నాయి. మా నియోజకవర్గంలో దాదాపు 10 మైనరు ఇరిగేషను స్కీములు investigation పూర్తయినవి మంజూరై, టెక్నికల్ శాంక్షను అయి, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను అయినా execution ప్రారంభించలేదు. ఏ కారణంచేతనో నాకు తెలియదు. మైనరు ఇరిగేషను స్కీములు విషయంలో రిటర్న్సు చాలా ప్రతిబంధకంగా ఉంది Practical difficulties [illegible] ఇబ్బందికి ఉంది. నిర్మాణం చేయడానికి execution లో ఇబ్బంది ఉంది. 15 అనేది కొన్ని ప్రాంతాలలో రాదు ముఖ్యంగా దాని గమనించి కొన్ని ప్రాంతాలలో backward areas అయిన రాయలసీమ ప్రాంతంలో దానిని మినహాయించి తగ్గించి 1% కి తీసుకు వచ్చి మైనరు ఇరిగేషను స్కీములు నిర్మాణం చేసుకుంటే చాలా బాగుంటుంది. Sources ఉంటుంది గాని 15 return రాకపోయినందువల్ల profitable కాదని ఎత్తి వేయడం జరుగుతున్నది అందుచేత మన వెనుకబడినటువంటి ఆ ఏరియా backwardness ను బట్టి 1.5 దానిని కొంచెం exemption ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ఎక్కడెక్కడైతే చిన్నచిన్న మైనరు ఇరిగేషను స్కీములున్నాయో రివిన్యూ రిటర్న్సు కావాలి. [illegible] ఇంజనీరింగు డిపార్టుమెంటువారు ఇది చెప్తున్నారు. దాని విషయంలో ఏలాంటి లోటు లేదని నా experience ను బట్టి చెప్పగలను రివిన్యూ రిటర్న్సు వచ్చేంతవరకు మూడు, నాలుగు సంవత్సరాలు కూడా పడుతుంది. తహసీల్దారుకు వెళ్లాలి. కలెక్టరుకు వెళ్లాలి, రివిన్యూబోర్డుకి వెళ్లాలి. రివిన్యూ డిపార్టుమెంటుకి వెళ్లి ఇంజనీరింగు డిపార్టుమెంటుకి వెళ్లాలి. ఇవి అయ్యేసరికి ఆరు సంవత్సరాలు పడుతుంది. అడ్మినిస్ట్రేటివు శాంక్షను అయినంతవరకు స్కీము execution లో ప్రారంభించడానికి వీలులేని పరిస్థితులున్నాయి. అందుచేత ఏదైనా చిన్న స్కీము ఒక లక్ష రూపాయల లోపల నిర్మాణం చేయదలచుకుంటే. చెరువు మరమ్మత్తుగాని వాగు ఆనకట్టగాని కట్టదలచుకుంటే ఇంజనీర్లకి discretion ఇవ్వండి. వారు గవర్నమెంటు [illegible] ఆలోచనను పేరు వారికి తెలుసును. కాబట్టి రిటర్న్సు అనేది లేకుండా రివిన్యూ అడ్మినిస్ట్రేటివు శాంక్షను అవసరం లేకుండా టెక్నికలు శాంక్షను తీసుకొని ఎగ్జిక్యూటివు ఇంజనీరుగాని సూపరింటెండింగు ఇంజనీరుగాని ఎవరైనా పెట్టండి లక్ష రూపాయల స్కీముకి ఇంజనీరింగు డిపార్టుమెంటుకి discretion ఇస్తే మంజూరుచేసి exemption చేయడానికి అధికారం ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మా నియోజకవర్గంలో ఇప్పటికి అనేక స్కీములు తయారుచేసి పెట్టుకున్నాము. కొన్ని రిటర్న్సు రాలేదు. అందువల్ల జాప్యం జరుగుతోంది. ఇంకొక విషయం. రెండు లక్షలు మూడు లక్షల

పైబడిన స్కీముకి ప్రత్యేకంగా రివిన్యూ డిపార్టుమెంటు తహసీల్దారు, R.D.O. సిబ్బందివేసి వారు దీనికి సంబంధించిన investigation administrative sanction, return కొరకు వారు పరిశోధన చేస్తే బాగుంటుంది. Concerned Tahsildars ఉన్నారు. వారికి ఇతోధికమైన పనులు అప్పగించి సంబంధించిన పనులు, land revenue collections drive ఈ పనులన్నింటితో పాటు ప్రాముఖ్యత మరిచిపోతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసుకున్నప్పటికీ కూడా ప్రయోజనం, ఈ పని జరగడం, అలా నేతామని కాలయాపన చేస్తూ administrative sanction కు ఎన్ని reminders పంపినప్పటికి దొరకడంలేదు. ఆశించిన ఫలితం పూర్తిగా దొరకడంలేదని అనుకుంటున్నాను. అందువల్ల ఈ విషయంలో మంత్రిగారు ఇంజనీరింగు సిబ్బంది కి ప్రాముఖ్యత ఇచ్చి ఆలోచించి ప్రత్యేక సిబ్బంది వేయండి. వెంటనే త్వరగా రివిన్యూ డిపార్టుమెంటు వారు తీసుకొని పని మొదలు పెడితే బాగుంటుంది. మన sources ను బట్టి కాకుండా ఉదారంగా ఇవ్వాలి. 1.5 అనే దానిని backward areas కు agency areas కు consider చేసి తగ్గిస్తే బాగుంటుంది, ఇన్ని రూపాయలు ఎన్ని స్కీములకు ఖర్చుపెట్టి discretion ఇచ్చి administrative sanction చేయించి construction చేయించాలి. రెండు మూడు జిల్లాలు మైనరు ఇరిగేషను స్కీములకు ప్రత్యేకమైన రివిన్యూ సిబ్బందిని వేస్తే ఆ గ్రామాలకు వెళ్లి betterment tax ఎంత వస్తుందో అనుకున్న కిందనైతేనేం తేల్చి రిపోర్టు పంపిస్తారు. ఒక స్పెషలు తహసీల్దారును ఒక జిల్లాకు గాని ఒక డివిజనుకుగాని వేసి త్వరగా మైనరు ఇరిగేషను స్కీములను ఎగ్జిక్యూటు చేయాలి. మా జిల్లాలో నా నియోజకవర్గానికి priority ఇవ్వాలి. గుండ్లమూరు ప్రాజెక్టు మైనరు ఇరిగేషను స్కీములు వాటిని వెంటనే execution లోకి తీసుకు రావలసిన ఆవశ్యకత గుర్తించి శ్రద్ధ వహిస్తారని ఆశిస్తూ అవిధముగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు సమర్పిస్తూ విరమిస్తున్నాను.

[Sri Narayan Reddy in the Chair]

శ్రీ పి. బాలిరెడ్డి :(పులివెందుల) :—అధ్యక్షా, మైనరు ఇరిగేషను డిమాండును మంత్రిగారు ప్రవేశ పెట్టారు. దానిని నేను బలపరుస్తున్నాను. మైనరు ఇరిగేషను విషయంలో మొత్తం రాష్ట్రాన్ని ఆలోచిస్తే ఎక్కడ ఏవిధంగా పనిచేయాలో మైనరు ఇరిగేషను ఎక్కడ ఉండాలి మేజరు ఇరిగేషను ఎక్కడ ఉండాలని ప్లానుతో సరిగా ఏర్పాటు చేసుకుని ఉంటే కొంతవరకు అన్ని ప్రాంతాలకు ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ఉపయోగం ముఖ్యంగా ఏమీ వచ్చేలా చేర్పని కడపజిల్లాకు కొంతవరకు సహాయం చేసినట్లు ఉండి ఉండేది. అయితే మొట్ట మొదట ప్లాను చేయడంలోనే కొంతవరకు ఇంజనీర్లుగాని మంత్రులుగాని ఏవిధముగా వెనుకబడిన జిల్లాలు వెనుకబడి ఉన్నాయో దానిని గురించి ఎందుకు ఆలోచించలేదు నాకు కూడా చాలా విచారంగా ఉంది. టైములేదు కాబట్టి రాయలసీమ జిల్లాలన్నిటిని గురించి చెప్పడంలేదు. నా నియోజకవర్గం గురించి చెబుతాను. పులి వెందల తాలూకాలోని బావులలో నీరు బొత్తిగాలేదు. తోటలకుగాని త్రాగడానికిగాని నీరు లేదు, తోటలకు నష్టం ఎంత వచ్చిందో అంచనా వేయాలంటే ఎనిమిది వేల ఎకరాల తోటలున్నాయి. ప్రతి సంవత్సరం ఒక్కొక్క ఎకరానికి కనీసం నాలుగువేల రూపాయలు వస్తుంది. దాదాపు 3,4 కోట్ల నష్టం వస్తుంది. ఇంత నష్టం రైతాంగానికి ప్రతి సంవత్సరం ఎందుకు వస్తుందో దానికి కారణం

లేదా లేపోవడమే. క్షామం చాలకాలంనుంచి ప్రతి రెండు సంవత్సరాల పాటు వస్తూనే ఉందని అందరము అంచనా వేస్తూనే ఉన్నాము ప్రభుత్వం క్షామ ప్రాంతాలలో గింజలు పంచుతాం, సబ్సిడి వెల్సు ఇస్తామని చెబుతున్నారు. నాగార్జునసాగర్‌వల్ల రాయలసీమకు ఉపకారం జరగదు. పోచంపాడు ప్రాజెక్టు గురించి చెబుతున్నారు. తెలంగాణావారు నూతలె బాధపడుతున్నారు. అన్ని ప్రాజెక్టులు రావాలి. ఇంగ్లీషువారున్న కాలంలోనే తుంగభద్ర ప్రాజెక్టు కావాలని రాయలసీమ ప్రాంతానికి అది అవసరమని అప్పుడే నిర్ణయం చేశారు. అయినప్పటికీ ఈరోజు కూడా తుంగభద్ర ప్రాజెక్టు గురించి ఆయకుంటే ఇప్పుడది first stage లో ఉంది. పని సాగుతూ ఉంది. అయితే కాలువల క్రింద మేము నీరు ప్రవహింప చేసుకుని పండిస్తామనే ఆశకూడా లేదు. ఈసరిద్దు చూస్తే పులివెందల ప్రాజెక్టు ఉంది. ఎగువ కాలువ గురించి పులివెందల ప్రాజెక్టు గురించి మూడవ ప్రణాళికలో ఉందన కుంటే మూడవ ప్రణాళికలో లేదు. నాలుగవ ప్రణాళికలో చేరుస్తారో లేదో సందేహం చూపించినారు. నాలుగవ ప్రణాళికలో చేరుస్తామని ధైర్యముగా మంత్రిగారు చెబితే ప్రజానీకానికి చెప్పుకోవచ్చు. ఆ ప్రాజెక్టు క్రింద పండించుకోవడమనేకాదు బావులలో నీళ్లయినా ఉండి మేము త్రాగడానికి నీళ్లయినా ఉంచాయేమో అది ఒకసారి ప్రవహిస్తేనని ఆశగా ఉన్నది. కాలువ ఏర్పాటుచేస్తే బావులలో నీళ్లుంటాయి. ప్రతి సంవత్సరం రైతాంగానికిచ్చే డబ్బు మిగిల్చినట్లవుతుంది అని మననిచేసుకుంటూ పులివెందల ప్రాజెక్టుకి ఉన్న ఇబ్బందులను గమనించి కనీసం కరువు ప్రాంతం అని అయినా దయతలచి ఏర్పాటు చేయాలని వారికి నేను మనవి చేసుకుంటున్నాను. పెద్ద ప్రాజక్టు అన్నారు. ఈ ప్రాజక్టు మాకు వచ్చేదానికి వీలులేదు తరువాత lift irrigation మాకు చిత్రావతి, పెన్నానదులున్నవి. lift irrigation schemes మా జిల్లాలో కొన్ని sanction అయినవి అన్న సంగతి అందరికి తెలిసినదే ఇంజనీర్లు sanction చేశారు. ఇవన్నీ బాగా పారుదల అవుతాయి. కొంతవరకు రైతులకు సహాయముగా వుంటుందని చెప్పారు. మా జిల్లాలో 3, 4 స్కీములు sanction అయినవి. అప్పుడు చెప్పిన ఇంజనీర్లు ఇప్పుడు సాగుకు వీలుకాదనో, నీరు లేదనో చెబుతున్నారు. ఇంకొక భయము వుంది. పెన్నలో పోయేనీరు ఇంకా తూర్పుకు ప్రవహించాలి. ఇక్కడనే lift irrigation అంటే నీరు ఇక్కడే పోతే క్రిందవున్న ప్రాంతాలకు నష్టము వస్తుంది అనే విషయము తెలిసినది. ఇది చాల విచిత్రము. మేము క్షామములో పుట్టాము క్షామములో పెరుగుతున్నాము. మాకు అన్యాయముచేస్తే మంచిదిగా వుండదని మనవి చేస్తున్నాను. త్రాగేదానికి మాకు నీరు లేకుండావుంది. ఈ నీరు ఇంకా తూర్పుకు ప్రవహించాలి అంటే మాకు తూర్పు వానలు వస్తాయి. కాని మేఘాలు కూడ వారికి రావాలి అంటే విచారకరమైన విషయము. క్షామముతో అవస్థపడే ప్రాంతాలవారికి తాను సహాయము చేస్తారని ఆశిస్తున్నాను.

కె. సి. కెనాల్ నీరు కడప జిల్లాకు సరిగారాలేదని ఇప్పుడే నాకు కూడ printed copies పంపించారు. పంటలు ఎండిపోతున్నవి. కె.సి. కెనాల్ వాటరు విడవాలని చెబుతున్నారు. ఆ card మంత్రిగారికి తమద్వారా అందచేయాలని అనుకొంటున్నాను. తుంగభద్ర హై లెవెల్ కెనాలు మాకు మాత్రమే నియమించారు. కాబట్టి చెప్పవలసివస్తుంది అది తప్ప వేరే ఏమీలేదు కాబట్టి ఆకెనాలు Second stage ఏ ప్రణాళికలో వస్తుందో సందేహ ముగా వుంది. Second stage వస్తేగాని గండికోట ప్రాజక్టు వచ్చేటట్లులేదు. కడపజిల్లాలో పులివెందల ప్రాజక్టు కొంత ప్రాంతానికి గండికోట ప్రాజక్టు కొంత ప్రాంతానికి రావాలి. గండికోట ప్రాజక్టు అందుబాటులో లేకుండా

పోతుందేమో అనే భయమువుంది. గండికోట ప్రాజక్టుకు కేంద్రము పెర్మిషన్ కావాలని అంటున్నారు. దాని కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి నీరు లేచోట నీరు వచ్చే ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. Under-surface water [illegible] కమిటీని వేస్తున్నారని అన్నారు. కమిటీనివేసి ఏదయినా స్కీము ప్రవేశపెట్టేట్లు [illegible] నీరు లేనిచోట ఆ స్కీములను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నము చేయాలి. [illegible] అప్పుడే లాకీలలో నీటిని తోడడం ప్రారంభించారు. ఈ మార్చి నెలాఖరులోపల [illegible] స్కీము ఏదైన ప్రారంభిస్తే మాకు నీరు ఇచ్చి మనుష్యులు, పశువులు [illegible] ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇరిగేషన్ డిమాండుకు ఎక్కువ మొత్తము [illegible] support చేస్తాను. వెనుకబడిన ప్రాంతాలవారికి, క్షామముతో బాధపడుతున్న ప్రాంతాల వారికి సహాయము చేస్తారని కోరుతున్నాను. లప్పుక్రింద ఎన్నికోట్లు కష్టాలో [illegible] వడ్డీ కట్టలేమని కేంద్రముపైన వత్తిడిచేసే ప్రయత్నముచేస్తే బాగుంటుందేమో [illegible] అందువల్ల పులివెందల తాలూకాలోని, గండికోట ప్రాజక్టు తొండురుపేట ప్రాజక్టు [illegible] sanction చేసి సహాయము చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. మారారెడ్డి (రాజంపేట్) :—అధ్యక్షా, నీటి పారుదల డిమాండును చూస్తే రాయలసీమ ప్రజలకు శోషవస్తుందేమో అనే భయము కలుగుతున్నది. 3 ప్రణాళికలు పూర్తి అయినవి. రాయలసీమ ప్రజలకు శాశ్వత కరువు నివారణకు ఈ ప్రభుత్వము ఏ ఇరిగేషను స్కీము చేసినదిలేదు. ప్రతి సంవత్సరము క్షామమువస్తూనే వుంది. ప్రజలు అవస్థ పడుతున్నారు. క్షామము వచ్చినప్పుడు emergency గా ఏదైన కొంత ఫండ్సు allot చేసి relief ఇవ్వడము జరుగుతున్నది. కడప జిల్లాలో పెన్నానది ప్రవహిస్తూ నెల్లూరు జిల్లాకు పోతుంది. కడప జిల్లాలో చాల భాగము మునిగినప్పటికి సోమశిల ప్రాజక్టు కట్టడానికి మంత్రిగారు ప్రాముఖ్యత ఇస్తున్నారు. పెన్నానది ప్రవహించేచోట అక్కడవున్న minor basins ని investigate చేసి ఆ నీటిని ఎంతవరకు కడప జిల్లాకు వినియోగించవచ్చునో అనేది పరిశీలించి వారికి అవసరమైనంత నీటిని వారికి విడిచిపెట్టి తక్కిన నీటిని తీసుకొని సోమశిల ప్రాజక్టు నిర్మించడము బాగుండని విజ్ఞప్తి చేస్తున్నాను. జమ్మలమడుగు తాలూకాలో పెన్నానది పైన Lift Irrigation scheme ని sanction చేయాలని అన్నప్పుడు under ground water కి నెల్లూరు జిల్లాకు అధికారము వుంది కాబట్టి దానిని sanction చేయడానికి వీలులేదని కొంతమంది మాట్లాడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ మాదిరి ప్రతిదానికి క్రింద వున్నవారు claim చేస్తూ పైన వున్న కడప జిల్లాకు ఇతర జిల్లాలు అన్యాయం చేయడము మంచిదికాదు. అక్కడ agitation లేదా కాని, ఎలాంటి representation లేదని భావించకుండ న్యాయముచేయాలని మనవిచేస్తున్నాను. agitation చేస్తే పరిగణిస్తున్న వారు, agitation చేస్తారని అంటారు. అందువల్ల agitation లేకుండా నే న్యాయము చేయాలని కోరుతున్నాను. రాజంపేటకు సంబంధించి తోగురుపేట ప్రాజక్టు వుంది. 1961 లో [illegible] పునాది రాయి వేశారు. ఇప్పటి వరకు ఏమి చేయలేదు. ఈ ప్రాజక్టును 4 వ ప్రణాళికలో [illegible] work start చేస్తారని ఆశిస్తున్నాను. గండికోట ప్రాజక్టు పులివెందల తాలూకాలో వుంది. [illegible]

ఎలాంటి భవిష్యత్తు కన్పించడము లేదు. చేస్తామని అంటున్నారు. అందువల్ల శాశ్వత క్షామ నివారణకు తగిన ప్లానులు తయారుచేసి సహాయపడాలని కోరుతున్నాను

చిత్తూరు జిల్లాలో వారు బేసిక్ రూల్సును relax చేశారని అంటున్నారు. చేసిన తరువాత అదనముగా 4,500 ఎకరాలు ఇరిగేషన్ క్రిందకు తీసుకొని రావలసివుంది. అన్నారు. ఇప్పటి వరకు ఎలాంటిచర్య తీసుకొన్నట్లు లేదు. ఇలా relax చేసిన వెంటనే అదనముగా సాగులోకి రావడానికి తీసుకొన్న చర్యలు ఏమి ? ఏదైన చర్య తీసుకొని ఈ భూములన్నీ ఇరిగేషన్ క్రిందకు తీసుకురావాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు నాగార్జునసాగర్ ప్రాజక్టు మనకు white elephant గా తయారైనది. దానిని మనము భరించలేకుండా వున్నాము మా స్కీములు అన్నీ దాని కోసమని ఎడంగా కోతబడి వస్తున్నది. కేంద్ర ప్రభుత్వము భాక్రానంగల్, హిరాకుడ్ ప్రాజెక్టులను చేపట్టినప్పుడు మన ప్రభుత్వము చేసే ప్రయత్నాలు నిష్ప్రయోజన మవుతున్నవా అని అనిపిస్తున్నది. When the State Government is unable to impress upon the Central Government, they must resign on the issue of taking up Nagarjunasagar ఈ ప్రాజెక్టును కేంద్రము తీసుకొంటే మనము interest గా ఇచ్చే 2 కోట్లు రూపాయలు మనకు మిగులుతుంది. ఇతర ఫైనాన్సెస్ దానికి allot చేసే దానికి బదులు రాయలసీమలో famine relief కు ఏదైన స్కీములు తయారుచేసి ఈ మొత్తము ఖర్చు పెడితే బాగుంటుందని నా అభిప్రాయము. మన రాష్ట్రంలో 7 డిఫిసిట్ జిల్లాలు వున్నాయి వాటిని శాశ్వతంగా సర్‌ప్లస్ చేయటానికి ప్లానులున్నాయి కాని అవి దానిలో కన్పించటం లేదు. రాయలసీమ ముఖ్యంగా కడపజిల్లా వారికి ఈ demand చూస్తే శోషవచ్చేటట్లుగ వుంది. దీనికో master plan చేసి క్షామాన్ని పూర్తిగా నివారించాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ క్రింద చాలాత్వరగా కొన్ని వేల ఎకరాలను సాగులోనికి తీసుకు రావచ్చును. ఎస్టిమేట్లు వేసినా త్వరగా శాంక్షన్ కాకపోవటం బాధకరంగా వుంది. కడప జిల్లా పరిషత్తులో 60,70 స్కీములకు ఎస్టిమేషన్స్‌వేసి సూపరెంటెండెంటింగ్ ఇంజనీర్‌కు పంపారు. ఇప్పుడు మార్చి జరుగుతున్నది. ఆ స్కీములన్నీ they were sent back to Assistant engineer for correction జూన్‌నెల కల్లా ఈ స్కీమ్సు పూర్తి కవాలి. మొదటి వర్షాలలోనే వరిపంట పండటానికి అవకాశం వుంటుంది. ఇప్పటి వరకు ఆ schemes ను sanction చేయలేదంటే కారణం ఏమిటో తెలియటం లేదు. జిల్లా పరిషత్తుకు 25 ఎకరాలకు మించి power ఇవ్వలేదు. 25 ఎకరాలకు మించి వ్యవసాయం చేయాలంటే P.W.D, కి వెళ్ళాలి అది ఆలస్యం అవుతుందనే ఉద్దేశంలో 100 ఎకరాలున్నా 25 ఎకరాలలోపువవే వున్న schemes take up చేస్తున్నారు. అందువల్ల ఎక్కువగా ఇరిగేషన్‌లోకి రావలసిన భూమి రావటం లేదు. కనుక జిల్లా పరిషత్తుకే 100 ఎకరాల వరకైనా power ఇస్తే ఎక్కువ schemes pass చేయటానికి వీలుంటుంది కనుక అలా చేస్తారని ఆశిస్తున్నాను.

చిన్న చిన్న ఇరిగేషన్ వర్క్సు కంట్రాక్టర్ల కొరకు చేస్తున్నట్లుగా వుంది. రాజంపేట తాలూకాలో కొందరికి ఆయకట్టు తూములో 3 అడుగుల silt form అయింది అది తీసేస్తామని చెప్పారు కాని తీయింది లేదు. కాని estimate pass అయ్యాయి. Bills అయ్యాయి. Silt

అలాగేవుంది. వచ్చే నీరు రావటం లేదు కాని పనులు కాకుండానే bills తయారవుతున్నాయి. ఇలా కాకుండా చూస్తారని భావిస్తున్నాను. రాజంపేట తాలూకాలో కొమురు టాంకుకు అంతకు ముందు వున్న పంట కాల్వకు పర్పెండిక్యులర్‌గా ఇంకో కాలవ త్రవ్వారు. ఈ ఎగ్జిస్టింగ్ కాలవకు నీరు పోవటానికి ఏర్పాటు చేయకుండా 10 అడుగుల లోతున కొత్త కాల్వను త్రవ్వారు, cutting the old canal ఈ కాల్వకు ఒక్కపక్క సేద్యం చేస్తున్న 35 ఎకరాలు మూడు సంవత్సరాల నుండి బంజరుగా వుంది. నేను దాని గురించి ప్రశ్నలు పంపాను. మంత్రిగారికి represent చేశాను. దాని విషయంలో కూడ తగిన చర్యలు తీసికోవాలని కోరుతున్నాను. ఇక, పెన్నార్ విషయంలో మా జిల్లాకు చాలా అన్యాయం జరుగుతున్నది. సోమశిల ప్రాజెక్టు కడితే కడప జిల్లా మునిగిపోతుంది. I am not against such projects మునిగిపోతాయి. తప్పదు. కాని ఆ జిల్లాలో ప్రవహించే ప్రాంతాలకు నీరు ఇచ్చి మిగిలిన నీటి కోసం కడితే నాకు ఆక్షేపణ లేదు కనుక మంత్రిగారు ఇవన్నీ పరిశీలించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట) :— అధ్యక్షా, ఇదివరకు ప్రశ్నల సమయంలో కాని ఉపన్యాసాల సమయంలో కాని, మా ప్రాంతములో మెట్ట ప్రాంతాలకు నీటి సరఫరా విద్యుచ్ఛక్తి విషయాల గురించి అడిగినప్పుడు అవి అభివృద్ధి అయిన ప్రాంతాలని అంటుంటారు. అభివృద్ధి కాని ప్రాంతాలు చాలా వున్నాయి. వాటి గురించి ఆలోచించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నది. మేమిక్కడ శాసన సభ్యులుగా వున్నప్పటికి, ఏ జిల్లాకు, ఏ ప్రాంతానికి చెందిన వారం అయినా మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం అందరకూ వుంది. అయితే మంత్రిగారు చెబుతున్న అభివృద్ధి అయిన ప్రాంతాలలో కూడ కొన్ని చిక్కులు వున్నాయి. నీటి సరఫరా విషయంలో మురుగుపోయే మార్గాల విషయంలో అధికోత్పత్తి విషయంలో అనేక చిక్కులు కల్గుతున్నాయి. డెల్టా ప్రాంతాలలో 100 సంవత్సరాలకు పూర్వం నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడ్డాయి. అప్పటికి ఇప్పటికి చాలా చిక్కులు వచ్చాయి. అందుచేత వాటిని తొలగించటానికి ప్రభుత్వం కృషి చేయాలి. అలా చేసినప్పుడే డెల్టా ప్రాంతాలను ఇంకా అభివృద్ధి చేసినట్లు అవుతుంది. ఇటీవలవారు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలో సముద్ర తీరవున్న ప్రాంతాన్ని మంత్రిగారు అక్కడి రైతుల చిక్కులను వారు స్వయముగా అర్థం చేసుకొని వుండాలి. అక్కడ కొన్ని వేల ఎకరాల బంజర్లు వున్నాయి. 15 సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చిన భూములు వున్నాయి. అవి సాగుకావటం లేదు. బీడుగానే వుంచుతున్నారు. వాటికి నీటి సరఫరా లేదు. మొదటి పంట మురుగులో పండేవి వున్నాయి. రెండో పంటకు నీరే వుండదు. అందువల్ల రైతాంగం ఏన్నాళ్ళ నుండో ప్రభుత్వ దృష్టికి తెస్తున్న ప్రభుత్వం శ్రద్ధ తీసికోవటం లేదు. ముత్యాలపల్లి, ... సేదపాలెం సముద్రతీరపున్న ప్రాంతాలు ముత్యాలపల్లి ప్రాంతంలో ఒక ఎకరం రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిని పట్టాలు పుచ్చుకొన్న పేదవారువున్నారు. వారు ఆభూముల్లో పంట పండించాలంటే వారికి వేరే కాల్వ ద్వారా నీరు సరఫరా చేయాలి. అటు వెళుతున్న 30,40 మైళ్ళ దూరం నుండి వస్తున్నది. కనుక చివరికి వచ్చే సరికి నీటి బొట్టు వుండదు కనుక దాని ప్రక్క మరో కాలవ త్రవ్వి బంజరు భూములు పట్టాలు తీసుకొన్న వారికి నీరు సరఫరా చేయాలి. గోంతేరు ఎలమదురు మురుగు కాల్వలు ముత్యాలపల్లి దగ్గర సముద్రంలో కలుస్తున్నాయి. అక్కడో అడ్డకట్ట కట్టి అయిన ఆమురుగు నీరైనా అందించి పంట పండించుకొనే ఏర్పాటు చేయాలి. వీరంతా ఎకరం, రెండెకరా లున్న బీదవారు, వీరికి ప్రభుత్వం సహాయం చేస్తే తప్ప వారి అంతట వారు చేసుకోలేరు. ఈ విష

చిన్న రైతులందరు జిల్లాసులు మంత్రుల వరకూ వచ్చి తమ ఇబ్బందులను చెప్పుకోలేరు. అక్కడ తాయి బ్రదర్స్ అయిదుగురు అన్నదమ్ములు, పెద్ద వుద్యోగాల్లో వున్నారు, ఒకాయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒకాయన సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒకాయన D.M.O. ఒకాయన రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇలా అంతా పెద్దపెద్ద ఉద్యోగాల్లో వున్నారు. వారికి కుందూరు అనే గ్రామంలో 400 ఎకరాల భూమి వుంది. వారి భూమినుండి ఒక కాలువ వెడుతున్నది. ఆ కాల్వపైన వేయి ఎకరాల భూమి వుంది. ఆ వేయి ఎకరాలలో 400 ఎకరాలు ఈ తాయి బ్రదర్స్‌వి. మిగిలిన 600 ఎకరాలు రెండు మూడు ఎకరాలున్న పేద రైతులవి. తాయి బ్రదర్స్ తండ్రి తహసీల్దార్‌గా చేశారు. ఆయన తహసీల్దారుగా వున్న కాలంలో ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకొన్నారని ఆ కాలువ యొక్క నీరు వారి 400 ఎకరాలకు తప్ప మిగిలిన రైతాంగం ఉపయోగించటానికి వీలులేదని వారికి ప్రభుత్వానికి ఒక ఒప్పందం జరిగిందట. ఇది చాలా విచిత్రంగా వుంది.

ఈకాలువమీద ఇతర రైతాంగం నీరు వాడుకోవడానికి వీలు ఉండదట. మొన్న RDO. గారు, తహసీల్దారుగారు అక్కడకు వచ్చినప్పుడు వాళ్లు ఖచ్చితంగా చెప్పారు. ఈ ఒప్పందం కనుక నిజంగా ఉన్నట్లయితే, అది చాలా విచిత్రమైన ఒప్పందం అని మాత్రం చెప్పవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కలుగ జేసిన నీటి వసుపాయాన్ని, వారు ఉపయోగించుకో కూడదని అంటున్నారు. అందుచేత ఆ ఒప్పందాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. 10,15 సంవత్సరాలనుండి రైతాంగం ఆ నీరు ఉపయోగించుకోవడానికి వీలులేకుండా చేస్తున్నారు. ఒకవేళ ఏ రైతైన ఆనీటిని ఉపయోగించుకోవడానికి సిద్ధపడితే 144 సెక్షన్‌పెట్టి వాళ్లను నానాబాధలు పెడుతున్నారు తాయి బ్రదర్సు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ 400 ఎకరాలు ప్రత్యేక రాజ్యంగా ఉంటోంది. ఆ రకంగా వారు చెలాయిస్తున్నారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని కోరుతున్నాను. దీని గురించి నేను ఒక Call Attention Motion ఇచ్చాను. అగ్రికల్చరల్ డిమాండు వచ్చినప్పుడు మాట్లాడమని స్పీకర్‌గారు సలహా ఇచ్చారు. తొందుర్రు గ్రామంలో, తాయి శ్రీరామమూర్తి బ్రదర్సువారు ఏండ్ల నుంచి చేస్తున్నారు. ఈ విషయం పరిశీలించి సామాన్య రైతాంగానికి ఈ నీటి అవకాశం కలిగించాలని కోరుతున్నాను.

ఈ సంవత్సరం డెల్టా ప్రాంతంలో పంటలు అధికంగా పండాయి అన్నది మన అందరి అనుభవం ప్రభుత్వంకూడ చెబుతున్నది. వర్షాలు లేకపోవడంవల్ల పంటలు ఎక్కువ పండాయి. వర్షాలు ఉంటే డెల్టా ప్రాంతంలో ఇంతపంట పండేదికాదు. వర్షాలు లేకపోవడంవల్ల మురుగు కాల్వల బీభత్సంలేదు. అందుచేత ఎక్కువ పండింది. వర్షాలు ఉంటే మురుగుపేరుకుపోయి వరదలువచ్చి, పొలాలు పాడై పోయేవి. ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతోంది. అందుచేత ఇప్పటికైన మురుగు పారుదల సౌకర్యాలు కలిగించాలి. ఈ మురుగు కాల్వలు త్రవ్వడానికి కంట్రాక్టర్సుకు ఇస్తున్నారు. వారికి ఇవ్వడంవల్ల చాల నష్టం వస్తున్నది. వారు సరిగా పనిచేయడంలేదు. 1953 వ సంవత్సరంలో గోదావరికి మున్నెన్నడు రానంత ఉధృతమైన వరద వచ్చింది. అప్పుడు ఏటిగట్లు తెగిపోయాయి. వ్యవసాయం బాగా దెబ్బతిని పోయింది. ఆ సంవత్సరమే రెండవసారి కూడ వరద వస్తుందని తెలిసి, ఆగట్లు వేయడానికి కాంట్రాక్టర్లను పిలిచారు. ఇంజనీర్లు, వాళ్లని పిలుస్తే, ఆ కాంట్రాక్టర్లు 'రాము' అని చెప్పారు. ఎక్కువ డబ్బు కోసం వాళ్లు భీష్మించుకొని కూర్చున్నారు. దేశభక్తితో మేము రైతు సంఘాల తరఫునుంచి, కూలి

సంఘాల తరఫునుంచి, పంపించి వరద గుట్టలువేయించాము. అందుచేత ఈ మురుగు కాల్వలుకూడ కాంట్రాక్టర్లకు ఇవ్వడంకంటె, వ్యవసాయకూలీ సంఘాలకు ఇవ్వడం మంచిది. అందుచేత దీని గురించి కూడ ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. నరసాపురంతాలూకాలో నక్కల కాలువ ఒకటి ఉంది. ఆమురుగుకాలవ ప్రతి సంవత్సరం పంటలను పాడుచేస్తూ ఉంటుంది. నరసాపురంలో ఆచంట ఫిర్కా చాలసారవంతమైనది. ఆఫిర్కాలో ఈ నక్కలకాలవ ప్రవహిస్తోంది. దీనివల్ల పంటలు దెబ్బతింటున్నాయి. ఆకాలవగట్లు పోయడానికి నిర్ణయించామని ప్రభుత్వం అంటున్నది. కాని డబ్బు ఇవ్వడంలేదు. ఆపని కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా, ప్రభుత్వమే చేయించాలని కోరుతున్నాను. కాంట్రాక్టర్లకు ఇస్తే త్రవ్వినది ఆకాల్వలోనే పోస్తారు. మరి రెండేండ్లలో మామూలుగానే ఉంటుంది దీనివల్ల కాంట్రాక్టర్లకే లాభం.

తాయి బ్రదర్సు గురించి ప్రత్యేకంగా ఆలోచించమని ఆ వ్యవహారాన్ని పరిశీలించమని మంత్రిగారిని కోరుతున్నాను. పరిశీలించి సామాన్య ప్రజానీకం, కష్టాలను పారద్రోలాని కోరుతున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిరిపూర్) :— అధ్యక్షా, నీటి పారుదల శాఖామాత్యులు శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. మంత్రిగారు, సభపై ఇచ్చిన detailed schemes లో, వెనుకబడిన ప్రాంతాల గురించి, జిల్లాల గురించి వివరంగా ఆలోచించి, ఆ స్కీములు చేసినట్లు కనపడడంలేదు. ఆదిలాబాదు జిల్లాలో 1,2 స్కీమ్సు గురించి వారు మనవి చేశారు. 1962 లో వారు P.W.D. మంత్రిగా ఒక press statement ఇచ్చారు. అందులో Flood control క్రింద ఆడా ప్రాజక్టు తీసుకుంటామని వారు చెప్పారు. 1962 సంవత్సరంలో అసెంబ్లీ చర్చలలో నీటి పారుదల సౌకర్యాలు కలుగజేస్తామని చెప్పారు. తరువాత నాలుగు సంవత్సరాలు అయినప్పటికి దాని గురించి ప్రస్తావన జరుగలేదు. ఇప్పుడు కూడ దాని గురించి ఏమి చెప్పలేదు. మొదటిసారి మంత్రిగారు చెప్పిన విషయాల గురించి, నాలుగేండ్ల అనంతరం చెప్పక పోవడంలో, ఆశ్చర్యం వేస్తున్నది. నేను M.L.A. గా వచ్చిన తరువాత రిప్రజంటు చేశాను. మా Constituency కి ఏ ఇరిగేషన్ సౌకర్యమూ లేదు. చాలా వెనుకబడిన ప్రాంతము. ఆప్రాంతానికి సహాయం చేయాలని మంత్రిగారికి విన్నవించు కొన్నాను. మంత్రిగారు lift irrigation స్కీము పెడతామని చెప్పారు. ఆమేరకు G.O. కూడ వచ్చింది. కాని దానిని అమలు చేయడానికి కాంట్రాక్టర్సులేరని చీఫ్ ఇంజనీరుగారు చెబుతున్నారు. మంత్రిగారుకూడ అదే సమాధానం ఇచ్చారు. సోపీ పంచాయతీ సమితికి ఇచ్చి, చేయడానికి పూనుకోమని చెబితే Cost పెరిగిపోయింది. Re-cast గురించి తిరిగి పంపామని చెబుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం శాంక్షన్ చేసిన స్కీమును ఈరోజున re-cast కు పంపామని చెప్పడం చాల అన్యాయమని చెబుతున్నాను.మంత్రిగారు దానిపైన చర్య తీసుకుని వెనుకబడిన ప్రాంతాల గురించి సహాయంచేస్తే బాగుంటుందని వారితో మనవి చేస్తున్నాను.

రెండవది అధ్యక్షా, ఈ project నిర్మాణం చేసినప్పుడు ముఖ్యంగా మనం ఒక్క విషయం మరచిపోతున్నాము. రైతులకు సహాయం చేయాలని ధాన్యం ఇతర పంటల ఉత్పత్తి పెరగాలనే దృష్టితో

చేస్తున్నాం. ఓకవారికి సహాయం చేయాలని కోరుకుంటున్నాం కాని ఒక్కడ పనిచేసే కార్మికుల విషయం పూర్తిగా ఒకటి పోవడం జరుగుతోంది. ప్రాజెక్టులో ప్రాణాలు దారపోసి పనిచేస్తున్న వారికి, ప్రాజెక్టుపని పూర్తి అయిన తరువాత వారిని ఇంకో ప్రాజెక్టుకు మారుస్తున్నప్పుడు వారికి చట్టం ప్రకారం compensation ఇవ్వకుండా ఇతర project కు transfer చేసి, వెనుక పనిచేసిన 10, 8 సంవత్సరాల సర్వీసు retrenchment compensation ఇవ్వకుండా పనిచేయించుకుంటారు. మొదటగా, ఇట్టి పరిస్థితి ఎది ప్రభుత్వం చేయడం ఎంత మంచిపనికాదని మనవిచేస్తున్నాను. కొన్ని projects నుండి workers ను వేరొక ప్రాజెక్టుకు transfer చేసినప్పుడు వాళ్ళకు compensation ఇవ్వాలి అని చెప్పుకుంటే Local Executive Engineer S. E. కి వ్రాశారు, S. E. గారు C. E. కి వ్రాశారు. order పంపిస్తున్నారు. ఇంకా, interpretation బాగాలేదని తిరిగి ఆడిన ఒక సంవత్సరం జరిగింది. వాళ్ళు retrench అయినా వారికి Industrial Disputes Act క్రింద retrenchment compensation ఇచ్చేవరకు తీయడానికి వీలులేదు. Retrenchment compensation ఇవ్వకపోతే ఉద్యోగంలో వున్నట్లు పరిగణించబడుతుంది. Actలో వున్న కూడా అది అమలు చేయకుండా ఇవ్వకుండా కార్మికులను తీసివేయడం జరుగుతోంది. ఈ దశ్య మంచిదికాదని ఇది కార్మికులకు నష్టం చేకూరుస్తున్నదని మనవి చేస్తున్నాను. సిరిసిలం project officer కు climate బాగాలేదు మలేరియా allowance ఇవ్వాలని గవర్నమెంటుకు recommendation చేసి officer కు ఇచ్చారు. అది workers కు ఇవ్వలేదు. Workers కు climate బాగుందని చెప్పడం officers కు బాగాలేదని మలేరియా special allowance ఇవ్వడం, worker కు ఇవ్వక పోవడం జరిగింది. దానిమీద represnt చేస్తే ఈమధ్యనే కొన్ని మాటలు మంత్రిగారు ఇచ్చారు. తర్వాత ఆపివేశారు. ఈమధ్య అక్కడి సిరిసిలం project workers strike notice ఇచ్చారు. దానిపైన చాలా గొడవ చేస్తున్నారు. కాబట్టి దాని గురించి మంత్రిగార్కి మనవిచేస్తున్నాను. Officer కు climate పనికిరానప్పుడు officers కంటే ఎక్కువ పని చేసేవారి health సరిగా లేనప్పుడు ప్రాజెక్టు పూర్తి కావడం అసంభవం అవుతుంది. కాబట్టి వారికి health allowance ఇవ్వాలని, అది continue చేయాలని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం ఏమంటే నాగార్జున సాగర్‌లో ఇచ్చే grades జీతాలు ఇతర projects లో ఇవ్వడంలేదు. నాగార్జున సాగర్ నుంచి ఒక worker పోచంపాడుకు transfer అయితే అక్కడికి పోతే ఆజీతం తగ్గిపోతుంది Grade తగ్గిపోతుంది అని వారు చెప్పుతున్నారు. మేము represent చేస్తే నాగార్జునసాగర్ పరిస్థితులబట్టి ఆజీతాలు fix చేసాము, కొత్త ప్రాజెక్టు గనుక జీతం తగ్గుతుంది అని చెప్పడం ఎంతవరకు సబబో నాకు అర్థం కావడంలేదు. Labour laws ప్రకారం, Act ప్రకారం, ఒకసారి ఒక ఉద్యోగికి జీతం ఇచ్చిన తరువాత particular category లో fix అయిన తరువాత ఇంకో చోటుకు transfer అయితే ఆజీతం ఇవ్వను అని యిబ్బంది అంటే వారికి వచ్చేచెప్పి ప్రభుత్వం పని చేస్తున్న కార్మికులకు న్యాయంగా జీతం ఇవ్వకుండా తగ్గిస్తే, అది సబబు కాదని మనవిచేస్తున్నాను. రెండవది ఈ పోచంపాడు

project లో material కు ఇదివరకు Government vehicles మీద transport చేసేవారు ఇప్పుడు వాటిని ప్రక్కనపెట్టి tenders ను పిలిచి, contractors ద్వారా lorries ద్వారా materials ను transport చేస్తున్నారు. అక్కడ దానిని protest చేయడం జరిగింది. అక్కడ workers వున్నారు, lorries వున్నాయి, ఇన్ని వున్నా కూడా ఈ materials ను contractor ద్వారా ఎందుకు transport చేస్తున్నారని అడిగినాను. దానికి సమాధానం చెప్పలేదు. ముఖ్యంగా అక్కడవున్న Local officer కాంట్రాక్టర్ ఈ పద్ధతి తీసుకున్నట్లు భావిస్తున్నాను. దానికి కారణం ఏమిటో తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను.

వెనుకబడిన ప్రాంతాల గురించి చర్యలు తీసుకుని, lift irrigation విషయంలో మంత్రిగారు పరిశీలించి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలి. వెనుకబడిన ప్రాంతాలైన ఆదిలాబాద్ సిరిపూర్ ప్రాంతంలో ఏ small project గాని లేదు. దగ్గర పండించే చోటనే అభివృద్ధి చేయడానికి ప్రయత్నంచేస్తే బాగుంటుంది లేక చోట్ల అభివృద్ధి చేస్తే బాగుంటుంది. అట్లా చేస్తే అక్కడ బీద ప్రజలకు సహాయం చేసినట్లు అవుతుందని మనవిచేస్తూ, ఈ workers విషయంలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. .

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) :—అధ్యక్షా, నీటి పారుదల శాఖ మంత్రులు ప్రవేశ పెట్టిన demands ను బలపరుస్తున్నాను. వచ్చే సంవత్సరానికి మనం అనుకున్న ప్రకారం రెండు కోట్ల రూపాయలు plan scheme లో, defence కార్యక్రమాలకు ఎక్కువ డబ్బు కేటాయింపు యివ్వడంలో, కేంద్రం తరఫునుంచి, Planning Commission నుంచి మనకు డబ్బు కేటాయింపు తక్కువ అయింది. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం వారు నాగార్జున సాగర్ కొరకు అదనంగా loans రూపంలో డబ్బు కొరకు అక్కడివారు ప్రయత్నం చేసి కేటాయింపు చేసుకోవడం, తొందరగా ఈ పెద్ద project ను పూర్తి చేయడానికి కృషిచేస్తున్న కోట్ల రూపాయలు భరిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కొద్దిగా డబ్బు కేటాయింపుతో restricted plan scheme వున్నప్పటికి, ఈ డబ్బును చురుకుగా సరఫరా చేసి అనుకున్న policies ప్రకారం, ఎక్కువ పని కట్టి రావాలని ప్రభుత్వం సక్రమంగా పని చేస్తున్నదని మనం ఒప్పుకోక తప్పదు. మన రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రాముఖ్యత యివ్వడంవల్ల, ఈ demand ఎక్కువ ముఖ్యమైనది. ఇప్పుడు మనం grow more food campaign క్రింద అదనంగా పంట పండించాలి అనుకున్నప్పుడు ఊరికే పెద్ద projects, medium projects మీద డబ్బు ఖర్చు పెట్టడమే కాకుండ, వున్న schemes ను సక్రమంగా maintain చేయడానికి grants తక్కువ కేటాయింపు చేయకుండావున్న sources కు బాగా, సక్రమంగా చేసి చేయక ఉన్న ఆయకట్టుకు నీటి సరఫరా చేయకుండా వుంటే ప్రజలకు నష్టం చేసిన వారం అవుతాం. పెద్ద projects ఎన్ని కట్టినా, ఎంత డబ్బు కేటాయించినా, వున్న sources ను సక్రమంగా maintain చేయకపోతే రైతులకు యిబ్బందులు కలుగుతాయి. ఈ విషయములో ఈ అసెంబ్లీ రోజులలో మంత్రిగారు consultative informal committees కు legislators ను పిలిచి, sources గురించి, డబ్బు కేటాయింపు గురించి, మాట్లాడి, వాళ్ళ జిల్లాలో పనులు తీర్చి

దానికి సూచనలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపు తున్నాను ఈ సూచనలు, ఈ పథకాలు సరిగా అమలు చేయకపోతే మనం తగు సహాయం చేయలేని వాళ్లం అవుతాము. ఎన్ని పథకాలు వేసినా, grow more food మీద ఉపన్యాసాలు చేసినా, వాటిని సక్రమంగా అమలు జరపక పోతే లాభంలేదు. ఉదాహరణకు మా జిల్లాలో కడెం అనే scheme వుంది. 50,100 సంవత్సరాల నుంచి ఈ scheme ద్వారా 3,4 వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశం వుంది. ఇప్పుడు 3,4 సంవత్సరాల నుంచి దానికి 25,30 వేల రూపాయలు ఖర్చు పెట్టాలని maintenance కొరకు, memorandum రైతులు మంత్రులకు సమర్పించినప్పుడు, డబ్బు కేటాయించినా ఆ scheme కాలేదు. మేము కడెం project కడుతున్నాం, స్వర్ణ ప్రాజెక్టు కడుతున్నాం అని schemes వేసుకుంటే బాగుండదని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా వెనుక బడ్డ జిల్లాల్లో ఈ restoration scheme, minor irrrigation schemes కొరకు పెద్ద పెద్ద estimates revise చేస్తున్నా, సక్రమంగా, చురుకుగా పనిచేసే ప్రయత్నాలు చేయక పోతే వెనుకబడ్డ ప్రాంతాలు వెనుక బడ్డ ప్రాంతాలుగానే వుంటాయి. Policy ప్రకారం పోచంపాడు project కు ఎంత డబ్బు కావాలో అంతా కేటాయించాలని నేను మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ project history కనుక మనం చూస్తే అది ఒక checkered history గా కనిపిస్తుంది. Second plan లో, third plan లో డబ్బు కేటాయింపు చేసినా ఖర్చు అంత సక్రమంగా జరగలేదు. ఈ river valley working group వారు అదనంగా 3rd plan లో 3 కోట్ల రూపాయలు పోచంపాడు ప్రాజెక్టుకు కేటాయింపు చేసి, దాని పని చురుకుగా as per programme ఖర్చు పెట్టాలని recommend చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనంగా డబ్బు యివ్వక పోవడంవల్ల పోచంపాడు project వెనుక పడుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Chairman: The House is adjourned till 4 p m. today.

The House then adjourned till four of the clock.

The House re-assembled after lunch at four of the clock.

[Mr. Deputy Speaker in the Chair]

శ్రీ పి. నరసారెడ్డి :—అధ్యక్షా, పోచంపాడు ప్రాజెక్టు విషయం—మొదటినుండి అది ఒక seperate historyగా తయారైంది. రెండవ పంచవర్ష ప్రణాళికలోనేదీన్ని పూర్తి ప్రాజెక్టుకుగా తీసుకుంటామనే అభిప్రాయంతో గోదావరి వార్డ్ కెనాల్‌గా నియమించి 110 కోట్లు ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతో అప్పుడు ప్రయత్నాలు జరిగాయి. అయితే నదీ జలాల తగాదా సందర్భంలో Central Government తరుపునుంచి అది multiple schemeగా తయారై చివరకు 40 కోట్లకు నిర్ణయం అయింది. Second five-year plan లో 25 లక్షలు మాత్రమే ఈ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టారు. Third Five-year plan లో 400 లక్షలు ఖర్చుపెట్టాలని అంచనా. 1966 జనవరిలో Central Government నుంచి clearance అయిన తరువాత దీనికి progress వచ్చి work speed up చేశారు. ఏమైనా అది సరిపోదు.

ఈ 400 లక్షలతో సహా, యింకో 300 లక్షలు కేటాయిస్తే పోచంపాడు కొద్ది అదనంగా ఖర్చు అయ్యే అవకాశం వుంది. 400 లక్షలు ఖర్చు పెట్టే బదులు 367 లక్షలే ఖర్చు పెట్టారు. అయినా ఈ నాలుగవ ప్రణాళికలో అదనంగా 25 కోట్లు ఖర్చు పెట్టి పరిపూర్తిగా జరిగేట్టు ప్రయత్నం చేస్తామని మంత్రిగారు, ముఖ్య మంత్రిగారు కూడ తెలియ జేశారు. కాని 4వ ప్రణాళికలో మొదటి సంవత్సరపు అంచనాలను బట్టి చూస్తే 4 కోట్ల చిల్లర కేటాయింపు చేసి 125 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టేదానికి అంచనాలను ఆర్థిక మంత్రిగారు బడ్జెటు స్పీచ్‌లో శెలవిచ్చారు. 4½ కోట్లు ఖర్చు పెడతామని చెప్పి 125 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టేదానికి మాత్రమే అంచనాలు వేస్తే ఈ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి కావాలి? కరీంనగర్, నిజామాబాదు జిల్లాలకు చెందిన 5.42 లక్షల ఎకరాలు దీని మూలంగా సేద్యం చేయవచ్చు అని వేసిన అంచనాలు ఎప్పటికి పూర్తి కావాలని నేను అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టుకు clearance దొరికిన తరువాత, tempo పెరిగింది. ఈ సంవత్సరం అదనంగా ఖర్చు పెట్టడానికి కూడా ప్రయత్నాలు జరిగిన తరువాత ఒక్కసారిగా యింత drastic cut వచ్చి పడింది. మిగతా irrigation లో ¼ cut అయితే ¾ cut ఈ ప్రాజెక్టు మీద వేసేస్తే 5 సంవత్సరాలకు కాదుగదా 10 సంవత్సరాలకైనా ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందా అని అనుమానంగా వుంది. అంచేత మొదటి సంవత్సరంలో 1.5 కోట్లకు బదులు కనీసం అక్కడ ¼cut అయితే, original allocationలో ¼cut చేసి ఈ ప్రాజెక్టు యొక్క tempo keep up చేయాలని కోరుతున్నాను. మొన్న బడ్జెట్టు సమావేశంలో డా. చెన్నారెడ్డిగారు 8 units పనిచేస్తున్నాయనీ, రెండు units మాత్రమే మూసి వేస్తున్నామని అన్నారు. కాని మాకు అందిన information ప్రకారం 50% కంటె ఎక్కువ units సిబ్బందీ తగ్గించి, ఏదో మాత్రప్రాయంగా మాత్రం అక్కడ పని నడిపిస్తున్నట్లు తెలుస్తున్నది. చీఫ్ ఇంజనీరుగారు, లాండు అక్విజిషను, రిహాబిలిటేషను (rehabilitation) తగ్గించి కనీసం ఆరు R.D.O. యూనిట్లు వుంటే, land acquisition, rehabilitation తగ్గించి చురుకుగా పనిచేస్తే ఒకవైపు canals తయారు చేస్తూ, ఆ rehabilitation ను land acquisition ను కూడా సక్రమంగా, simultaneous గా నడిపించే అభిప్రాయంతో వారు ఒక పథకం గవర్నమెంటుకు సమర్పించారు. ఇప్పుడు ఒక స్పెషల్ ఎక్విజిషను కలెక్టరు, రెండు డివిజన్లు మాత్రం లాండు ఎక్విజిషను, రివెన్యూ పైటుమీద, మరో రెండో, మూడో యూనిట్లు constructive డివిజను మీద, కెనాల్ డివిజను మీద అంతా కలిసి మూడు డివిజన్లు కూడా ఎక్కువ వుండే అవకాశం లేదు. ఒక్క సారిగా కొంపే అంతా పడిపోతే ఈ పోచంపాడు ప్రాజెక్టు ఎలా పూర్తి అవుతుందో విచారకరంగా వుంది. మనం ఈ ప్రాజెక్టు గురించి వేసుకున్న అంచనాలు అన్ని కూడా భంగం అయిపోతాయి. Central Water and Power Commission వారుగాని, యితరులుగాని ఈ పోచంపాడు ప్రాజెక్టును చూసినప్పుడు యిది runaway scheme అనీ, వెంటనే సేద్యానికి ఉపయోగ పడుతుందనీ వారంతాకూడా తమ అభిప్రాయాలు తెలపడం జరిగింది. ఇది వెనుక బడ్డ ప్రాంతమైన తెలంగాణా ప్రాంతానికి యిది ఒక major project. దీన్ని పూర్తి చేయక పోతే అక్కడి ప్రజలు చాలా కష్టపెట్టుకుంటారని నేను మనవిచేస్తున్నాను. పోతే ఈ యిరిగేషను ప్లానులో సరైన పద్ధతి తీసుకురాకపోతే మన స్టేటులో regional imbalance ఎక్కువై పోతాయి. Working group, వారి అంచ

వారి ప్రకారం మన రాష్ట్రంలో total irrigated area లో, రాయలసీమలో 15.8%, తెలంగాణాలో 11.8%, కోస్తా నార్త్‌లో 49.%, కోస్తా సౌత్‌లో 49.%వుంది. ఆ రెండు ప్రాంతాలలోనూ ఎటువంటి irrigated area వున్నప్పుడు, ఈ రెండు ప్రాంతాలలోనూ తక్కువ ఉన్నప్పుడు దీన్ని mix up చేయాలంటే ఒక bold irrigation policy మన state లో చేయాలి. ఇంతేగాని మిగిలిన ఆయకట్టు చేసి grow more food campaign ప్రకారం, ఎక్కడ సులభంగా సేద్యం చేయడానికి వీలుంటే అక్కడ చేస్తాం అంటే regional imbalances ఎట్లా పోతాయి; అక్కడ వుండేటువంటి స్థితి పరిస్థితి ఎట్లా వుండబోతుంది అని ఆలోచించుకోవాలి. అందుకు ఒక గట్టి policy పెట్టుకొని, ఈ regional imbalance వుండకుండా ప్రతిచోటా irrigated area ఎక్కువ వచ్చేటట్లు చూడకుంటే అది చాలా ఆందోళనకరంగా వుంటుందని కూడా మనవిచేస్తున్నాను. Backward areas గురించి నేను మరి కొన్ని వివరాలు మనవి చేయదలచుకున్నాను. ఉదాహరణగా ఆదిలాబాదు జిల్లా తీసుకుంటే 606 వేల ఎకరాల wet cultivation అక్కడ వుంది. ఈ లెక్కల ప్రకారం చూస్తే మొత్తం రాష్ట్రంలో ఆదిలాబాదు జిల్లాకంటె తక్కువ ఏ జిల్లాలోనూ wet area లేదు.

ఈ సంవత్సరం ఆదిలాబాదు జిల్లా మైనర్ ఇర్రిగేషన్ స్కీములకుగాను కేటాయించిన వివరాలు తెలిపినవి. కాని ఆచరణలో పెట్టే ప్రయత్నం మాత్రం లేదు. Informal consultative committee లో ఉద్యోగస్థులూ మంత్రిగారు ఖర్చు పెట్టామని చెప్పారు. 50%మరొక దానికి divert చేసినట్లుగా వివరాలను బట్టి తేలినది. ఈ జిల్లాలో drought లేదు కనుక ఆ జిల్లాకు కేటాయించిన 18 లక్షలనుండి 7 లక్షల రూ. లు మాత్రమే ఆ జిల్లాకు ఖర్చు పెట్టడం జరిగింది. కేటాయించిన మొత్తం ఆచరణలో పెట్టకుంటే వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి యెలా జరుగగలదు. Irrigated areas యిలా తక్కువ వున్నచోట్ల, యెస్టిమేట్లు పదే పదే తిరిగి చేస్తూ అక్కడ వున్నటువంటి స్కీములను చేపడితేకాని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి లోనికి రావు. Bold policy తీసుకొని ఈ వెనుకబడిన ప్రాంతాలలో irrigated area యెక్కువ చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వై. పెద్దయ్య : (దేవరకొండ) :—దేశంలో యేర్పడిన పరిస్థితి దృష్ట్యా గత 4 సంవత్సరాలలో Irrigation demand కు గాని, విద్యుచ్ఛక్తి, డిమాండుకుగాని యెక్కువ ప్రాధాన్యం యిస్తున్నారు. ప్రతి సంవత్సరం చెబుతూనే వస్తున్నారు. 10 సంవత్సరాల నుండి దేవరకొండ తాలూకా పల్లెయ్య చెరువు చెడిపోయివుంది. నేను మంత్రిగారి దృష్టి కి 4 సంవత్సరాల నుండి తీసుకు రావడం జరుగు తున్నది. నేటి వరకు యెట్టి చర్యలు తీసుకొనలేదు. మామూలు గండిని గురించి 10 సంవత్సరాలనుండి ఆందోళన చేసినప్పటికీ సాధ్యం కావడం లేదు. అది బాగుచేస్తే, మరుసటి సంవత్సరమే ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి. 2,3 వేల ఎకరాలు అదనంగా సాగయ్యే అవకాశంవుంది. చందం పేట ఫిర్కాలో మరొకటివుంది. మరొకటి తక్కెళ్లపల్లి ప్రాంతంలో పల్లెచెరువు వుంది. దానిని గురించి రైతులు అనేక సార్లు Memoranda సమర్పించారు. అది survey అయినదో లేదో తెలియడం లేదు. ఆ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా నిర్ణయించారు...

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి :—ఆ చెరువుల పేర్లేమి ?

శ్రీ వై. పెద్దయ్య :—మేళ్లయ్య చెరువు, అంజనపల్లి చెరువు, కండెరాయని చెరువు, నల్ల చెరువు. ఇవి నైజాం కాలంలో చేసినవి. మన ప్రభుత్వం వచ్చి 18 సంవత్సరాలు అయినవి. ఈ 18 సంవత్సరాల నుండీ వ్యవసాయానికి ప్రాధాన్యం యిస్తున్నామని చెప్పడం జరుగుతున్నది. కాని పనిమాత్రం జరుగుటలేదు. ఇలాంటి పరిస్థితులలో ఈ డిమాండును యెలా బలపరచాలో అర్థం కావడం లేదు Irrigation Committee సమావేశ సమయంలో మంత్రిగారు మమ్మలను పిలిపించి, చెరువుల పని ప్రారంభించమని C.E. కు E.E. చెప్పారు. Estimates మూలంగా C.E. office కు పోయింది. కరువు ప్రాంతమని చెబుతూ ఒక్క చెరువును మాత్రం take up చేశారు. పని ప్రారంభిస్తే పనులు దొరుకుతవని చెప్పారు. కండెరాయని చెరువువల్ల కూడా 2 వేల ఎకరాలు అనసంగా దేవరకొండ తాలూకాలో సాగవుతుంది. వీటి విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. తద్వారా అధికంగా పండించ వచ్చును. నల్లచెరువు పని గురించి survey చేయించాలి. నైజాం కాలంలో పాడుపడిన చెరువులను బాగుచేయించకపోతే, రాబోయే ఎన్నికలలో ప్రజలముందు చెప్పుకోడానికి సాధ్యమవుతుందా ? గండిపై షట్టర్సు వేసే విషయం ఆలోచించాలి. వాలిగల్ల గ్రామంలో ఒకనది వుంది. నైజాం కాలంలో దానిని గురించి survey చేయించారు. నీరు బాగుండలేదని చెప్పారు. పంటలు ఎక్కువ పండవన్నారు. అందువల్ల దానిని ఆపుజేయడం జరిగింది. ఆ దేశం యెంతో ముందుకు పోతున్న సమయంలో యింకా నీరు బాగుండలేదని చెప్పి, దానిని గురించి చర్య తీసుకొనక పోవడం చాలా తప్పు. కనీసం భావనపల్లి దగ్గర వున్నటువంటి ఇత్యానుకూడా బాగుచేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాను. చర్య తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకు తీసుకోలేదు. దేవరకొండ తాలూకాలో కరువు పనులు జరగడం లేదు. కరువు పనులు వెంటనే ప్రారంభించాలని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, ఈ డిమాండును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తమ ద్వారా తీసుకవస్తున్నాను. పెద్ద పెద్ద ప్రాజెక్టులు నాగార్జున సాగర్ మొదలైనవి. ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో నిర్మాణం చేస్తున్నారు. అందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. శ్రీకాకుళంలో కూడ పెద్ద ప్రాజెక్టు ఉన్నది—వంశధార ప్రాజెక్టు. దాని విషయంలో—నేను 15 సంవత్సరాల నుండి శాసన సభ్యునిగా ఉండి—ప్రతి బడ్జెటులోను చెబుతున్నాను. ఎప్పుడు ఆ లక్ష రూపాయలే వస్తున్నది. మరి అది ఏమిటో—ఆ వంశధార నది యొక్క వస్త్రితో, ఆ జిల్లాలో ఉన్న 26 లక్షల జనాభా యొక్క అదృష్టమో తెలియదు. ఈ సంవత్సరం బడ్జెటులో కూడ 1 లక్ష రూపాయలే ఉన్నవి. 11 లక్షలు రమారమి పేరకి చేరేటికి— వంశధార ప్రాజెక్టులో స్కీము— మొదలు పెట్టారు. అక్కడ కట్టిన ఇళ్లు పడి పోతున్నవి. అక్కడ ఉన్న ఆఫీసర్లు పేకాడు కుంటున్నారు. ఇప్పుడు యిచ్చిన లక్ష, యింకా పేక ఆడుకోమని యిచ్చారు. ఆ లక్ష కూడ తీసేసి— కావలిస్తే ఆ క్వార్టర్సు మేమే చూసుకుంటాము. పార్వతీపురం నుంచి వెళ్లి అక్కడే బస పెట్టు కుంటున్నాము. నా కోసం ప్రతి రోజూ 50 మంది వస్తుంటారు; వెళ్లి పడుకుంటారు— ఆ ఇళ్ళలో. కనుక ఆ లక్ష రూపాయలు తీసేస్తే మంచిదని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను- లేకపోతే, అది 14 కోట్ల స్కీము, అందులో ఒక భాగం 1 కోటి రూపాయలతో చేస్తే 50 వే.

ఎకరాలు రెండు పూరు, పంటలు పండుతుంది. దానికి సప్లిమెంటరీ బడ్జెటులో అయినా 50 లక్షలు యిచ్చి కనీసం నీరటి బేరేజు నిర్మాణానికైనా పూనుకొనవలెనని ప్రార్థిస్తున్నాను. లేకపోతే ఆ స్కీము రద్దు చేయండి. వెనక పూజ్యులు వెంకట కృష్ణయ్యగారు చెప్పారు—ఈ వంశధారకు 14 కోట్లు ఎందుకు ఒకసారి, 6 కోట్లు ఖర్చు చేస్తే గొట్టవద్ద బేరేజు అవుతుంది; 2 లక్షల ఎకరాలు సాగు అయి రెండు పంటలు పండుతాయి. రిజర్వాయిర్ మానేసి యిదిచేయ వచ్చును అన్నారు. మన ప్రియతమ నాయకులు సంజీవరెడ్డిగారికి ముందో, జె. వి. నరసింగరావులో కూడ చెప్పారు. వారు వప్పుకున్నారు. దానికి ఈ నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరములోనే 1 కోటి రూపాయలు మినహాయించి, ఆ బేరేజ నిర్మాణానికి పూనుకోవాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

పాతపట్నం తాలూకాలో మహేంద్రతనయ ఉన్నది; 50 లక్షలు ఖర్చు పెట్టితే 70 వేల ఎకరాల్ని మెట్ట భూమి టెక్కలి తాలూకాలో కలుస్తుంది. దానిని గురించి అయిదారు, సంవత్సరాలనుంచి represent చేస్తున్నాము. కాని ఇరిగేషన్ డిపార్టుమెంటులో మహేంద్రతనయ పేరేలేదు. దానిగురించి ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులం ఇద్దరం, ప్రసంగందరూచెబుతున్నారు. కాని అది ఈ లిస్టులో లేదు.

పాతపట్నం తాలూకాలో—ఒరిస్సా బార్డరు చెరువులు ఒరిస్సాలో ఉన్నవి, భూములు ఆంధ్రలో ఉన్నవి. వారూ మరమ్మతులు చేయరు, వీరూ చేయరు. ఉత్కళ ప్రభుత్వంతో సంప్రదించి మరమ్మతులు చేయిస్తే ఎకరానికి బస్తాలు నా ఏరియాలో పండుతుంది. ఈ విషయంలో దయచేసి ప్రయత్నం చేయాలని ప్రార్థిస్తున్నాను.

పాత పట్నం తాలూకాలో గొడ్డ, భరణికోట, గొప్పలి—లాతూరు రిజర్వాయర్ను గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లో చెప్పాము. మంత్రిగారు వ్రాస్తున్నారు—కాని దిగువన ఏమి అవుతున్నదో తెలియుటలేదు. గొప్పిలి వద్ద బక్కీమసాగరం టెక్కలి మహారాజావారు కట్టారు. రెండు దఫాలు వెళ్లి చూచాము. గొప్పిలి అంటే అరణ్యంలో ఉన్నది. ఇంతవరకు అది మరమ్మతు చేయించలేదు. అదే విధంగా చిన్న చిన్న గడ్డలు వున్నవి. గొట్టిపల్లి రిజర్వాయరు స్కీము కొరకు, ఒక మహానుభావుడు 37 సంవత్సరంనుండి ప్రయత్నం చేస్తున్నాడు. ఆ కాగితాలు దిగువ నుంచి ఎగువకు, ఎగువ నుంచి దిగువకు కదలుతున్నాయి. 21వ తేదీ పూజ్యులు మంత్రిగారికి మెమోరాండం యిచ్చాము. దాని మీదయినా అది చేయడమో చేయక పోవడమో తెల్పాలని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను. దిమ్మిడి జోల వేలమెట్ట రిజర్వాయరు స్కీముకు 1 లక్ష ఖర్చు పెట్టితే 40 వేల ఎకరాల్ని కలుస్తుంది. నేను చూచాను—ముగ్గురు మండల కాంగ్రెసు ప్రెసిడెంట్లు వ్రాశారు. ఆ కాగితం లేదు. పార్వతీపురం తాలూకాలో జంఝావతీ నదికి ఆనకట్టు కట్టించిన ఎడల 70, 80 వేల ఎకరాల సాగు అవుతుంది. ఈ లిస్టులో ఆ నది పేరు లేదు. లక్షల రూపాయలలో వట్టిగెడ్డ ప్రాజెక్టు చేస్తున్నారు. దానికి 30 గ్రామాల వారు ప్రతి రోజు పూజిస్తున్నారు. ఇలాంటివి చేస్తే ప్రజల మెప్పుగలు పొందుతారు. గుమ్మడు గెడ్డకూడ ఈ లిస్టులో లేదు; బొబ్బిలి తాలూకా దండిగాం బంటు వాల్వ స్కీము కూడ ఇందులో లేదు; అదే విధంగా సాలూరు తాలూకా మామిడిపల్లి రిజర్వాయిరు 20 లక్షలలో అవుతుంది, ఈ లిస్టులో లేదు. పోంపేట తాలూకాలో 15 వేల ఎకరాలు పొగయ్యే

బొందికారో స్కీము ఉన్నది. అక్కడ మా పార్టీ కూడ చాల మొర పెట్టుతున్నారు. ఉత్తరాలు వ్రాశాము. ఆ కాగితాలు లేవంటే ఎలాసెలవివ్వండి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఆ స్కీముల లిస్టు అచ్చు వేయించి యిచ్చిన పుస్తకం మావద్ద ఉన్నది.

శ్రీ పి. గున్నయ్య :—9-11-65 న ప్రియతమ నాయకునే కామరాజ మంత్రి వర్గంలోని సభ్యులందరికీ మా జిల్లా లాలూకు ప్లాను, మేపుతో సహా, నాఫోటోలో సహా యిచ్చాను.

Sri A. C. Subba Reddy:—The most important thing is not about schemes but about his photo, Sir. (Laughter).

శ్రీ పి. గున్నయ్య :—అది చీఫ్ఇంజనీరు మల్లారెడ్డిగారికి వారందరికీ యిచ్చినాము. అది ముట్టినట్లయినా చెప్పలేదు అధ్యక్షా. నేను సీనియర్ మెంబరును 15 ఏళ్ల నుంచి వస్తున్నాను. నీవు ప్రజాప్రతినిధివి కాంగ్రెసు మెంబరువి కూడ కాబట్టి ఈ పనులు చేయించమని ప్రజలు అడుగుతున్నారు. ఈ మెమోరాండంలోని అన్ని విషయాలు పరిశీలించి, 1 కోటి రూపాయలు మా జిల్లాకు యిచ్చి ఇరిగేషన్ జరిపించి అధికాహారోత్పత్తికి తోడ్పడాలని పూజ్యులు సుబ్బారెడ్డిగారికి హృదయ పూర్వకంగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు :—అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ నేను బలపరుస్తున్నాను. బడ్జెట్ ప్రసంగంలో గోదావరి బారేజి గురించిన ప్రస్తావన ఉంటుందని గోదావరి ప్రాంతంలో ఉన్న 40 లక్షల ప్రజానీకం ఆశించటం జరిగింది. అయితే ఆ ప్రస్తావన ఈ బడ్జెట్ ప్రసంగంలో లేకపోయినప్పటికీ—ముఖ్యమంత్రిగారిని, ఆర్థిక మంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రిగారిని నేను కలుసుకొన్న తర్వాత, సత్వరమే ఈ బారేజ్ నిర్మాణానికి పూనుకొనటానికి ప్రభుత్వము సిద్ధంగా ఉన్నదన్న విషయము మాకు అర్థమైనది. ఒక విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. భారత దేశానికి అన్నపూర్ణ అనబడే గోదావరి డెల్టా 12 లక్షల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. అధికాహారోత్పత్తికి అందెవేసిన విధంగా—ఎంలో నిపుణులైన రైతాంగం అక్కడ చేస్తున్న కృషి ఎంతగానో ఈనాడు దేశానికి ఉపయోగపడుతున్నది. ఆ గోదావరి ఆనకట్ట నిర్మాణము కాటన్ మహాశయునిచే 110 సంవత్సరాల క్రితం జరిగింది. దానివల్ల గోదావరి డెల్టా ప్రాంతమంతా కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినప్పటికీ, ఇంకా ఒక లక్ష ఎకరాలు సాగులోకి రావటానికి సరైన ప్రాంతానికి నీరు అందించలేని పరిస్థితి ఉంది. గోదావరిలో నీరు ఉన్నప్పటికీ, ఆ రోజున ఏర్పాటు చేసినటువంటి హెడ్ స్లూసెస్, ఆ డిస్ట్రిబ్యూటరీస్, ఎక్కువ నీరు డ్రా చేయలేని స్థితిలో ఉన్నాము. కాబట్టి మిగతా లక్ష ఎకరాలు సాగులోకి తీసుకు రాలేకపోయిన పరిస్థితి ఈనాడు ఉంది. ఎప్పుడో కొత్త ప్రాజెక్టు కట్టి నీరు ఇచ్చి అధికాహారోత్పత్తికి తోడ్పడటంకంటె, ఇప్పుడున్న ఎగ్జిస్టింగ్ డెల్టాలో సాగుకు సరైన, నీరులేక సాగుకాక మిగిలిపోయిన ఆయకట్టుకు సత్వరము కావలసిన నీరు సప్లయి చేయటానికి ఇప్పుడు ఉన్నటువంటి హెడ్ స్లూసెస్ వెడల్పు చేయవలసి ఉంటుంది. ఇప్పుడు ఉన్నటువంటి హెడ్ స్లూసెస్ వెడల్పుచేస్తే, ఈ కాలువలుకూడ రిమోడల్ చేస్తే ఇంకో లక్ష ఎకరాలు సాగులోకి తేవటానికి అవకాశాలు ఉన్నవి.

ఈనాడు అక్కడి రైతుల ఆందోళన ఎక్కువగా ఉంది. రెండుమూడు సంవత్సరాల క్రిందట ఈ ధవళేశ్వరం ఆనకట్ట దగ్గర రెండు ఆనకట్ట డేమేజి అయినది ఇంజనీర్స్ పరిశీలించటం జరిగింది. స్వల్పమే రిపేర్ చేయటానికి ప్రభుత్వం పూనుకొంది 40,50 లక్షల ఎరన్ పైల్స్ ఇవ్వాళ క్రిందవుంచి నేడు ప్రమాదపరిస్థితిలో ఉన్న ఆ ఆనకట్టను కొంచెం ఐదుఏళ్లలో లేపటానికి ఆ ప్రమాదం తగ్గించటానికి కృషిచేస్తున్నారు. ఒక విషయం మనం లక్ష్యం చేసుకోవాలి. 12 లక్షల ఎకరాలకు ఉపయోగపడే ఆనకట్ట ఇది. దీనికి ఏవిధమైన ప్రమాదం వచ్చినట్లైతే దేశంలోని ప్రజలయొక్క ఆహార పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఆలోచించాలి. కొన్ని లక్షల టన్నుల ఆహార పదార్థాలు పండే ఆ డెల్టా ప్రాంత పరిస్థితి అంతా ఈ ఆనకట్ట మీద ఆధారపడి ఉంది. అక్కడి రైతాంగం దాని యొక్క బాధ్యత గుర్తించినవారు. కోర్కెలను వెల్లించి ఉన్న బాధ్యతలను గుర్తించిన రైతాంగం, ప్రజలు ఆందోళన ఉన్నారు. ఆ రెండు జిల్లాల శాసన సభ్యుల, రైతుల సమావేశము జరపటం జరిగింది. ఒక సమావేశాన్ని నేను కన్వీన్ చేయగా, సుబ్బారెడ్డిగారు ప్రిసైడ్ చేశారు. వారు వాగ్దానం చేయటం జరిగింది. అక్కడి రైతాంగం ముందుకు వచ్చి, ఆరుకోట్ల రూపాయలు తాము ఉచితంగా ఇస్తామని, ప్రభుత్వం ఈ ఆనకట్ట పూర్ నిర్మాణమువేసి, బారేజి నిర్మాణము చేయవలెనని, దీనికి శ్రద్ధత చేకూర్చవలసినదని వారు కోరుతున్న కోరిక ఎంత బాధ్యతాయుతమైన కోరికో మనం గుర్తించాలి. ఆ విధంగా సాహసంగా రైతాంగం ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే దానిని చేపట్టి బారేజ్ నిర్మించే విషయంలో కొంత ఆలస్యం జరగటం ఆశ్చర్యంగా కనబడుతున్నది.

ఈనాడు నాలుగవ పంచవర్ష ప్రణాళికలో బారేజ్ లేకపోయినా, ప్లాను తయారుకుండి అయినా దానికి కొంత రిపేర్స్ తెచ్చుకొని మనం చేద్దామనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నట్లు ఉన్నది. ప్లాన పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఈనాడు రైతాంగం ఇస్తున్న సహకారం తీసుకొని, మొత్తం బారేజి అయినా కాకపోయినా, ముందు ఈర్యాలి ఆనకట్టక లంకనా, వెంటనే బారేజి నిర్మాణం చేసే అక్కడి డెల్టా ఏరియాను రక్షించటానికి అవకాశం ఉంటుంది దానిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ఇవాళ మిత్రా కమిటీ రిపోర్టు మనముందు ఉంది. ఈరోజు టేబుల్‌మీద పెట్టారు. ఇది కేవలం రైతులయొక్క ఆందోళనేకాదు. ఎంతో బాధ్యతగల ఇంజనీరింగ్ నిపుణులు సత్వరమే ఈ బారేజి నిర్మాణం జరిగి తీరాలి, ఇప్పుడు ఆనకట్ట పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని తమ అభిప్రాయం వెల్లడి చేయటం జరిగింది. మిత్రా కమిటీ రిపోర్టులో నెససిటీ ఆఫ్ న్యూస్ట్రక్చర్ అని వారు ఒక చిన్న విషయం చెప్పారు—

"The necessity for a new structure is indicated in our first report. The existing anicuts at Dowlaishwaram which were constructed 110 years ago cannot be depended upon for giving a suitable supply of water for irrigation to the millions of acres of land under its command. The remedial measures suggested could only minimise the risk of damage to the structure during the next few years. Therefore it is imperative that a new structure across Godavari should be constructed as soon as possible."

మిత్రా కమిటీ రిపోర్టులో ఈ రకంగా ఎంతో [illegible] గురించి [illegible] తీసుకున్నప్పి, ఈ [illegible] చేయటానికి [illegible]

శ్రీ కె. [illegible] ([illegible]) — అధ్యక్షా, [illegible] తర్వాత, ప్రభుత్వం [illegible] ఇవ్వాలని వారు కోరుతున్నారు. దానికి—ఇది [illegible] గనుక, ఇది ఇవ్వటానికి వీలులేదని, [illegible] అని అక్కడి ఇంజనీరింగ్ స్టాఫ్ చెప్పటం, దానిమీద రైతాంగం [illegible] చేయటం జరిగింది. కాబట్టి అక్కడి రైతుల అభ్యర్థనను [illegible] కోరుతున్నాను. నేలకొండపల్లి తాలూకాలో [illegible] రంగాపురం [illegible] ఉంది. ఇది ఒకప్పుడు పెద్దేటి చెరువు. దాని క్రింద ఒక గవర్నమెంట్ [illegible] తప్పుతున్నది. దానికి ఇన్వెస్టిగేట్ చేసి, 3 లక్షల 40 వేల రు. ఎస్టిమేట్ చేసి శాంక్షన్ చేసే సరికి [illegible]—బోర్డు ఆఫ్ రెవిన్యూకు [illegible] పంపించినారు. వాస్తవంగా [illegible], అక్కడ 900 ఎకరాలు ఉన్నట్లుగా లెక్క చూపించి, 900 ఎకరాలకు 3 లక్షల 40 వేలు ఖర్చుపెట్టటం సరి అయిన పద్ధతి కాదని చెప్పి, మళ్లీ దానిని రీ ఇన్వెస్టిగేట్ చేయటానికి తిరిగి పంపించినట్లు తెలుస్తున్నది. యదార్థంగా దాని క్రింద మూడువేల ఎకరాల పైన ఉంది. కాబట్టి తిరిగి ఇన్వెస్టిగేట్ చేయించి ఆ పని ప్రారంభించవలసినదిగా నేను కోరుతున్నాను.

వరదల నివారణకు కొన్ని స్కీములు కొన్ని జిల్లాలలో చేపట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు. అసలు వరద ఎక్కడనుండి వస్తుందో అక్కడ ఆ కొండవాగులను అడ్డువేస్తే, వరద రాకుండాపోయి అక్కడ కొత్త భూములు సాగులోకి రావటానికి అవకాశం ఉంటుంది ఏ ప్రాంతమునుండి వరద వస్తుందో, అక్కడ చిన్నచిన్న అనకట్టలు కడితే, అసలు వరద అంటూ రాకుండా దానిని కంట్రోలుచేసి, కొంత అదనపు భూమి సాగులోనికి తేవటానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా మళ్లీ తిరిగి ఆలోచించి చేయాలని కోరుతున్నాను.

పోలవరం తాలూకాలోనే పైపామిడిద్గర జలిమేరు ఒక కాలవ ఉన్నది. జల్లేరు, బైమేరు, బూరుగు, కొవ్వూరు, ఇటువంటి కాలవలు చాల ఉన్నాయి. ఆ కాలువన్నిటికీ agency ప్రాంతంలో చిన్నచిన్న ఆనకట్టలు కడితే ముంపు ప్రాంతము కాపాడబడడమే కాకుండా క్రొత్త భూమి సాగులోకి వస్తుంది. ఒకేటిపాడు జలిమేరు దగ్గర reservoir కడితే దాదాపు 20 వేల ఎకరం సాగులోకి వస్తుంది. దానివల్ల చాలమంది, 10, 15 వేల మంది గిరిజనులకు ఉపాధులు కల్పించినవారు అవుతారు. అందుచేత దానిని వెంటనే ప్రారంభించాలని, ఈ 4 వ ప్రణాళికలోనే జల్లేరు reservoir scheme ను include చేయించవలసిందని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నారాయణరెడ్డి :—అధ్యక్షా, ఈ Demand ను నేను బలపరుస్తున్నాను. ఇక్కడ అనుకొన్నంత progress ఈ irrigation లో కనబడడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ డిపార్టుమెంటుకు P.W.D. కి సరిపోవడంలేదు. ఇంజనీర్లు కష్టపడి ఏదైన స్కీములు తయారు చేసినా, Revenue Department, Financial Statement తయారుచేయవలసివస్తుంది. అక్కడికి వచ్చేటప్పటికి ఏదో ఒకటి అడ్డు పెట్టి return రావడం లేదని వ్రాయడం జరుగుతుంది. కనుక ఇంజనీర్లు కష్టపడి చేసిన పనిని రెవెన్యూ డిపార్టుమెంటు దెబ్బలో తీసివేసే దానికి అవకాశం ఉన్నది. ఈ ఆటంకం తొలగిస్తేగాని ఈ స్కీము తొందరగా అయ్యేదానికి అవకాశం ఉండదు. కాబట్టి రెవెన్యూ డిపార్టుమెంటు వారికి ఎలాంటి సంబంధం లేకుండా చేయవలెనని నేను కోరుతున్నాను. ఈ స్కీములు 3 లక్షల పైన అయితే రెవెన్యూ బోర్డుకు పోవాలని చెపుతున్నారు. Revenue Board కు పోవడం అనవసరం. మొత్తం రెవెన్యూ బోర్డుకు పోకుండా Irrigation Department చేసే దానికి ఏర్పాటుచేయవలెనని మనవి చేస్తున్నాను. Lift irrigation schemes మూడు మైళ్లకు అవతల ఉంటే విద్యుచ్ఛక్తి యివ్వవద్దని కొన్ని rules చేసినారు. అది చాల అన్యాయం. రాజంపేట తాలూకాలో మూడు మైళ్లకు లోపల ఉన్నటువంటి తాటిమారు పురంలో ఆ స్కీము కూడ pending లోనే ఉన్నది. ఇంకా sanction కాలేదు. Remuneration వచ్చినప్పుడు అన్ని సాంకేతిక అనుబంధాలు ఉన్నప్పుడు చేసే దానికి ఎలాంటి ఆటంకం లేకుండా మూడు మైళ్లు అనే limit తీసివేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా 1.5 return రావాలని చెపుతున్నారు. ఇది చాల పెద్ద ఆటంకం. ఇంజనీర్లు స్కీములు వేస్తే కొన్నిటికి 1.5 return వస్తాయి. కొన్నిటికి రావు. మా బద్వేలు తాలూకాలో లోయర్ నగిలేరు ప్రాజెక్టు మొదట 1.5 return రాలేదు. కాని స్కీము తయారై అంతా తయారైన తరువాత 9% వచ్చినది. మొదట 1.5% కూడ రాలేదు. అనుకొన్న ప్రకారం మూడు వేల ఎకరాలకు మాత్రమే స్కీము తయారు చేసినారు. గాని యిప్పుడు దాదాపు 8 వేల ఎకరాలకు పారుతుంది. ఇంకా surplus water ఉన్నది. 10,000 ఎకరాలకు కూడ పారేదానికి అవకాశం ఉన్నది. కాని ఎకరానికి 200 రూపాయల వంతున betterment వేసినారు. మొదట అనుకొన్న మూడువేల ఎకరాల పోను మిగతా extra 5 వేల ఎకరాలకు కూడ 200 రూపాయల వంతున betterment collect చేస్తున్నారు. ఇది చాల అన్యాయం. ఇప్పటికే ప్రభుత్వానికి ఎక్కువ లాభం వచ్చినది. ఆ స్కీము వల్ల ప్రభుత్వానికి కామధేనువువలె డబ్బు వస్తున్నది. మెట్టలు కూడా ఎక్కువగా నీళ్లు పారి మంచి పంటలు పండుతున్నాయి. కాబట్టి యింతవరకు వసూలు

అయినా betterment తో సరిపెట్టుకొని మిగతా betterment ను రద్దు చేయవలెనని నేను కోరుతున్నాను. జిల్లా పరిషత్‌లకు 25 ఎకరాల వరకు irrigation schemes యిచ్చినారు. ఇది చాల అన్యాయం. 26 ఎకరాలు అయితే యిది పనికిరాదు. వారి jurisdiction కు సంబంధించినది కాదు అని special investigation P.W.D. వారికి యిచ్చినారు. ఆ limit 100 ఎకరాల వరకు పెట్టవలెనని కోరుతున్నాను. Special repairs ఎకరానికి రు. 350 కంటె ఎక్కువ ఖర్చు పెట్టకూడదని ఒక limit పెట్టినారు. రు. 350 కంటె ఎక్కువ ఖర్చు అయితే ఆ స్కీము drop చేస్తున్నారు. లేకపోతే ప్రజలనుండి శ్రమదానం పెట్టుకోవలసిందని కోరుచున్నారు. రు. 350 లోనే limit ఉంచేసి ఎంత ఖర్చు అయితే అంత ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాలు సాగులోకి వస్తే అన్ని ఎకరాలు సాగులోకి తీసుకోవలెనని నేను కోరుతున్నాను. లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు యిప్పుడు ఏమీ కాలవ మాత్రమే ఉన్నది. అది 8 వేల ఎకరాలకు పారుతున్నది. Surplus water కూడ record కూడ తెచ్చినారు. దానికి మరొకాలువ proposal పెట్టినాము. దానిని యింతవరకు ఏమీ అనుకోలేము. ఇరువు పని 40 వేలు ఖర్చు చేసి కాలవ త్రవ్వినారు. దానిని అంతటితో వదలి పెట్టినారు. ఇప్పుడైనా ప్రభుత్వం వెంటనే ఆ పనిని చేపట్టి, 40 వేలు ఖర్చు పెట్టినది వృథా పోకుండా, దానిని సగిలేరు ప్రాజెక్టుకు కలిపి ఎడల, సగిలేటికి పడమటి ప్రాంతం క్షామంలో ఎల్లప్పుడూ ఉండి సమతూ ఉన్నది; క్షామం నుంచి ప్రజలు బాగు పడతారని నేను కోరుతున్నాను. మా తాలూకాలో ఉపమాను ప్రాజెక్టు అని చాలరోజుల నుంచి pending లో ఉన్నది. Investigation లో ఉన్నదని నిన్న చెప్పారు. అది కూడ తొందరగా పూర్తి చేయాలి. కంచెర్ల చెరువుకు technical sanction అయిపోయింది. Collector reports వచ్చినాయి. కాని administrative sanction లేదు. అది కూడ త్వరగా పూర్తి చేసిన యెడల మా తాలూకాలో కొంతవరకు క్షామం నుంచి బైటపడాలని నేను మనవి చేస్తున్నాను. ఎగువ సగిలేరు ప్రాజెక్టు నుండి పోరుమామిళ్ల చెరువుకు మధ్యలో 9 చెరువులు ఉన్నాయి. అక్కడ నుంచి కాలవ ఎన్నో సంవత్సరాలకు తీసినారు గాని అన్ని చెరువులకు నీరు supply చేయలేక పోతున్నది. ఎందువల్లనంటె అది చాల పూడిపోయి ఉన్నది. ఈ సంవత్సరం నీరు చాల తక్కువ వచ్చి, ఆ చెరువుల మధ్యలో అక్కడక్కడ కట్టలు అడ్డం వేసినందువల్ల కొన్ని కొట్లాటలు ఖూనీలు కూడ జరిగే దానికి ప్రయత్నం చేసుకున్నారు. ఏప్రిల్ నుంచి నీళ్లు ఎండిపోతాయి కాబట్టి ఈ సంవత్సరం special repairs క్రింద ఆ పని తీసుకొని లోతు చేసి ఆ పూడికను అంతా తీసివేసిన ఎడల పోరుమామిళ్ల చెరువుకు తదితర 9 చెరువులకు నీరు కావలసినంత supply చేయగలదు. మంత్రిగారు ఇంతకుముందు conference జరిపినప్పుడు మేము ఈ విషయం చెప్పినాము. వరేమి కూడ వారు చెప్పినారు. Next year కు postpone చేయకుండా, యిప్పుడు నీళ్లు ఎండిపోతున్నాయి. కాబట్టి యిప్పుడైతే పని చేసే దానికి అవకాశం ఉంటుంది. వెంటనే చేపట్టవలెనని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సోమశిల ప్రాజెక్టువల్ల సిద్ధవటం తాలూకా అంతా మునిగి పోయేదానికి అవకాశం ఉన్నది. అక్కడ నీళ్లందరిని నీళ్లల్లో ముంచివేసి నెల్లూరు జిల్లాలో వాళ్ళు బ్రతకడం చాల అన్యాయం. ఆ ప్రాజెక్టును మొదలు పెట్టవద్దు అని నేను కోరుతున్నాను. Investigation office (E) అనంతపురంలో ఉన్నది. P.W.D. S.E. office గుంటూరులో ఉన్నది. ఆ ఆఫీసు ఒక చోట ఈ ఆఫీసు ఒకచోట ఉన్నందువల్ల మాకు

జరుగుట చాల అవశ్యంగా ఉన్నది. అన్ని ఆఫీసులు, Executive Engineer office, Superintending Engineer office రెండు కలిపి కర్నూలులో పెడితే అందరికీ అవకాశం ఉంటుందని, ఆ ఆఫీసును త్వరలోనే shift చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఏ ప్రాజెక్టు కట్టినా కొంతమంది మునగాలి. కొంతమంది తేలుతారు.

శ్రీ పి. నారాయణరెడ్డి :—వాళ్ళకు ఏమైనా compensation యిస్తున్నాము అని ప్రకటిస్తున్నారా? అదీ లేదు. అది ఉంటె చెప్పండి. నరిపోయేటటువంటి స్థలాలు, యిండ్లు కట్టించి యిచ్చేటట్లయితే మేము సిద్ధంగా ఉంటాము. నీగా మీదకు ఏమి అలజడి లేకుండా సిద్ధపటం వాళ్లకు నచ్చ చెప్తాము. చెప్పండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Compensation లేకుండా ఇంతవరకు ఈ ప్రభుత్వం తీసుకో లేదు. ఇంక రాబోయే ప్రభుత్వాలు చేస్తే చేయవలసిందే.

శ్రీ పి. నారాయణరెడ్డి :–Lift irrigation schemes పెన్నా నదిపైన కడప జిల్లాలో ఎక్కడా sanction చేయలేదు. ఎందుకో అర్థం కాలేదు. నెల్లూరు జిల్లాకు నీళ్ళు తక్కువ వస్తాయని? పెన్నా నదిపైన యిప్పటికైనా కొన్ని lift irrigation schemes sanction చేయవలసిన విషయం ప్రభుత్వం గుర్తిస్తారని ఆశిస్తూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామయ్య చౌదరి (నందిగామ):—అధ్యక్షా, ఈ నీటి పారుదల శాఖ ఆంధ్ర రాష్ట్రంలో చాల ముఖ్యమైనది. ఈ శాఖలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశానికి అంత ముఖ్యమైనదని చెప్పక తప్పదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టును నెల్లూరు జిల్లాకు కూడ పారుదల అయ్యేటటువంటి పద్ధతిలో estimations, plans తయారు చేయడం జరిగింది. కాని ఈ రోజు మనం local గా వినబోయేటప్పుడు—ఇది ఒక గుంటూరు జిల్లాకే పరిమితం అవుతుంది. నెల్లూరు జిల్లాకు లేదు అని నెల్లూరు జిల్లా ప్రజలలో చాల అపోహమైన వార్తలు బైలుదేరుతున్నాయి. ముఖ్యంగా గుంటూరు జిల్లాకు తప్ప నెల్లూరు జిల్లాకు రాదు అనేది కొన్ని కారణాలవల్ల ఒబజావు అవుతున్నది అనుకుంటున్నాము. మొట్ట మొదట కాలవ plan గాని estimation గాని రెండవ phase వస్తుందని నెల్లూరు జిల్లాకు కూడ వస్తుందనే ఉద్దేశ్యంతో తయారు చేయబడిన స్కీములు. ఈ రోజున కాలవ వెడల్పు తగ్గించడం, aqueducts తగ్గించి కట్టడం ఇవన్నీ చూసినప్పుడు నెల్లూరు జిల్లా వాసులు నెల్లూరు జిల్లాకు రాదు అనే ఆందోళనతో ఉన్నారు. కాలవ తగ్గించినప్పుడు aqueducts తగ్గించినప్పుడు రాదు అనే మేము నమ్ముతున్నాము. ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రిగారు ఏమి సమాధానం చెప్తారు? వారు వస్తుందనే ఉద్దేశ్యంతో ఉంటే చాల సంతోషదాయకమైన విషయం. రెండవ దశ అయినా నెల్లూరు జిల్లాకు లేనప్పుడు నెల్లూరు జిల్లాలో మెట్ట తాలూకాలు శాశ్వత కరువుతో ఉండడం తప్ప వారికి విముక్తి లేదని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రిగారు సంపూర్ణమైన సహకారంతో, విశాలమైన హృదయంతో రెండవ ఫేజు నెల్లూరు జిల్లాకు ఉంటుందని చెప్పి సహాయం చేస్తారని దీనికి దోహదం కలుగ జేస్తారని, వారిపై నెల్లూరు జిల్లా వాసులకు ఉన్న అపోహ పోగొట్టు కుంటారని మేము ఆశిస్తున్నాము.

మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి కూడా ఈ సమయంలో రెండు మాటలు చెప్పదలచు కున్నాను. 50,60 లక్షల రూపాయలతో పూర్తి అయ్యే స్కీమ్సు అనేకం వున్నాయి. వీటివలన ఎంతో ఫలితం చేకూరడానికి అవకాశమున్నది. ముందు బెటర్‌మెంటు కడితే తీసుకుంటా మంటారు. పేద ప్రాంతాలలో ప్రజలు ముందుగా బెటర్‌మెంటు కట్టే పరిస్థితిలో ఎలా వుంటారు. వాటిని పూర్తి గనుక చేసినట్లయితే వారు తప్పకుండా ఆ తరువాత కడతారు. కనుక, ఆ ప్రాంతాలలో దీనిని మినహాయించి పూర్తి చేయ వలసినదిగా నేను కోరుతున్నాను.

తర్వాత, తరతరాలనుండి ఈ రైతులు ఏటి మొత్తంలో మోట తోలుకుంటున్నారు. ఈనాడు ఇంజన్సు తెచ్చుకుంటే, అందుకు పర్మిషన్ తీసుకోవాలి అంటున్నారు. ఇది సరియైనది కాదు. తరతరాల నుండి చేసుకుంటున్న వారిని ఈనాడు ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకోమనడం న్యాయంకాదు. అందువలన ఆ పద్ధతి లేకుండా చేయమని కోరుతున్నాను.

మరొక విషయం. ఉదయగిరి తాలూకాకు సంబంధించి గుండిపాలెం ప్రాజెక్టు వుంది. ఇది మీడియంసైజు ప్రాజెక్టు. దాదాపు 70,80 లక్షలతో పూర్తి అయ్యే ప్రాజెక్టు. పదమూడువేల ఎకరాలకు–20 గ్రామాలకు–సప్లై చేస్తుంది. శ్రీకృష్ణదేవరాయలు కాలంనాడు నిర్మించిన చెరువు. వరద ఎక్కువగా వచ్చినప్పుడు తెగిపోయింది. దాదాపుగా 70,80 సంవత్సరాలనుండి అక్కడి ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికి, దీనిని మీడియం సైజు ప్రాజెక్టుగా తీసుకోవడానికి వీలులేదంటున్నారు ప్రభుత్వంవారు. 70,80 చిన్న క్రిందికి స్కీము ఇది. వెనుకబడిన ప్రాంతం. ఉదయగిరి తాలూకాలో ఈ ప్రాజెక్టు తప్ప ఇంకొకటిలేదు. కనీసం నాలుగవ ప్రణాళికలోనైనా దీని టేకప్‌చేసి పూర్తి చేస్తారని నేను ఆశిస్తున్నాను.

ఉదయగిరి తాలూకాలో ఇంకా కొన్ని చిన్న చిన్న నీటి వనరులున్నాయి. ఇవి ఇదివరకు ఎస్టిమేట్సు వేసిన తర్వాత, ఇప్పుడు తిరిగి వేయబోతే ధరలు పెరుగుతూ వున్నందువలన ఆ ఎస్టిమేట్సుకూడా పెరగడం, పర్సంటేజి ఆఫ్ రిటర్న్ తక్కువ వస్తుందనే కారణంవల్ల వాటిని టేకప్ చేయకపోవడం జరుగుతున్నది. ప్రభుత్వం ఆ ప్రాంతంయొక్క వెనుకబడిన తనాన్ని, ఇతర విషయాలను దృష్టిలోకి తీసుకుని అక్కడ పర్సంటేజి ఆఫ్ ఇంటరెస్టు, రిటర్న్ ఇటువంటివి చూడకుండా తగ్గ శ్రద్ధ వహించి వాటిని చేస్తారని, ఆ ప్రాంతాన్ని తద్వారా సస్యశ్యామలం చేస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పి.వి. కృష్ణారెడ్డి (నందికొట్కూర్):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను సమర్థించలేక పోతున్నాను. ఒకవక్కన కేంద్రదర్శిప ప్రభుత్వాలలో పెట్టుబడి అధికోత్పత్తి సాధించాలి, అధికోత్పత్తి సాధించాలి అని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారు, అందుకు అనుగుణంగా మాత్రం ప్రణాళికను, విధానాలను రూపొందించడం జరగడం లేదని తెలు తున్నాను. రాజకీయ దోరణిలోనే అన్ని విషయాలు ఆలోచిస్తున్నారు తప్ప వ్యవసాయోత్పత్తికి [illegible] మైన ప్రాజెక్టుల నిర్మాణానికిమాత్రం ప్రయత్నించడంలేదు. [illegible] మంత్రిగారు, బడ్జెటులో కేటాయించకపోయినప్పటికి, [illegible] టేకప్ చేయడానికి సంసిద్ధంగా వున్నామని చెప్పారు. [illegible] నా [illegible]

రాజస్వామి ప్రాజెక్టు అనే ఇర్రిగేషన్ ప్రాజెక్టు వున్నది. 52 జనరల్ ఎన్నికలకు ముందు దానికి శంకుస్థాపన చేయబడింది. అదే సంవత్సరం కొంత టోకెన్ గ్రాంటు ఇవ్వబడింది. 63–64 లో 50 వేలు కేటాయించి, ఇన్వెస్టిగేషన్ జరుపబడింది. 65–66 లో –

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—బాహుదా సెకెండ్ ప్లాన్ స్కీము. వరదరాజస్వామి థర్డు ప్లాన్ స్కీము.

శ్రీ పి. వి. కృష్ణారెడ్డి :—65–66 లో, యాంటిసిపేటెడ్ థర్డుప్లాన్ ఔట్‌లె లో నాలుగు లక్షల రూపాయిలు కేటాయించడం జరిగింది. నంద్యాలలో ఒక స్పెషల్ డివిజన్ మైనర్ ఇర్రిగేషన్ నిమిత్తం ఏర్పాటు చేశారు. దాని పనులు కూడా అయిపోవచ్చాయి. అప్పుడు నేను ఈ ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ దాని పనిని వీరికి గనుక అంటగట్టినట్లయితే త్వరగా జరుగుతుందని, ఆ విధమైన చర్యలు తీసుకోవలసినదని ఇరిగేషన్ మంత్రిగారికి ఒక మెమోరాండం కూడా సమర్పించడం జరిగింది. దానికి చీఫ్ ఇంజనీర్ మల్లారెడ్డిగారు సమాధానం పంపించారు. ఏదేమంటే— ఇది 64 వ సంవత్సరంలో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారిచేత ఆమోదించబడింది; అయితే దీనికి టెక్నికల్ శాంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కావలసి వుంటుంది; ఆ విషయం నాలుగవ ప్రణాళికలో ఆలోచించడం జరుగుతుందని చెప్పారు. కేంద్రమంత్రి కె.యల్. రావుగారు దానికి ఈ విధంగా రిప్లయి ఇచ్చారు.

(Letter, dated 18—10—1963):

"Please refer to your letter of the 11th September, 1965 in which you had urged for early clearance of the Varadarajaswamigudi project. The State Government proposed to take up the Varadarajaswamigudi project in the Fourth Plan and will come for examination when Fourth Plan projects are taken up.

With kind regards.

Yours sincerely,
(Sd.) K. L. RAO."

మా తాలూకాలో ఇది ముఖ్యమైన ప్రాజెక్టు. మా పాతకోట ఫిర్కాలో సుమారు 30 గ్రామాలున్నాయి. ఇవి శ్రీశైలం ప్రాజెక్టుక్రింద మునిగిపోతున్నవి. అక్కడ లాండ్ రెవిన్యూ ఆరు లక్షలు ఇస్తున్నారు. కర్నూలు జిల్లాకు ధవాగారంగా పేరు పొందినది. అక్కడ మునిగిపోయే ప్రజలకు కూడా దీనివలన రిహాబిలిటేషన్ పనికికూడుతుంది. అలాగే, మా తాలూకాలో కె.సి. కెనాల్, స్లూయిస్ నెం. 6, మైల్ 57 లో రావుల చెరువు అని వున్నది. దాని క్రింద 110 ఎకరాల ఆయకట్టు ఏర్పరచారు. అయితే, ఈ స్లూయిస్‌లో చెత్త చెదారం వుండబట్టి అక్కడ ప్రజలు మెట్టపైర్లు వేస్తున్నారు.

దానిని రిపేరు చేయించడానికి నేను కలెక్టరుగారికి చెప్పాను. ఎస్టిమేట్సు తయారు చేశారు. కాని ఇంతవరకు దాని కార్యక్రమం జరగలేదు. అందువల్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఈ చెరువు క్రింద వుండే ఆయకట్టుకు నీటి సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి:—అధ్యక్షా, మొన్న పోర్టుపోలియోల ఎలాట్‌మెంటులో పి.డబ్ల్యు. డి, పోర్టు పోలియో అందులో రోడ్స్, బిల్డింగ్స్‌కు వేరే మంత్రిని వేశారు, ఇరిగేషను వేరు చేశారు. ఎలక్ట్రిసిటీ వేరు చేశారు. ముగ్గురు వేరువేరు మంత్రులు కాని సెక్రటరీ ఒక్కరే వున్నారు. ఇది పరిపాలనా సౌలభ్యం కోసం మాత్రం చేసినట్లు గోచరం కావడంలేదు. ఈ మూడు శాఖలు ఒకే మంత్రి క్రింద వుంటే సమన్వయం, కో ఆపరేషను బాగా వుంటుంది. ఆ ఒక్క సెక్రటరీని రోడ్ బిల్డింగ్స్ మంత్రిగారు ఒకసారి, ఇరిగేషను మంత్రిగారు ఒకసారి, ఎలక్ట్రిసిటీ మంత్రిగారు ఒకసారి పిలుస్తారు. ఆవిధంగా వారికి డిస్టర్బెన్స్ ఎక్కువ అవుతోంది. ఇదివరకే అనేక మీటింగ్సుతో సెక్రటరీలు బాధపడుతున్నారు. ముగ్గురు మంత్రులకు ఒక సెక్రటరీ అయితే చాల కష్టమయ్యే ప్రమాదం వుంది. కనుక ప్రభుత్వం పునరాలోచించాలి. క్రాష్ ప్రోగ్రాం క్రింద సెంట్రలు గవర్నమెంటునుండి 179 స్కీములు వచ్చాయి. అవి మన ప్రభుత్వంనుంచి రికమెండు చేసి పంపించాలి. వాటిలో చాల స్కీములు చాల ఫీజిబుల్, రెమ్యూనరేటివ్ స్కీములు వున్నాగాని సెంట్రల్ గవర్నమెంటు అప్రూవ్ చేయలేదు. మెన్ ప్రతి సైట్స్ ఎలక్ట్రిసిటీ లేదని, ఎలక్ట్రిసిటీ శాఖ కూడ ఇరిగేషను మంత్రితో వుంటే వారు ఇమ్మీడియేట్‌గా ఆర్డరు వేసేవారు, ఆ ప్రదేశాలకు వెంటనే ఎలక్ట్రిసిటీ తరలించండి అని ఇక్కడ కో ఆర్డినేషను లేక పోవడంవల్ల మన స్టేటుకు సెంట్రలు గవర్నమెంటు నుంచి వచ్చే గ్రాంట్సు తక్కువ అవుతున్నాయి. ఉత్పత్తి కార్యక్రమాలలో వేసుకున్నవి చెడిపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయమై విచారణ చేయాలి. మన స్టేటుకు ప్రతి సంవత్సరం వరదలు వచ్చేవి. కాని దైవ వశాత్తు లేక దురదృష్ట వశాత్తు ఈ సంవత్సరం మాత్రం వరదలు రాలేదు. మన ప్రభుత్వానికి మరుపు అనేది ఒక దివ్య ఔషధంగా వుంది. వరదలు వచ్చినప్పుడు కష్టపడి ఎయిరోప్లేన్స్‌లో మీదకు వెళ్లి ఎంత బీభత్సం జరిగిందో చూచి చాల బాధపడతారు. అప్పుడు కన్నీళ్లు కారుస్తారు. వరదలు—వర్షాలు తగ్గిపోవడంతోనే ప్రభుత్వాన్ని మరుపు ఆవరిస్తుంది. ఇక ఆ విషయమై ధ్యాసేవుండదు. కొన్ని కేటాయింపులు మాత్రం ఇక్కడ వున్నాయి కాని పని మాత్రం జరిగినట్లులేదు. మొన్న ఒక కమిటీతో ఏలూరు వెళ్లినప్పుడు చూచాను. తమ్మిలేరు వరదలు ఏలూరు టౌనులోకి రాకుండా కట్టారు. అది నాకు తృప్తిగా కనుపించలేదు. అది కేవలం కాంపౌండు వాల్ కట్టినట్లు కనుపించింది తప్ప వరదలు ఆపడానికి ఉద్దేశించబడినట్లు కనబడలేదు. దానికి ఏవిధంగా ఎస్టిమేట్సు వేశారో, ఏవిధంగా శాంక్షను ఇచ్చారో తెలియదు. అక్కడ అంతకంటే పెద్ద కట్ట కట్టడానికి వీలులేక పోయిందా? నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ఎన్నో విధాల అర్గుమెంట్సు పదేపదే ఈ వేదికమీద, వెలుపల కూడ జరిగాయి. ఇది ఆల్ ఇండియా ప్రాముఖ్యత గల ప్రాజెక్టు. కేవలం ఒక్క ఆంధ్ర ప్రదేశం కోసమే ఉద్దేశించినది కాదు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు లేక కూడ మనం ఫుడ్‌గ్రేయిన్సులో సర్‌ప్లస్‌గా వున్నాము. ఇప్పుడు ఇంత కరువు కాటకం వచ్చినా కూడ ఇప్పుడు కూడ మనం ఫుడ్‌గ్రేయిన్సులో సర్‌ప్లస్. కేవలం ఫుడ్ కోసమే మనం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టడం లేదు. మొత్తం భారత దేశంలో ఆహార కొరత తీర్చడానికే ఉద్దేశంతో కట్టుతున్నాము. అటువంటప్పుడు భారత ప్రభుత్వానికి ఆ దృక్పథం లేక పోవడం అన్యాయం. దానికి మొత్తం నిధులు మేమే ఇస్తున్నాముకదా అప్పు రూపంగా ఇస్తున్నాము అంటున్నారు. అప్పు రూపంగా ఇస్తే మిత్తి భారం ఎక్కువ అవుతోంది. దీనికి అప్పు ఇస్తున్నారు కాని ఇతర కేటాయింపులు ఆపేస్తున్నారు. అందువల్ల, ఇతర్రా మన స్టేటు అభివృద్ధి చెందకుండా పోతున్నది. మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒకసారి గట్టిగా చెప్పి, అప్పు రూపంగా ఇచ్చినది, మిత్తి రైట్ ఆఫ్ చేసి, దానిని

కేంద్ర ప్రాజెక్టుగా తీసుకోమని చెప్పాలి. కొత్త ప్రాజెక్టులు కట్టుకోవడం ఎంత ముఖ్యమో పాత ప్రాజెక్టులను సక్రమంగా నిర్వహించడం అంతకంటె ఎక్కువ ముఖ్యం. కొత్త ప్రాజెక్టులు కట్టుకుంటూ పాత ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే విపరీతమైన పరిణామాలు ఎదురవుతాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు 35 సంవత్సరాలు మాత్రమే వర్కు చేసింది. అందులో 45 పర్సెంట్ సిల్ట్ అయిపోయింది రైతులకు లాభం కలిగింది పది సంవత్సరాలే తరువాత 25 సంవత్సరాలు డెవలప్‌మెంటు కోసం కష్ట పడవలసి వచ్చింది. ఆ తరువాత, ఇప్పుడు క్రాప్స్ ఎండిపోవడం, ఫెయిల్ అవ్వడం ఆరంభమైంది. ప్రభుత్వం క్రొత్త ప్రాజెక్టులకు ప్రాముఖ్యం ఇస్తూ కూడ పాత వాటికి అంతకంటె అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వి.వి. కృష్ణంరాజు (తుని) :— అధ్యక్షా, గౌరవనీయ నీటి పారుదల శాఖ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈనాడు సమర్పించిన నివేదికలో గత మూడు పంచవర్ష ప్రణాళికలలో సుమారు 64 పథకాలు ఏర్పాటు చేసినట్లు, వాటిలో ఎంతో అభివృద్ధితో పనులు జరుగుతున్న విషయం కూడ చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను, అంతేకాకుండా మూడవ పంచవర్ష ప్రణాళికలో నెరవేరని సుమారు 33 పథకాలు తప్పని సరిగా 4 వ ప్రణాళికలో చేయవలసిన కార్యక్రమం వుందని, ఇంజనీర్లు సిఫార్సు చేసినట్లుకూడ చెప్పారు, చాల సంతోషం. వాటితోపాటు 22 పథకాలుకూడ నాలుగవ ప్రణాళికలో—నీటిపారుదల పథకాలు చిన్న తరహా, మధ్యతరహా, పెద్ద తరహా ప్రాజెక్టులు చేపట్టి మన రాష్ట్రంలోవుండే నీటి కొరత సమస్యను సత్వరంగా పరిష్కారం చేసుకోడానికి ప్రభుత్వం ఉత్సాహంతో వుంది. ఇంజనీర్లు కూడ ఎంతో, ఆశతో, ఉత్సాహంతోచేసే పరిణామాలు కనుపిస్తున్నందుకు ప్రభుత్వాన్ని, ఇంజనీరింగ్ డిపార్టుమెంట్సును కూడ ప్రజానీకం తప్పనిసరిగా అభినందించక తప్పదు. నాముందు మాట్లాడిన మిత్రులు చీఫ్ విప్‌గారు గోదావరి బారేజి విషయం చెప్పారు. ఈ సంవత్సరం దానికి పని ప్రారంభించే ఏర్పాటు చేయవలసి వుంటుంది. అందులో ప్రత్యేకంగా ర్యాలి ఆనకట్ట విషయంలో ప్రమాద పరిస్థితులు వున్నాయి. ప్రభుత్వం దానికి కూడ అవకాశం ఇవ్వాలి. గోదావరితో పాటు ఇంచుమించు 80 వేల ఎకరాలు పొసుచేసే ఏలేరు పథకం వుంది. ప్రభుత్వానికి పదేపదే నివేదిస్తున్నాము. 4 వ పంచవర్ష ప్రణాళికలో దాని కోసం పరిశీలిస్తున్నాము అన్నారు. కాని ఇంతవరకు కూడ దానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి జరగలేదు. ఏలేరు ప్రాజెక్టు కట్టినట్లయితే 80 వేల ఎకరాలకు రెండు పంటలకు నీటి సరఫరా జరిగే అవకాశం వుంది. తప్పని సరిగా దానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను. పంపా, తాండవ నదుల విషయంలో ప్రభుత్వం పనులు చేస్తున్నమాట నిజమే. పంపాకు ఈ సంవత్సరంలో 5 లక్షల రూపాయలు ఇచ్చారు. దానివల్ల పని పూర్తికాదు కనుక జూన్, జులై నెలలో వర్షాలువచ్చినప్పుడు చేసే పనికి కూడ అవరోధం కలిగే అనుమానం వుంది కనుక— తలపెట్టిన పనికి వరదలవల్ల ప్రమాదం లేకుండా తగిన ధనాన్ని సమకూర్చి ఆ పనిపూర్తి చేయాలని కోరుతున్నాను. తుని తాలూకాలో చాల కాలంగా కొన్ని ప్రాంతాలు కరువుతో బాధపడుతున్నాయి. అప్‌లాండ్ ఏరియాలున్నాయి. వర్షాధారం, చెరువు ఆధారం భూములు వున్నాయి. తుని తాలూకాలో పేట గుంట దగ్గర బిళ్లవాగు గడ వుంది. జమీందారీ కాలంలో దానిక్రింద 9–10 చెరువుల క్రింద పొస్తున్నాయి. అక్కడ 5 లక్షలు ఖర్చు చేస్తే ఆ పొగే కాకుండా 2 వేల ఎకరముల్ని అదనంగా పొగయ్యే అవకాశం వుంది. అలాంటి చిన్న పనులు ప్రభుత్వం త్వరగా చేసినట్లయితే

అప్లాండ్ ఏరియాలోని ప్రజలు సంతోషిస్తారు. అన్ని రంగాలలోకూడ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజానీకానికి సరైన అవకాశం కలుగుతుంది. తుని తాలూకాలోని మొల్లిగడ్డ స్కీము గురించి ప్రభుత్వానికి ఇదివరకే నివేదించాము. అక్కడ కంచర పాలెం కాలువ ఉన్నది. 25 వేలు ఖర్చు చేస్తే రెండువేల ఎకరాలు సాగు అవుతుంది. ఇటువంటి చిన్న నీటి వనరులు సాధ్యమైనంత వరకు అభివృద్ధి చేసినప్పుడే ఆహార సమస్యను కొంత వరకైనా ఎదుర్కోగలము. తాండవ నీరు విశాఖపట్నం తీసుకువెళ్ళి అక్కడ నుంచి steel plant కు సరఫరా చేసే విషయం గురించి మంత్రిగారి సూచన ఉన్నది. ఆ విషయం ఇదివరకే చెప్పాను. విశాఖపట్టణానికి 20 మైళ్ల దూరంలో అనకాపల్లి ఉంది. తాండవ నదిలో కంటె ఎక్కువ నీరు ప్రవహించేనది అక్కడ ఉన్నది. విశాఖపట్నంనుంచి తాండవ ఉండే గంటావారి క్రొత్తగూడెం 90 మైళ్ల దూరం ఉన్నది. అంత దూరం నుంచి నీరు తీసుకు వచ్చి steel plant కు ఇవ్వడమనేది ఎంత వరకు సాధ్యమవుతుందనే విషయం ప్రభుత్వం వారు చూడాలి. తాండవ నీరు ఇదివరకు సాగు అయ్యే ప్రాంతానికే చాలక అవుతుంటున్నప్పుడు ఇటువంటి proposal చేయడం న్యాయం కాదేమో అని ప్రభుత్వానికి మనవిచేస్తూ శారదానదిపై కట్ట కట్టడంవల్ల ఎస్. కోట తాలూకా, చోడవరం తాలూకా, అనకాపల్లి తాలూకాలలో లక్షలాది ఎకరాలు సాగు అవడమే కాకుండా ఆ నీరు steel plant కు ఇవ్వడానికి అనువుగా ఉంటుంది అనేది ప్రభుత్వం సత్వరమే పరిశీలించవలసి ఉంటుంది. విశాఖపట్నం జిల్లాలోని చంపావతి, గోస్తనీ నదులను గురించి అనేక సార్లు చెబుతున్నాము. ప్రభుత్వం తప్పనిసరిగా దానిని పరిశీలనలో పెట్టుకోవాలి. ఈ నీటి వనరులను సక్రమంగా వినియోగించుకుంటే విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలోని మెట్ట తాలూకాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మనం కృష్ణా, గోదావరి జిల్లాలలోని డెల్టాలలో ఉండే ఆహార పదార్థాలను పెట్టుకుని ఉవ్విళ్ళూరుతున్న విషయం తెలిసినదే. పంచాయితీ రాజ్ మినిస్టర్‌గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి చెబుతున్నాము. ఇదివరకు ఉన్న జి.వో. ప్రకారం మైనర్ ఇరిగేషన్ క్రింద ఏ చెరువు క్రింద మరమ్మతు చేస్తారో 20 times ఖర్చు పెట్టవచ్చును అంటున్నారు. ఇప్పుడు ఎందుకు ఈ విధంగా వచ్చిందో తెలియదు.

శ్రీ కె. గోవిందరావు :—తాండవ పై ప్రాజెక్టు కట్టవచ్చును అంటారా? మానివేయాలి అంటారా? మీరు చెప్పిన దానిని బట్టి అనుమానంగా ఉంది.

శ్రీ వి. వి. కృష్ణంరాజు :—మీకు ఎప్పుడూ సందేహమే. తాండవనదిపై కట్టాలని నా ఉపయోగం ఉన్నదని ఆ నీరు అక్కడనే ఉపయోగించాలని నా ఉద్దేశం, steel plant కు తీసుకు వెళ్లడానికి దూరం అవుతుంది. అంతేకాని తాండవపై వద్దని అనలేదు. మైనర్ ఇరిగేషన్ చెరువులకు గతంలోని జి.వో. ప్రకారం assessment పై 20 times అయినా వాడ వచ్చునని ఉంది. పంచాయితీరాజ్ వచ్చినప్పటి నుంచి చెరువుక్రింద ఉండే acreage కి మూడు రూపాయిలు, మూడురూపాయిల 50 పైసలు చొప్పున ఖర్చు పెట్టాలని జి. వో. వచ్చింది. దీని బట్టి జమీందారీ ఏరియాలలో ఏ చెరువు క్రింద ఏ మాత్రం పని జరుగదు. ఆ చెరువులన్నీ silt up అయిపోయి ఉన్నాయి. Old G.O. ప్రకారం ప్రభుత్వ మరమ్మతులు చేసినా మూడు నాలుగు సార్లు, చెరువు నిండితే తప్ప పండే అవకాశాలు లేవు. ఇటువంటి పరిస్థితులలో ఎకరానికి రు. 3-50 పైసల

ఖర్చు చేయాలనడంవల్ల ఏ పని లేలు జరగదు, ప్రాచీనంగా ఉండే జి. వో. ప్రకారం assessment కు 20 times ఖర్చు చేసి అంచెలు చేస్తేనే మైనర్ ఇరిగేషన్ చెరువులకు ఏమైనా పని జరుగుతుంది. దీనిని పునః పరిశీలన చేసి ఇదివరకు ఉండే జి.వో. ప్రకారం చేయడానికి మరొర అభ్యంతరం లేదు కనుక దీన్ని సరిగా దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందాక నేను అడిగినట్లుగా రిపోర్టులు ఇచ్చారు. మొదటనే ఇస్తే బాగుండేది గోదావరి బారేజి మీద ఇందులో ఒక మాట ఉంచి, ఆ రిపోర్టు కూడా ఇస్తే బాగుంటుంది. First report అని ఇందులో చెప్పారు ఆ first report కూడా ఇస్తే నాకు బాగా తెలుస్తుంది.

శ్రీ బి. ధర్మభిక్షం (నల్గొండ) :—అధ్యక్షా, ప్రాజెక్టులు కట్టాలని కట్టిన తరువాత నీరు కావాలనే ఆందోళన విషయమై అంతా స్పష్టంగానే చెప్పారు. ఆ సందర్భంలో ప్రాజెక్టుల బాధ్యత నిర్వహిస్తున్న కార్మికుల విషయంలో మంత్రిగారు, ప్రభుత్వం, staff ఏ మాత్రం ఆలోచిస్తున్నట్లు లేదు. చాలా ఘటనల ద్వారా ఇదివరకు శాసన సభ ముందు దీనిని తీసుకురావడం జరిగింది. ఇప్పుడు కొన్ని పాయింట్లు మీ ముందు పెట్టదలిచాను. ఇరిగేషన్ బ్రాంచి క్రింద పని చేసే employees విషయంలోను contract labour విషయంలోను కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని ఎన్ని చట్టాలు చేసినదో అన్ని చట్టాలను implement చేయడంలో విఫలత చెందినదని చెప్పవలసి ఉంటుంది. Industrial Disputes Act క్రింద ఆన క్రింద పనిచేసే కార్మికులు వస్తారని ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తెచ్చినా దానిని అక్కడ అమలు చేయడానికి పూనుకోవడం లేదు. Industrial Disputes Act అమలు చేయాలని సెక్రటేరియట్ వైపునుంచి ఒకమెమో 3016 dated 28-6-63 విడుదల చేసారు. డిపార్టుమెంటు క్రింది వరకు అధికారులకు పంపడం జరిగింది. Retrenchment compensation Act, Workmens Compensation Act అమలు చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం దీనిని చాలా చులకనగా చూస్తోంది. దీనిని చాలా serious గా తీసుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులున్నాయి. నాగార్జునసాగర్, మూసి, పోచంపాడు ప్రాజెక్టులున్నాయి. అక్కడ పని చేసే వారికి ఇంతవరకు permanent గా ఉన్న వారికి కూడా ఇంతవరకు minimum wages నిర్ణయం చేయడం జరుగలేదు. నల్గొండ జిల్లా పక్కన ప్రాజెక్టు కార్మికులకు సంబంధించిన విషయాలలో మెమో పెట్టడం జరిగింది. శాసన సభలో ప్రశ్న వేసిన సందర్భంలో డిపార్టుమెంటుకు వ్రాయాలని స్పీకరుగారు వ్రాయడం జరిగింది. వి. కె. రెడ్డి గారు దీనిని పరిశీలించి నెల్లూరు, కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి వివరాలు రావడం లేదని అందువల్ల అమలు చేయలేక పోతున్నామని అవి రాగానే Minimum Wages Act ప్రకారం చర్య తీసుకుంటామని 12-3-65న వా పేరున లేఖ పంపారు. ఇంతవరకు ఏమి చర్యలుతీసుకుంటున్నారు ? Formal గా ప్రశ్నకు జవాబు పంపినట్లు ఉంది తప్ప మరొకటికాదు. ఈ పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా తయారైనది. సెలవుల పేరతో ఇండియన్ గవర్నమెంటు రూపాయలు ఆ రోజునే ఇవ్వాలని జి. వో. ప్రత్యేకంగా ప్రభుత్వం ఇచ్చింది. దాని ప్రకారంగా వేతనాలు ఇవ్వవలసిన కనీస బాధ్యత ప్రభుత్వం నిర్వహించడానికి సిద్ధంగా లేదు. సంబ్బారెడ్డిగారి వద్దకు వెళ్లి చెప్పాము. వారు consider చేస్తాం అన్నారు.

ఇంత అన్యాయం జరుగుతోందని నాకు తెలియదు, serious గా తీసుకుంటాము అన్నారు. call attention motion గత సారి తెస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము అన్నారు. ఎంత వరకు చర్య తీసుకున్నది తెలియదు. నిజాం సాగరు, పోచంపాడు ప్రాజెక్టులలోని employees 5వ తారీఖు నుండి సమ్మెలో ఉన్నారు. నాకు అక్కడ మంచి కబురు వచ్చింది. అక్కడ సెక్రటరీగా ఉన్న వేమూరి బాలయ్యగారు 5వ తారీఖునుంచి నిరశన వ్రతం లో ఉన్నారు. ప్రభుత్వం దీని serious గా ఆలోచించి జి.వో. ప్రకారం ఇండియా గవర్నమెంటు రూపాయిలలో ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు (పత్తిపాడు) :—అధ్యక్షా, ఇరిగేషను డిమాండుపైన మాట్లాడే ముందు ప్రభుత్వం మా వెనుక బడిన తాలూకా అయిన తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు తాలూకాలో మైనరు ఇరిగేషను స్కీము రు. 14,50,000ల కి శాంక్షను చేసి డిసెంబరు 24వ తేదీన యిరిగేషను శాఖ మంత్రిగారి చేత inauguration చేసినందుకు ప్రభుత్వాన్ని ఇరిగేషను శాఖ మంత్రిగారిని అభి నందిస్తున్నాను. తదుపరి ఇరిగేషను డిమాండులో మేజరు ప్రాజెక్టులు మైనరు ప్రాజెక్టులు మీడియం ప్రాజెక్టులు గురించి డబ్బును కేటాయిస్తూ వివరించినారు, కాని మైనరు ఇరిగేషన్ tanks పూడిక కప్పబడి ఉన్నాయి. వాటి గురించి silt clearance గురించి డబ్బు ఏ మాత్రం కేటాయించ లేదు. చాలా ప్రాంతాలలో minor irrigation tanks మేటు వేసుకొనిపోయి ఆ ఉన్న ఆయకట్టుకు నీరు పూర్తిగా సప్లయి చేయలేని పరిస్థితులున్నాయి. ఆ పరిస్థితులలో surplus weir ఎత్తుచేయాలని ఇంజనీర్లను అడిగితే ఇంజనీర్లు surplus weir ను ఎత్తు చేయాలని ఆలోచిస్తుంటే చెరువులోపల submersion area లో ఉన్న రైతులకు legal notice యిచ్చి నష్టం వచ్చిందని ఆటంక పరుస్తున్నారు. ఇటు చెరువులు మేట వేసినందువల్ల చెరువుల క్రింద ఉన్న ఆయకట్టు పూర్తిగా దెబ్బతిన్నది. మామూలుగా చెరువు క్రింద ఆయకట్టు ఉందికదా యింత పన్ను వస్తుందికదా అని ఊరుకుంటే silt clearance కోసం ప్రత్యేకమైన గ్రాంటు యిచ్చి చర్య తీసుకొనకపోతే దేశానికి నష్టం. చెరువు క్రింద ఉన్న ఆయకట్టు రైతాంగానికి అపాయమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. తరువాత తూర్పు గోదావరి జిల్లా ఏలేరు నదికి రిజర్వాయరు నిర్మాణం నిమిత్తమై గత పది సంవత్సరాల నుంచి నాలుగు తాలూకాల ప్రజలు గట్టిగా ఆందోళన చేస్తుంటే చివరకు శ్రీ సంజీవరెడ్డి గారి హయాంలో ఆ పథకానికి తుది రూపం యిచ్చి త్వరలో చేపడతారని డిసెంబరులో మా జిల్లాకు వచ్చినప్పుడు శాసన సభ్యులందరికి వాగ్దానం చేశారు. ఏలేరు రిజర్వాయరు నిర్మాణం నిమిత్తమై శంకుస్థాపన త్వరలో చేస్తారని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. కనుక మంత్రిగారు సమావేశంలో ఏలేరు రిజర్వాయరుకి గోదావరి బ్యారేజికి శంకుస్థాపన ముహూర్తం ఎప్పుడు నిర్ణయింపారో తెలియ జేయాలని కోరు తున్నాను. ప్రత్తిపాడు నియోజక వర్గంలో అంపాడ ఆనకట్ట కొండ వాగు స్కీము ఎస్టిమేటు తయారై అది అడ్మినిస్ట్రేటివు శాంక్షను కొరకు జిల్లా కలెక్టరు ఆఫీసుకి వెళ్ళి యింతవరకు పరిశీలించబడి వచ్చియుండలేదు. కనుక ఆ స్కీము కూడా వెనుకబడ్డ ప్రాంతాలకు చాలా అవసరం. అంపాడ ఆనకట్ట స్కీము ఎస్టిమేటు వేయించి పని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తదుపరి ఏలేరు ఆయకట్టు క్రింద కాలువలు చాలా మేట వేసుకొని ఉన్నందువల్ల రైతాంగానికి క్లైము ప్రకారం నీటివంతు హక్కు ప్రకారం నీరు సరిగ్గా [illegible]

clearance గురించి ఇంజనీర్లు గట్టి చర్యలు తీసుకోవడంలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆర్డర్సు జారీ చేసి కాలువ త్రవ్వడం గురించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—మొదటి పేజిలో–As indicated in our first report-అని గోదావరి బ్యారేజి రిపోర్టులో యిచ్చారు. ఆ రిపోర్టు కూడ యిప్పించడానికి ప్రయత్నిస్తారా ? ఇందాక మినిస్టరుగారులేరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రిపోర్టు కావాలని మంత్రిగారికి message పంపించాను

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—మొదటి రిపోర్టు interim report వచ్చింది. I have given the entire report.

Sri Vavilala Copalakrishniah:— That is true. Entire Report ఉంది. దానిలో As indicated in our first report అన్నారు. ఆ indication మాట ఏమిటి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అది లీగల్‌గా చాలా ఉన్నాయి. గవర్నమెంటు use కి గాను పంపించారు. ఏమి చేయవలసినదని. అది కాదు. Final report ఒకటి తయారు చేసి యిచ్చారు. అది అసెంబ్లీ ముందు పెట్టాము.

Sri Vavilala Copalakrishniah:—That is all report Sir.

శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కంకిపాడు) :—అధ్యక్షా, ఈ డిమాండు చాలా ముఖ్యమైనది అనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఇప్పుడు యిచ్చిన రిపోర్టులు కొంచెం ముందు యిచ్చి ఉంటే చదువుకుని మాట్లాడేవారం. 24 గంటల ముందు యిస్తే బాగుంటుంది. అయితే యిప్పుడు మనకు ఇరిగేషను సౌకర్యాలు అంతగా అభివృద్ధి చెందక పోవడం వల్ల మన దేశంలో జరుగుతున్న అనర్థాలు తెలిసినవే. వర్షం మీద ఆధార పడడం వల్ల మానవుని శ్రమ వృధా అవుతున్నది ఎంతకష్టపడి విత్తనాలు పెట్టినప్పటికీ చాలా పంటకు రాకుండా పోతుంటాయి. ఎంత పెట్టుబడి పెట్టినప్పటికీ రైతులకు అక్కరకు రాకుండా పోవడం తెలుసును. అయితే డిపార్టుమెంటు పని చేసేటప్పుడు మైనరు యిరిగేషను చెరువులు ఎలా పని చేస్తున్నాయో ఒక ఉదాహరణ చెప్పవలసిన అవసరముంది. విజయవాడ తాలూకాలో కొవాయగండి రిజర్వాయరు స్కీము దాదాపు చేశారు. ప్రభుత్వం వారు దానికి 250 ఎకరాలు ఆయకట్టు నిర్ణయించి ముందు స్కీము తయారు చేస్తే అక్కడ bund వేసి పునాదులు loose గా ఉన్నాయని పెంచారు. $2\frac{1}{2}$ లక్షలు అనుకున్నది $5\frac{1}{2}$ లక్షలు అయిపోయింది. ఆయకట్టు పెంచారు. catchment area పెంచకుండా ఆయకట్టు పెంచితే ఏమి అవుతుంది. గత మూడు సంవత్సరాల మంచి పంటలేదు. చెరువు నిండలేదు, అయితే యిదే సందర్భంలో కృష్ణా ఆయకట్టు చాలా ముఖ్యమైనది. Head sluice దగ్గర మేటు వేయడం ఒక నెల రోజులు silt clearance జరుగవలసి ఉన్నది. ఈ సందర్భంలోనే డిపార్టుమెంటు చాలా డబ్బు కంట్రాక్టర్సుతో కలిసి [illegible] జరుగుతున్నదని చెప్పడానికి చాలా విచారం కలుగుతున్నది. అలాగే కృష్ణా

కాలువకి cement lining వేయడం bunds strengthen చేయడం irrigation facility ని develop చేయడానికి చాలా ముఖ్యమైన విషయం. ఇవి కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యంగా కంకిపాడు కోమటిగుంట locks ఉన్నాయి. హై లెవెలులో ఉండడంవల్ల కంకిపాడు లాకు దగ్గర ఏడు అడుగులు కోమటిగుంట లాకు దగ్గర తొమ్మిది అడుగులు నీరు నిలబడితే తప్ప పైనున్న రైతాంగానికి నీరు అందడం లేదు. నీరు నిలబడి నప్పటికీ పొలాలకు నీరు రావాలంటే overseer తో ఎట్టిడి చేయడం వ్యాపారం చేయడం bargain చేయడం పెద్ద సమస్య, Statutory guarantee ఇచ్చే విషయం ప్రభుత్వం వారు ఆలోచించాలని నేను ఈ సందర్భంలో కోరుతున్నాను. అలాగే బుడమేరు రిజర్వాయర్ను నాలుగవ ప్లానులో చేర్చినట్లుగా చెప్పినారు. తడిస్తే గాని గుడిసె కట్టదని మామూలుగా చెబుతూ ఉంటారు. బుడమేరు రిజర్వాయరు ఎన్నోసార్లు రికమెండు చేయబడినప్పటికీ వెనుకటి ప్రభుత్వాలు నిరాకరించడం పెద్ద పెద్ద అనర్థం వచ్చిన తరువాతగాని గుర్తించక పోవడం జరుగుతూ వచ్చింది. అలాగే చెరుకు రైతులకు లోకలైజేషన్ స్కీము ప్రవేశపెట్టారు. లోకలైజేషనులో జరిగేది ఏమిటంటే కమాండబుల్ ఏరియాలో చెరుకు పండదు. కమాండబుల్ ఏరియాకానిది బాగా పండుతుంది. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకుని గత అనుభవం దృష్ట్యా దీనిని చేయాలని కోరుతున్నాను. చెరువుల క్రింద సాగు ఎంత ఉన్నప్పటికీ కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతంలో ఒక సంవత్సరం పెట్టాకంటె ఆలస్యముగా సాగు కావడంతో కొంత దిగుబడి తక్కువ వస్తుంది. అందువల్ల సాధ్యమైనంత ఎక్కువ భాగాన్ని కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతాన్ని నాగార్జున సాగర్లో చేర్చడానికి గల అవకాశాలను పరిశీలించాలి. అవకాశం లేనప్పుడు కనీసం బుడమేరు వరకు తీసుకువచ్చి నాగార్జున సాగర్ వరకు వదిలేస్తే చెరువు క్రింద భూములు చాలా మొదటి రెండు పంటలు పండుతాయి. నెల రోజులు ముందు సాగు కావడానికి వీలుంటుంది. ఈ విషయం కూడా ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిశీలించాలి. మెట్ట ప్రాంతం అంతా కూడా నాగార్జున సాగర్ ఆయకట్టులో తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:— We have originally scheduled to meet for 2 hours. Now, I have still 6 speakers and the concluding speech is also to be finished today. The reply will be somewhere tomorrow morning. If the House is prepared to extend time, I could give time for these speakers also: otherwise, I have to call for the concluding speech now. I think an extension of time by 30 to 40 minutes is required. If the members are prepared I could call the other speakers; otherwise, I have to request Mr. Ramachandra Reddy to conclude the debate.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇంకొక అరగంట పెట్టి కూర్చుందాము.

Mr. Deputy Speaker:—The hon. Member feels that it should be extended till 6 30 P.M. or so. That is all right.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) :—అధ్యక్షా, పూజ్యులు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఇరిగేషన్ డిమాండును హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. భారత దేశానికి గర్వకారణమైన నాగార్జునసాగర్ ప్రాజక్టు అయితే నేమి, మీడియమ్ ప్రాజక్టులు అయితేనేమి, మైనరు ఇరిగేషన్ స్కీములు అయితేనేమి చాల అభివృద్ధికరముగా జరుగుతున్నందుకు నా ధన్యవాదాలు కాని ఎన్నో సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో పెన్నకు దక్షిణముగా వున్న మెట్ట తాలూకాలను సౌభాగ్యవంతము చేసి, కావలి, కనుపూరు కాల్వకు స్థిరత్వము కల్పించే సోమశిల ప్రాజక్టుకు ఇంతవరకు రూపకల్పన లేనందునకు ప్రజలు చాల ఆందోళన పడుతున్నారు. 4 వ ప్రణాళికలో చేర్చే ప్రయత్నము చేస్తున్నట్లుగా దానిలో వ్రాశారు. Materialise అయ్యేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. గండిపాలెం ప్రాజెక్టు కృష్ణదేవరాయల కాలములో నిర్మించబడినదట. అది తెగిపోయినది ఇంతవరకు ఆగండి పూర్తి ప్రయత్నము చేయలేదు. అది మీడియమ్ ప్రాజక్టుగా వుంది. 4 వ ప్రణాళికలో చేరుతుందని ప్రభుత్వము విశ్వసిస్తున్నది కాబట్టి in anticipation of approval of C.W.P.C. 1966–67 లో శంకుస్థాపనచేసి ప్రారంభించాలని మనవి చేస్తున్నాను మిత్రులు రామయ్య చౌదరిగారు ఒకవిషయము చెప్పారు. నమ్మలేక పోతున్నాను. ఈ House లో ప్రకటించినది. చాల చోట్ల నిర్వివాదముగా చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజక్టు second phase గురించి తీవ్రముగా కేంద్రముతో పోరాడి అయినా తెప్పించుకోవాలి ఇప్పుడు కట్టే టన్నెల్సు, ఎక్విడెక్టుస్, కెనాల్సు అదే వెడల్పుతో second phase ఇచ్చే దానికి వీలు అయ్యేటట్లు చేస్తున్నాము కాబట్టి నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన తాలూకాలైన కనిగిరి, పొదిలి, దర్శి వగైరా తాలూకా లకు ప్రాణప్రదమైన నాగార్జునసాగర్ second phase వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. అక్కడి ప్రజలు ఇతరచోట్లకు వలసపోకుండా ప్రభుత్వము యొక్కమాట నమ్మివుంటున్నారు. ప్రభుత్వము ఇచ్చిన వాగ్దానాన్ని వెనుకకు తీసుకొంటారని అనుకొనడములేదు రామయ్య చౌదరిగారు విన్నది పొరపాటేమోకాని నిజము అయి వుండదని మనవి చేస్తున్నాను. అదే నిజమైన పక్షములో మెట్ట తాలూకాల ప్రజలనుంచి తీవ్రమైన ఆందోళనము ప్రభుత్వము ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అలా సంభవించదని భావిస్తూ మంత్రిగారు reply వివరించవలసినదిగా మనవి చేస్తున్నాను. మైనరు ఇరిగేషన్‌కు సంబంధించి పనులు చాల జోరుగా సాగుతున్నది. జరిగిన పనులలో కొన్ని చోట్ల అవకతవకలు జరుగుతున్నది. బంధు వాగు ప్రాజక్టు దాదాపు 12 సంవత్సరాల క్రితము కట్టారు. Design defect వల్లనో, ఎందువల్లనో అది కొట్టుకొని పోయినది. Experiment basis లో చేస్తే ఆ ప్రాజక్టు కొట్టుకొని పోయినది. మంత్రిగారు, చీఫ్ ఇంజనీర్లు ఆ ప్రాజక్టును చూచినారు. దానికి 2,8 లక్షలు ఖర్చుపెట్టి బాగుచేశారు. అలుగు అయితే బాగు చేశారు కాని అది చిన్న ప్రాజక్టుగా కట్టవలసినదానిని. అలా కట్టినందువల్ల నిల్వవుండే 15 రోజులకే నీరు కారిపోతున్నది. ఎన్నిసార్లు repair చేశారు. అది ఎందుకు జరగకుండా పోతున్నదో అర్థము కావడములేదు. 10, 16 సంవత్సరాలుగా ఒక ఎకరముకూడ అదనముగా పండే అవకాశము లేకుండా పోతున్నది. Direct ఆయకట్టుక్రిందవుండే భూమి ఆ షట్టర్సు close చేయాలి అంటే technical గా ఇబ్బందులు వస్తున్నవి అనే ఉద్దేశ్యముతో డిపార్టుమెంటువారు గోడకట్టించి పూర్తి చేసేదానికి [illegible] పోతున్నది. గోడకట్టించి షట్టర్సు లేకుండా చేస్తే తప్ప ఈ ప్రాజక్టు బాగుపడదని [illegible] Private tank అయినప్పటికి

గ్రామస్థులు ఆ చెరువును ఖరీదుకుకొని ప్రభుత్వానికి ఇచ్చేదానికి 3 సంవత్సరాలనుంచి మొరపెట్టుకుంటూవుంటే ఆ తీగతీలేదు. ఎస్టిమేట్సు తయారై వున్నది. దానిని వెంటనే మంజూరుచేసి పని ప్రారంభించాలని మనవి చేస్తున్నాను.

సీతారామపురం చెరువు ఉదయగిరి తాలూకాలోవుంది. పూర్వమునుంచి వున్న ఆనకట్ట తెగిపోతే repair చేయడానికి వీలులేదని రెవెన్యూ డిపార్టుమెంటు కొన్ని ఆటంకాలు పెట్టారనే ఉద్దేశ్యంతో దానిని repair చేయకుండా వుంటున్నారు. మంత్రిగారు సమావేశపరచిన ఇర్రిగేషన్ కాన్ఫరెన్సులో ఈ విషయాలు చెప్పినప్పుడు చీఫ్ ఇంజనీర్లు వెంటనే మరమ్మత్తు చేయించడానికి ప్రయత్నము చేస్తామని అన్నారు. కాని ఇంతవరకు ఎట్టి మరమ్మత్తు చేయించలేదు. కనిగిరి తాలూకాలో మన్నేరు, పాలేరు నదులున్నవి. 100, 200 సంవత్సరాలనుంచి ఏటి బావులున్నవి. ఆ బావులనుంచి మోటలతో సేద్యము చేసుకొనేదానికి, పంటలు పండించే దానికి ఎట్టి అభ్యంతరము లేదు. మొదటనుంచి water rate విధిస్తూ వచ్చారు. ఎటువంటి పెనాల్టీలులేవు. వాటి స్థానములో ఆయిల్ ఇంజన్లుకాని పంపుసెట్లుకాని పెట్టుకొంటే పర్మిషను కావాలంటారు. ఎందుకు కావాలని అడుగుతున్నాను. ఇదివరకు మోటల సహాయముతో ఎంత extent ని సేద్యము చేస్తున్నారో ఆ extent వరకే limit చేయండి. నీరు ఎక్కువ అవుతోంది అనుకొంటే ఇదివరకు ఏ crops వేస్తున్నారో ఆ crops కే పరిమితము చేయండి. కాని మోటకు బదులు ఆయిల్ ఇంజను పెట్టుకొంటాము అంటే పర్మిషన్ తీసుకోవాలనడం న్యాయముకాదు. క్రింది ప్రాంతాలు ఏమైన దెబ్బతినే ప్రాంతాలు వున్నవి అంటే అటువంటిచోట విధించినా ఫరవాలేదు అధికాహారోత్పత్తి కావాలని చెబుతున్నారు. మోట స్థానములో ఆయిల్ ఇంజన్లు పెట్టుకొంటాము అంటే అదే extent కు నీరు తీసుకొంటాము అంటే పర్మిషన్ కావాలంటున్నారు 13 సంవత్సరాలనుంచి ఒక individual case లో permission రాలేదు. పెర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకొని హైదరాబాదుకు జిల్లా హెడ్ క్వార్టర్సుకు తిరిగే శక్తి ఎంతమందికి వుంటుంది? ఆయిల్ ఖర్చు భరించుకోడానికి రైతులు ముందుకు రాలేని పరిస్థితులలో వెంట బడి తిరిగి పర్మిషన్ సాధించడము సాధ్యముకాదు. ఇది చాల అన్యాయము. దానిని అరికట్టే దానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఈస్వల్పకాలములో ఏమీ చెప్పలేను. తొగురుపేట ప్రాజక్టుకు సంపూర్ణ అంచనాలు ఆయి పునాదిరాయి వేసి వున్నారు. ఆ ప్రాజక్టు సిద్ధవటం, రాజంపేట మెట్ట తాలూకాలకు ఉపయోగపడుతుంది. 4 వ ప్రణాళిక ప్రథమదశలోనే మని ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను. మాకు ఏ పెద్ద ప్రాజక్టులు వచ్చేదానికి వీలులేదు. చిన్న నీటి వనరులు ఎక్కువగా చేస్తున్నారు. 16 సంవత్సరాలనుంచి పరిశోధనలు జరిపి అంచనాలు తయారుచేయబడి వున్నవి. పెర్సంటేజి తక్కువ అనే అభిప్రాయము వచ్చినది. వాటిని పున పరిశీలనచేసి పనులు పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను.

బద్వేలు తాలూకాలో ఉత్తరం కంబళ్లపల్లి మొదలుకొని దక్షిణంకోట వరకు [illegible] పడమట భాగములో వున్న ప్రాంతము కరువు ప్రాంతము ఆ ప్రాంతములో చాల చిన్న [illegible]

పరిశీలిస్తున్నారు. చాల ఆలస్యము జరుగుతున్నది. వాటికి సంబంధించి ఏదో సహాయము చేయాలని మనవి చేస్తున్నాను.

నాగిలేరు ప్రాజెక్టు ఇక్కడున్న కాల్వలను వెడల్పుచేస్తే, తక్కువ ఖర్చుతో 14 చెరువులకు నీరు వచ్చేదానికి వీలు అవుతుంది. అది ఏదో పరిశీలన చేస్తున్నారని అన్నారు. అది అధికారులకు తెలియపరచి చూడవలసినదని మనవిచేస్తున్నాను.

నారాయణపేట చెరువు ఎంతోకాలము నుంచి జరుగుతున్నది. సంజీవరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెస్సు అధ్యక్షులుగా వచ్చినప్పుడు, రైతుల కాన్ఫరెన్సుకు అప్పటి ఇరిగేషన్ శాఖామంత్రి ఎ.పి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించిన సందర్భములో కూడ వారు తెలియపరిచారు. వారు హామీ ఇచ్చారు. ఇటీవల ఎస్టిమేట్సు తయారైనవి. 400 రూపాయలు తక్కువ అయితే కూడ రైతులు ఇస్తామని స్టేటుమెంటు ఇస్తే ఆ రు. 400 లు ఇచ్చేదానికి రైతులకు భారము అవుతుందని కలెక్టరు వ్రాసినట్లు వుంది. రు. 400 లు ఇచ్చేదానికి రైతులు సిద్ధముగా వున్నారు. వారికి ఆదాయము వస్తుంది. ఇలా ఇచ్చేది నమ్మకము. తప్పక sanction చేయించవలసినదని మనవి చేస్తున్నాను. మాకు 32 స్కీముల వివరాలున్నవి. 5 నిమిషాలలో ముగించాలంటున్నారు. అరచేతంత పట్టణములో 66 ఆకు తోటలు, 33 మునగతోటలు, 76 దేవస్థానాలు అని చెప్పాలి. అంతకు తప్ప ఇంకేమీ చెప్పేదానికిలేదు. ఎస్టిమేట్సు తయారై సిద్ధముగావున్న చిన్న నీటి వనరులను వెంటనే పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను నేను అందరితోపాటు ఉపన్యాసము ఇచ్చినట్లు లెక్కకాకుండా, యదార్థముగా జరిగే పనులు కాబట్టి తప్పని సరిగా చేయవలసినదని మనవిచేస్తూ ఉన్నాను.

శ్రీ దామోదర రెడ్డి (షాద్‌నగర్) :—అధ్యక్షా, నీటి పారుదల శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ చిన్ననీటి వనరుల గురించి మనవి చేయదలచు కొన్నాను. మూడవ ప్రణాళికలో చిన్న నీటి వనరులకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. అయినా నేటివరకు తెగిపోయిన చెరువులన్ను బాగు చేసే పరిస్థితి ఏర్పడలేదు. చెరువు రెండు సార్లు నిండితేనే పంట పండుతుంది. దానికి వచ్చే నీరును ఆపటానికి F.T.L. ఎందుకు తగ్గిస్తున్నారో అర్థం కాకుండా వుంది. ఆయకట్టుకు నీరు సరిపోయిన తరువాత F.T.L. తగ్గిస్తే మంచే అర్థంవుంది. కాని అలా చేయక పోవటంవల్ల నీరు సరిపోని ప్రమాదం ఏర్పడుతున్నది. దీని విషయంలో చీఫ్ ఇంజనీరుగారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. 99 % చెరువులు ఈ విధంగా వున్నాయి. అలాగే సర్వే అయిన ఆనకట్టల విషయంలో పని జరగడం లేదు. వాగులపై ఆనకట్టలు కడితే అధికోత్పత్తి చేయటానికి వీలుంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయకంగా వుంటుంది కనుక ఆనకట్టలు కట్టాలని మనవి చేస్తున్నాను. షాద్‌నగర్‌లో వనపర్తి సంస్థానాలకు చెందిన గ్రామాలు వున్నాయి. ఆ సంస్థానాధిపతులు పురేందర్ అను రువును సర్వే చేయించారు. 50 వేలు ఖర్చు చేసి ఎక్స్‌రాజాగారు చేయించారు. జిల్లా పరిషత్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి దృష్టికి తీసుకువస్తే నాలుగవ ప్రణాళికలో అది వస్తుందని చెప్పారు. దానిని 4వ ప్రణాళికలో మొదటి పేజులో తీసుకొంటే బాగుంటుంది. మహబూబ్‌నగర్‌లో మీడియమ్ ప్రాజెక్టులు లేవు. వున్నవన్నీ చిన్న నీటివనరులే. కనుక ఈ పురెందర్ చెరువు విషయంలో శ్రద్ధ తీసికొంటారని ఆశిస్తున్నాను. కొత్తవనరుల విషయం కంటే ముందుగా తాతల కాలంనుండివున్న

చెరువులను బాగు చేయాలి. ఈ చెరువులను జిల్లా పరిషత్తులకు, పంచాయితి సమితులకు అప్పగించారు. వర్క్‌లోడ్ బట్టి సూపర్‌వైజర్లను వేసి పనులు త్వరగా పూర్తి చేయించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్) :—అధ్యక్షా, ఇరిగేషన్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. గజ్వేల్ తాలూకాలో 4 సంవత్సరాల క్రితం సర్వే అయిన వాటిని పెండింగ్‌లో పెట్టారు. నల్లవాగు ప్రాజెక్టు కావాలని ఎంతో కాలం నుండి కోరుతున్నా ఇంతవరకు పెండింగ్‌లో పెట్టారు. అది ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాము. ఎండలకు భూములు ఎండి పోతున్నాయి. చెరువులు తెగిపోవటం వల్ల నీరు లేకుండా వున్నాయి. ప్రజలంతా బాధ పడుతున్నారు. నాలుగు మాసాల క్రితం తివులరాచకట్టను సర్వే చేశారు. కాని పని జరుగ లేదు. చిన్న చిన్న కుంటల కంటే వాటికి ఆనకట్టలు కడితే ప్రజలకు ఉపయోగకరంగా వుంటుంది. మా తాలూకాలో పెద్ద పెద్ద చెరువులు లేవు. మెదక్ జిల్లాలో గజ్వేల్ తాలూకా చాల వెనుక బడివుందని అందరకూ తెలుసు. రాపోరం, నల్లవాగు, సర్వే చేశారుకాని మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో పెట్టారు. పింగాటం, పులివేలు, ఆనందరావుపల్లె, బూరుగుపల్లి, దాచారం ప్రాంతాలలో వనరులు లేక బాధ పడుతున్నారు. ఇది చేపడితే వారికి ఉపయోగంగా వుంటుంది. రాచగడ్డ తొందరగా పూర్తి చేస్తే చుట్టుప్రక్కల 10 గ్రామాలు బాగుపడతాయి. కనుక దానిని త్వరగా పూర్తి చేయాలని మిగిలేవాటిని కూడా త్వరగా చేపట్టాలని కోరుతూ సెలవు తీసి కొంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, 3 సంవత్సరాలనుండి గోదావరి బ్యారేజి కట్టాలని ఎజిటేషన్ జరుగుతున్నది. ప్రభుత్వం తరఫున A.C. సుబ్బారెడ్డిగారు వచ్చి అక్కడ మీటింగ్ పెట్టి నప్పుడు రైతులంతా తమవంతు వాటా ఇస్తామన్నప్పటికీ బ్యారేజి కడతామనే గ్యారంటి ప్రభుత్వం నుండి రావటంలేదు. మిత్రా కమిటీ రిపోర్టులో అక్కడ బ్యారేజి కట్టవచ్చు, కట్టాలి అని సూచించారు. డబ్బు ఎక్కడిదన్న సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం వాయిదా వేసినట్లు తెలుస్తున్నది. రైతాంగం డబ్బు ఇస్తామన్నారు కాని అది లీగల్‌గా అడ్డం వస్తుందేమోనని ఆలోచిస్తున్నారు. లీగల్‌గా అడ్డువస్తే ప్రభుత్వమే డబ్బు పెట్టాల్సిన అవసరం వుంది. ఇప్పటికే అది ప్రమాద స్థితిలోవుంది. అది కొట్టుకుపోతే డెల్టా ప్రాంతాలకు ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది. ఈస్టరన్ డెల్టాలో 10 లక్షల ఎకరాలు, వెస్టరన్ డెల్టాలో 10 లక్షల ఎకరాల భూమి ప్రమాదానికి గురి అవుతుంది. ఇది చాలా సీరియస్ విషయం. ఈ సంవత్సరం బ్యారేజి నిర్మాణం చేయకపోతే దేశం చాలా క్లిష్ట పరిస్థితిలో పడుతుంది. ఆ భాధ్యత కాంగ్రెసు ప్రభుత్వం మీద వుంటుంది. అంతేకాని ఎప్పుడు రాయి వేసినంత మాత్రాన లాభం లేదు. నిర్మాణం ప్రారంభించాలి. రెండు మూడు మాసాలకు మూలాలు వస్తాయి. వెస్టరన్ డెల్టాకు నీరు దొరకటం లేదు. సిల్టువస్తున్నది. ఇసుక మేటలు వేయటంవల్ల నవలు రావటంలేదు. కమ్యూనికేషన్స్ బంద్ అయ్యాయి. ఎగుమతులు, దిగుమతులు, road works కోసం రాళ్లు రావటం ఈ పనులన్నీ ఆగి పోయాయి. కొంత దూరం పడవలో వచ్చి తరువాత నడిచి వస్తున్నారు. ఈ రకంగా ఇసుక మేటలు వేసిన జాగ్రత్త పడమని last year ప్రతిపక్ష లీడర్ కూడా అడిగితే మంత్రిగారు ఫరవాలేదు అని చెప్పారు. కాని ఈరోజున periodical difficulty call attention వచ్చింది. దీనిని ఏ విధంగా solve చేస్తారని చెప్పండి. దీని solve చేయడంలో రెండు

పంటకు water అందడం కష్టం అయిపోతుంది. డబ్బు ఖర్చు పెడుతున్నారు. కాని, అది సక్రమంగా ఖర్చు కావడంలేదు ప్రాజెక్టుల వ్యవహారంలో డబ్బు సక్రమంగా ఖర్చు కావడంలేదు. అందుచేత ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం మంచిది కాదు పేరెడ్డి అనే ఆయనకు సిమెంటు కన్వేయెన్సు యిచ్చారు టెండర్సు ఏమీ పిలువకుండా factory నుండి carry చేయడానికి, ఆయనకు యిచ్చారు ఈ రకంగా అనేక లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నది వారిపేరు నోటు చేసుకొని, సమాధానం చెప్పాలని కోరుతున్నాను అలాగ ఖర్చు పెట్టే డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను ఇక బెరేజి కట్టమంటే ఆలోచిస్తున్నాము; legal department వారు చూస్తున్నారని చెబుతారు ఆనకట్ట పడిపోయే ప్రమాదంలో ఉన్నది. మేము అడిగినప్పుడు barrage కడతామనే గ్యారంటి రావడం లేదు. కచ్చితంగా ఉన్నది లేనిది స్పష్టంగా, వివరంగా చెప్పాలని కోరుతున్నాను అలాగె right canal విషయంలో పేరెడ్డి గారికిచ్చిన దానికి టెండర్సు పిలిచారా? ఆ conveyance charges ఏమిటి? మొదలైన వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.పి. సుబ్బారెడ్డి :—ఏ ప్రాజెక్టులో ఈయన ఉన్నారు?

శ్రీ వంక సత్యనారాయణ :—Right canal క్రింద ఉన్నారు.

శ్రీ కె. అప్పారావు: (కైకలూరు) :—అధ్యక్షా, గౌరవనీయులైన వ్యవసాయశాఖామాత్యులు, శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. మాది కొల్లేటి ప్రాంతము. మా జిల్లాలో ఉన్న మురుగు అయితే మాకు అంత భయంలేదు. ప్రక్క జిల్లాలనుంచి వచ్చిన మురుగుతో మేము చాల అవస్థలు పడుతున్నాం. క్రిందటి సంవత్సరం విపరీతమైన వరదలువచ్చి చాలా నష్టపోయాము. ఈ నష్టాన్ని ఇంజనీర్లు, మంత్రిగారు స్వయంగా వచ్చి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వంవారు నియమించిన, మిత్ర కమిటీవారు కూడవచ్చి పరిశీలించడం జరిగింది. వారు రిపోర్టు submit చేయడంకూడ జరిగింది. 'ఈసమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుంది' అన్నది ప్రధాన సమస్య. మనం నాగార్జునసాగర్ ప్రాజక్టు, క్రిష్ణా బేరేజి మొదలైన అద్భుతమైన ప్లానులు వేసుకొన్నాము. అమలు చేసుకొన్నాము, చేసుకొంటున్నాము. ఇంకా ఎన్నో రకాలైన పథకాలను వేసుకొంటున్నాము. ఇంజనీర్లయొక్క ప్రతిభ వెల్లడి అవుతున్నది. శ్రీ ఎ పి. సుబ్బారెడ్డిగారు కష్టంగా మాట్లాడినా, మనసు మాత్రం మార్దవంగా ఉంటుంది. మా కష్టాలు ఎన్నికాలం అలాగే ఉండిపోతున్నది. ఉప్పుటేరుకు కట్టలు కొంతవరకు కట్టారు. ఇంకా పూర్తి చేయలేదు. మిత్రా కమిటీ రిపోర్టు కేంద్ర ప్రభుత్వం పరిశీలనచేసి, తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేసి, నిర్ణయానికు రావాలంటే చాలా ఆలస్యం అవుతుంది. అందుచేత ఈలోపుగానే కట్టలు వేయాలని కోరుతున్నాను. పున్నప డ్రైయినుకు లాల్పాడయినుకు shutters వేయాలి ఇది మమ్మలినే గాకుండా, ఎంతో మందిని బాధపెడుతున్నాయి. బుడమేరు, ఎర్రకాలువ, తమ్మిలేరు కొల్లేటిని ముంచి, ఉప్పుటేరును ముంచుతున్నాయి. ఆ ప్రవాహాన్ని అడ్డగించవలసిన అవసరం ఉన్నది, దీనికి వరదలు రాకుండా కొంతవరకు కట్టలు వేయడం అవసరం. అలాగే పెద తమ్మిలేరు డ్రైయినుకు [illegible] [illegible] [illegible] డ్రైయినులతో వీటి దగ్గర తగిన బందోబస్తులేదు. తగిన బందోబస్తు చేయాలని కోరుతున్నాను.

ఈసంవత్సరం రెండవ పంటకు చాలా తక్కువ భూమి ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం 4 లక్షల 50 వేల ఎకరాలకు ఇచ్చేవారు. ఈ సంవత్సరం లక్షా ఏబదివేలకే ఇచ్చారు. వీలు ఉన్నంత వరకే ఇచ్చారు. నాగార్జునసాగర్ నీళ్ళనికూడ సప్లయి చేస్తున్నారు. చాల సంతోషం. ఈ సంవత్సరం రెండవ పంటకు నీళ్లు ఇవ్వలేదు కాబట్టి, మురుగుకాలవల మరమ్మతుల చేస్తున్నారు. చాల సంతోషం. అందుకు ఇంజనీర్లను అభినందిస్తున్నాను. పోలరాజ్ డ్రయిను, పైనుండి గుడివాడ తాలూకా ఇంకా ఇతర ప్రాంతాలనుంచి వచ్చి, మాకొల్లేరులోపడి మా ప్రాంతాలను ముంచెత్తుతున్నాయి. కైకలూరు, ఏలూరు రోడ్డు దిగువ భాగంనుంచి zero by zero భాగం నుంచి త్రవ్వాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు. దానిని ఉప్పుటేరువరకు అనగా ఉప్పుటేరులో పడేవరకు త్రవ్వాలి. ఈ విషయాలను రైతులు represent చేశారు. ఇంతవరకు దీనిని take up చేయలేదు. మురుగుకాల్వ ఎప్పుడూకూడ, ఉప్పుటేరులోగాని, కొల్లేరులోగాని పడేటప్పుడు వెడల్పుగా ఉండాలి. అందుచేత కైకలూరు—ఏలూరు భాగంలో త్రవ్వించవలసినదని కోరుతున్నాం. పోతే ఉప్పుటేరు త్రవ్వు విషయం అమలు వెంటనే ప్రారంభించాలని మిత్రాకమిటీవారు చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం 25,30 వేల ఎకరాల భూమి విపరీతమైన వరదలకు గురి అవుతున్నది. ఎంతో నష్టం సంభవిస్తున్నది. అందుచేత dredgers తెప్పించి ఈ ప్రమాదంనుండి రైతాంగాన్ని కాపాడాలని కోరుతున్నారు. విదేశం మారకం అని అంటూ ఉంటారు. కాని ఈ సంవత్సరం వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అవి వచ్చినట్లయితే ఉప్పుటేరు వంకరలను కొంతవరకు తీసి రైతులకు సహాయం చేయవచ్చు. మిత్రాకమిటీ రిపోర్టు అమలులోకి వచ్చేలోపల, ఈపని చేసినట్లయితే కొంతవరకు అయినా సానుకూలం చేసినవారం అవుతాము. మంత్రిగారు ఈ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ, ఈ అవకాశం కలుగజేసినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను.

శ్రీ టి. కె. ఆర్ శర్మ: (కర్నూలు) :—అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయాన్ని తమవంటివారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కేంద్ర బడ్జెట్టుమీద డా. కె. యల్ రావుగారు ఒక ప్రశ్నకు జవాబు ఇస్తూ, గోదావరి, కృష్ణా నదీ జలాల విషయం ఇంకా అపరిష్కృతంగానే ఉంది అని చెప్పారు. తమసమస్యను సంపూర్ణముగా పరిష్కారం చేయడానికి ఇంకా ఆలస్యం అవుతుందని చెప్పారు. కాని క్రొత్తగా మైసూరు రాష్ట్ర ప్రాంతంలో కొన్ని ప్రాజక్టుల కట్టుకోవడానికి అనుమతించడం జరిగింది. దీనివల్ల ఆంధ్ర ప్రభుత్వానికి ఇచ్చిన కోటాకు ఏమీ అంతరాయం కలుగదని చెప్పారు. అయినప్పటికీ తమసమస్య ఎక్కడ ఉందో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. నదీ జలాల విషయంలో మనకు జరిగిన అన్యాయాన్ని, ఈ శాసనసభా వేదికనుంచి, ఇతరత్రా ఆందోళన జరిపాము. ఆ చరిత్ర మన అందరికి తెలుసును. దానిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాము. [illegible] ప్రాజక్టు [illegible], పంటలు పండించడానికి, నీళ్లు ఇవ్వాలని, పంట అభివృద్ధి చేయాలని తలంపుతో, ఆ ప్రాజక్టు [illegible] చేబట్టితే ఎట్టి ఆటంకాలురావు. అలాగాక రాజకీయ వ్యవహారాలకోసం [illegible] వాటి ప్రధానలక్ష్యం నెరవేరదు. దానివల్ల సత్ఫలితాలురావు. [illegible] [illegible] [illegible] లెవెలు చానల్, రాజోలిబండ కాల్వల క్రింద, [illegible] [illegible] irrigated dry ఉంది. దానికి నీళ్ళు కట్టుకోవడానికి [illegible] అయినట్లు క్రమంగా develop [illegible] సక్రమంగాలేదు. ఈవిషయం ప్రభుత్వానికి తెలుసు. [illegible] ఈ [illegible] దృష్టికి తెస్తున్నాను. ఈ T.B.P. Low level [illegible]

irrigated dry చేశారు. దాని గురించి ఎందరో అర్జీలు పెట్టుకొన్నారు. అది తీసివేయడానికి ప్రభుత్వానికి ఇష్టం లేకుండా పోయింది. క్రొత్తదానికి చేర్చడానికి ఎట్టి పరిశీలన జరగడంలేదు. కర్నూలు జిల్లాలో ఎత్తిపోతల పథకాలలో ఏర్పడిన పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

ఒక ఉదాహరణ ఇస్తాను. 'మీ పొలాలను మేము exclude చేయిస్తాము, ఎకరానికి వంద రూపాయలు ఇవ్వండి' అని, 'మీ పొలాలను ఆయకట్టులో include చేయిస్తాం, ఎకరాకు వంద రూపాయలు ఇవ్వండి' అని ఈవిధంగా గ్రామ గ్రామల్లోనూ వేల రూపాయలు వసూలుచేసి, ఆ పొలాలను [illegible] చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం గమనించవలసివుంది. దీనికి ఇంకొక ఉదాహరణ ఇస్తాను. బ్రాంచి కెనాల్ క్రింద 536 ఎకరాల పల్లెర్లమూడి పొలానికి inclusion proposal వచ్చి 8 ఏళ్ళయింది. దానికి alternative గా ఇనాం గ్రామంలో వుండే దాన్ని చేర్చమని వాళ్ళు అర్జీలు పెట్టుకున్నారు. ఈ సంవత్సరం నీళ్ళు ఇవ్వడానికి temporary గా పర్మిట్ ఇవ్వడానికి ప్రభుత్వాన్ని అర్జీపెస్తే, అక్కడి Executive Engineer, నీరు పారుతుంది. 536 ఎకరాలకూ నీళ్ళు వాడుకోవచ్చు. అందువల్ల ఈ పొలాలకు ఇవ్వగలుగుతాం అని చెప్పారు. కాని నీరు ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదంటే మాకు వద్దు అంటున్నారని, Superintending Engineer గారు నాకు చెప్పారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, నీళ్ళు ఇవ్వడానికి, ఆయకట్టు చేర్చడానికి రాజకీయాలతో సంబంధం పెట్టుకుని, వర్గమో, గ్రూపో, పార్టీయో ఏర్పడి ఈవిధంగా చేయడం ప్రారంభిస్తే, ఈ ఇరిగేషను ప్రాజెక్టుల ఉపయోగం ఎంతవరకూ ప్రజానీకానికి లభించగలుగుతుందనే విషయం ఆలోచించమని మనవి చేస్తున్నాను. కె.సి. కెనాల్ క్రింద రెండవ పంటకు నీళ్ళు ఇచ్చినారు. కాని ఈరోజు నీళ్ళులేవు. ఇంతకు ముందు K.C. కెనాల్ క్రింద వుండే ఆయకట్టు డెవలప్ కానటువంటి పరిస్థితులలో ఆయకట్టులో లేనటువంటి పొలాలకు నీళ్ళు ఇస్తూ వచ్చారు. రాజకీయ వత్తిళ్ళవల్ల, పెద్దపెద్ద వాళ్ళు వచ్చి చెప్పుకోవడంవల్ల ఆయకట్టులో లేని పొలాలకు రెండవ కారుకు నీళ్ళు ఇవ్వడం జరిగింది. అందువల్ల ఆయకట్టులో న్యాయంగా రెండవ [illegible] పండించుకునే హక్కువున్న వాళ్లకు నీళ్ళు లేకుండా పోయినాయి. ఆ పొలాలకు రెండవపంటకు నీళ్ళు పారే పరిస్థితులు లేవని తెలియచేస్తూ మూడుదినాల క్రిందట నాకు ఒక తంతి వచ్చింది. ఈ విధమైన అవకతవకలు జరుగుతూ, ఇరిగేషను పథకాల విషయంలో political interference వున్నట్లయితే ప్రజానీకానికి ఏలాంటి ఉపయోగం వుండదని నేను మనవిచేసుకుంటున్నాను.

గోదావరి బారేజి విషయం ఇంతకుముందు కొందరు మిత్రులు మాట్లాడినారు. బారేజీ విషయంలో [illegible] రిపోర్టును ఈ రోజునే మాకు అందజేశారు. దాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే అవకాశంలేదు. ఏది ఎట్లావున్నా వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు గోదావరి బారేజి కట్టడానికి అక్కడ వుండే రైతులు ఉద్యమించినా, ప్రభుత్వం చేయాలని అనుకున్నా, చేయలేని పరిస్థితిలో, కట్టడానికి ఆటంకాలు వున్నట్లు, అందరూ భావిస్తున్నారు. అటువంటి ఆటంకాలు ఏమి వున్నా వాటిని తొలగించే విధంగా ప్రభుత్వం ఆలోచించి దాన్ని సత్వరం చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ పూట సమావేశాన్ని రెండు గంటలనుండి రెండున్నర గంటలకు పెంచారు గనుక, నాకు మొదట ఇచ్చిన ½ గంట కాలాన్ని, అదేమాదిరిని బట్టి పెంచాలని కోరుతూ నా concluding speech ని ప్రారంభిస్తున్నాను.

నీటిపారుదలశాఖా మంత్రిగారు నాలుగు డిమాండ్లను ప్రవేశ పెట్టారు. ఈ నాలుగు డిమాండ్లు మొత్తం రు. 50,91,56,200 లకు సంబంధించినవి. ఒక్క ప్రతిపక్ష సభ్యులే కాకుండా, అధికార పార్టీకి చెందిన కాంగ్రెసు సభ్యులు కూడా, మొదట ఒక వాక్యంలో "వ్యవసాయశాఖా మంత్రి గారు ప్రవేశ పెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాం" అని చెప్పి, ఆ తరువాత తుదివరకూ తమ నియోజక వర్గంలో, తమ తాలూకాలో, తమ జిల్లాలో నీటి పారుదల సౌకర్యాలు ఎంత అధ్వాన్నంగా వున్నాయో చెబుతూ ఎన్నో కథలు చెప్పారు. పోతుల గుర్నయ్య గారు దుఃఖ స్వరంతో చెప్పినట్లు నేను అర్థం చేసుకున్నాను. అంతటి అధ్వాన్న పరిస్థితులు వుండడం వల్లనే అధికార పార్టీకి చెందిన సభ్యులుకూడా ఎన్నో విషయాలు వివా దృష్టికి తీసుకు వచ్చారు. ప్రతి పక్షం వారు ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ప్రచారం కోసం విమర్శిస్తున్నారని అనుకోవచ్చు—శ్రీ సుబ్బారెడ్డిగారు. కాని తమ పార్టీ సభ్యుల మాట ఏమిటి? ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో చెరువులు, కాలువలు గండ్లు పడిపోయి ఎంతో అధ్వాన్న స్థితిలో వున్నాయి. దేవరకొండ నియోజక వర్గానికి చెందిన పెద్దయ్యగారు నాలుగు చెర్ల గుంటల్ల విషయం చెప్పారు. 46 సంవత్సరాల క్రిందట నైజాం ప్రభుత్వం వున్నప్పుడు వాటికి గండ్లు పడితే యింతవరకూ ఆ గండ్లు వేయించలేదు. 18 సంవత్సరాలు ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్న ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఈ పద్దెనిమిదిసంవత్సరాల నుంచీ ఆ గండ్లు వేయించలేదు. నీటి పారుదల సౌకర్యాలు యింత అధ్వాన్న స్థితిలో వున్న కారణంగానే ఈ నాడు దేశంలో కరువు కాటకాలు వచ్చాయనే విషయంలో వేరే చెప్పనక్కర లేదు. ప్రతి సంవత్సరం వందల కోట్ల విలువగల ఆహార ధాన్యాలను విదేశాల నుంచి తెప్పించు కోవలసి వస్తున్నది. గత 18 సంవత్సరాలలోనూ దాదాపు 200 కోట్లు విలువగల ఆహార ధాన్యాలను విదేశాల నుంచి తెప్పించుకున్నాం. ఆ డబ్బును మన దేశంలోనే ఖర్చు పెట్టినట్లయితే నాగార్జున సాగర్ ప్రాజెక్టులాంటి ప్రాజెక్టులు 20 కట్టుకునే వాళ్లం; మనకు విదేశాలకు తిండి గింజలు పంపగలిగే స్థితిలో వుండే వాళ్లం. కాని ప్రభుత్వం అవలంభించిన ఈ దివాళా కోరు విధానాల వల్లనే మన దేశంలో తిండిగింజల కొరత ఏర్పడింది. మూడు పంచవర్ష ప్రణాళికలు ముగించుకున్నాం. మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి మనదేశం స్వయం పోషకం కాగలదని మన ప్రణాళికా రచయితలు వ్రాశారు. అవన్నీ కూడా కాగితాల మీదే వుండి పోయాయి. ఇప్పుడు కేంద్ర ఆహార శాఖమంత్రి సుబ్రహ్మణ్యంగారు, 4 వ ప్రణాళికాంతానికి ఆహార విషయంలో మన దేశాన్ని స్వయం పోషకం చేసుకో గలుగుతాం అంటున్నారు. అవన్నీ చాలా పవిత్రమైన ఆశయాలు, అలా అంటూనే రెండోవైపు ఆహార ధాన్యాల కోసం బిక్షాటనకు అమెరికా చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. కోటి యాభై లక్షల టన్నుల ఆహార ధాన్యాలు కావాలని ఆయన అంటే, అమెరికా ప్రెసిడెంటు రెండు వందల కోట్లు యిస్తాం అంటూంటే ఈయన చంకలు ఎగరేస్తున్నాడు. దేశాన్ని ఆహారం విషయంలో స్వయంపోషకత్వం చేయడానికి మీరు అవలంభించినది విధానం సరైంది కాదని యిప్పటికైనా, 15 సంవత్సరాల తరువాతనైనా, చతుర్థ ప్రణాళికను రచించు కుంటున్న ఈ దశలోనైనా మీరు గ్రహించకపోతే మాత్రం దేశం అధోగతి పాలై పోతుంది P.L.480 ఒప్పందం క్రింద యింతవరకూ సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో అగ్రిమెంటు చేసు కుంటూంటే, యిప్పుడు ప్రతినెలకూ చేస్తారట. వారు చెప్పే షరతులకు యిందిరా గాంధిగారు అంగీకరిస్తేనే అవి యిచ్చేటటువంటి పరిస్థితులు వున్నాయి. వాళ్ల షరతులకు మనం అంగీకరించి ఎందుకూ పనికిరాని, పుచ్చి పోయిన గింజలను తినవలసి వస్తుంది. ఒక వైపు పాకిస్థాన్‌కు మంద

ఒకడు హెచ్చరిక చేయకుండా 18 సంవత్సరాలనుండి వస్తుయున్నా, ఎన దేశం మీదకు దాడి చేస్తాంటే అమెరికా దగ్గరకు భిక్షాటనకు వెళ్ళడం ఎంత మాత్రం క్షంతవ్యం కాదు. కనుక ప్రభుత్వం ఈ దివాళా కోరు విధానాలను మార్చుకొని, నూతన విధానాలను అవలంభించాలని, దేశాన్ని స్వయం పోషకం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ 18 సంవత్సరాలలోనూ 200 కోట్ల రూపాయలు విలువగల ఆహార ధాన్యాలను ఇతర దేశాల నుండి తెప్పించుకున్నామని అన్నారు. ఇక ముందైనాగాని క్రమమైన ప్రణాళికలు వేసి అధికాహారోత్పత్తిని కల్పిస్తున్నారా అంటే అటువంటి దేమీ ఈ బడ్జెటులో లేదు. నీటి పారుదల సౌకర్యాలు కల్పించే విషయంలో వారు యిచ్చిన బడ్జెటు ఉపన్యాసంలో కాని, వారు యిచ్చిన పుస్తకాలలోగాని ఎక్కడా కనిపించడం లేదు. ఈ డిమాండుకు సమాధానం చెప్పేటప్పుడైనా ఆ విషయం చెబుతారని ఆశిస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు భారత దేశంలో పెద్దకోవకు ప్రాజెక్టు. ఈ సంవత్సరం జూన్, జూలై మాసం వరకూ 15 లక్షల 79 వేల ఎకరాలకు నీరు ఇస్తాము అని అంటున్నారు. నీరు మాత్రం ప్రాజెక్టులో వుంటుంది. కాని ప్రాజెక్టునుండి 5 లక్షల, 79 వేల ఎకరాలకు నీరు వప్పై చేయలేరని నేను గంటా పథంగా చెప్పగలను. ఇంకా వాయిదు మాసాలు టైము వుంది. అప్పుడు మేము చూడకపోము ట్రాక్టర్లు రాలేదని, బుల్‌డోజర్లు రాలేదని లెవలింగు చేయలేక పోయినామని ఏవో కారణాలు చెప్పి మీరు పశ్చాత్తాపపడడం కూడ మేము చూస్తాం.

శ్రీ ఎ. పి. మల్లారెడ్డి.— కొంచెం సరిగ్గా అర్థం చేసుకోండి మేము పొటెన్షియల్ క్రియేట్ చేస్తాం అన్నాం. అది ఉపయోగించుకునేది రైతులు.

[Sri B. Srirama Murthy in the Chair]

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—పొటెన్షియల్ క్రియేట్ చేయడంలో మీ ఘనత ఏమీలేదు. 5 లక్షల 79 వేల ఎకరాల భూమిని లెవలింగు చేయడానికి రైతాంగానికి కావలసిన ట్రాక్టర్లు, బుల్డోజర్లు సప్లై చేస్తే అప్పుడు మీ గొప్పతనం వుంటుంది Potential create చేస్తాం అని మీరు గొప్పగా చెప్పుకోవలసిన అవసరంలేదు. 'నాగార్జున సాగర్ ప్రాజెక్టు అయిపోతున్నది, 5 లక్షల 79 వేల ఎకరాలకు నీరు ఇస్తారు ఈసంవత్సరం కొన్ని లక్షల టన్నుల ధాన్యం పండిస్తారు అని అక్కడ కేంద్రంలో K.L. రావుగారు చెబుతున్నారు, ఇక్కడ మీరు చెబుతున్నారు. మీరు అట్లా చేయలేనప్పుడు అటువంటి ప్రకటనలు చేయకండి. Potential create చేయడంలో గొప్పతనం లేదు 5 లక్షల 79 వేల ఎకరాల భూమిని సేద్యంలోకి తీసుకు వచ్చేదానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీరు చేసిన ప్రకటనలకు విలువ కలిగి మీకు గౌరవం దక్కుతుందని చెబుతున్నాను. పోచంపాడు ప్రాజెక్టుకు ఒక కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఆ కోటి 20 లక్షల రూపాయలైనా ఖర్చు పెడతారని నేను అనుకోను. అక్కడ వున్న machinery ని, staff ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. Developing committee presiding member అయిన పి నరసారెడ్డి గారు పోచంపాడు ప్రాజెక్టు సబ్ కమిటీ అధ్యక్షులు ఆయన కూడా చెప్పారు. అందుకని ఈ కోటి 20 లక్షల రూపాయలు ఈ సంవత్సరం ఖర్చు పెడతారని నాకు ఏమాత్రం నమ్మకంలేదు. పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణా ప్రజ్ఞాపేదప్పైన ప్రాజెక్టు, హైదరాబాదు ప్రభుత్వం వున్నప్పుడూ.

నైజాం ప్రభుత్వం ఉన్నప్పుడూ గోదావరి నార్త్ కెనాల్ ప్రాజెక్టు అని ఒక స్కీము వేసినారు. 115 కోట్ల రూపాయల అంచనాతో 20 లక్షల ఎకరాల భూమిని సేద్యంలోకి తీసుకు రావడానికి సమగ్రమైన plan వేశారు. బూర్గుల రామకృష్ణారావుగారు ఉన్నప్పుడే ఈ స్కీమును వేసినారు. ఇంతలో ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాత దీనికి ఎగనామం పెట్టారు. కృష్ణా, గోదవరీ నదీ జలాల తగాదావల్లనూ, ఇతర కారణాల వల్లనూ, ప్రభుత్వం అవలంభించిన అనుసర్తన విధానాల వల్లనూ దీన్ని 39 కోట్ల 85 లక్షల స్కీము వరకూ తగించారు. పోనీ ఆ మొత్తాన్నైనా గత మూడు పంచవర్ష ప్రణాళికలలోనూ ఖర్చు పెట్టారా? ఏదో కనికన్ను తుడిచి నట్టు 10 లక్షలు, 20 లక్షలూ కేటాయించడం, వాటిని ఖర్చు పెట్టక పోవడం జరుగుతోంది. టెక్నికల్ శాంక్షన్ లేదనీ, ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షను లేదనీ, యితర దేశాల నుంచి మిషనరీ రావడం లేదనీ, ఒకవేళ యివన్నీ వున్నా డబ్బు లేదనీ చెబు తున్నారు. గత సంవత్సరం ఈ ఏ. సి. సుబ్బారెడ్డిగారే తెలంగాణా రీజనల్ కమిటీని కోటి రూపాయలు యిమ్మని ప్రాధేయపడ్డారు. ఆ కోటి రూపాయలూ యిస్తే బయటనుండి మిషనరీ తెప్పించి పోచంపాడు ప్రాజెక్టు కడతామనీ కోరారు. మీ కోరికను మేము తోసి పారేశాము. నిన్న మిమ్మల్ని ఉక్కు మనిషి అన్నారు ఎవరో! కాని మీరు ఉక్కు మనిషికాదు. బోలు మనిషి. లోతుపాతులు తేలీకుండా అది చేయమనీ, యిది చేయమనీ ఇంజనీర్లకు ఆర్డర్లు పాస్ చేస్తారు. ఆ రోజుల్లో నైజాం కూడా యిటువంటి విలువలేని ఫర్మానాలే యిస్తూవుండేవాడు. ఈ పోచంపాడు ప్రాజెక్టుకు పెద్ద చరిత్ర వుంది. ఆ చరిత్ర నేను వ్రాసిందికాదు. ఇప్పుడు మీ ఆర్థిక మంత్రిగా వున్న చెన్నారెడ్డిగారే 1959 లో Presiding member హోదాలో ప్రభుత్వానికి ఒక రిపోర్టు సమర్పించారు. నాలుగవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆ రిపోర్టులో వుంది. ఆ రిపోర్టు ప్రయివేటు వ్యక్తులు సమర్పించింది కాదు. మీ ప్రక్కన కూర్చున్న ఆర్థిక మంత్రి చెన్నారెడ్డిగారు సమర్పించిన రిపోర్టు. దానికి ఏ గతి పట్టింది అని నేను అడుగు తున్నాను. పోనీ first phase తగ్గించి ఆ 39 కోట్ల రూపాయలకైనా చతుర్థ ప్రణాళికలో ఖర్చు పెట్టి పూర్తి చేస్తామని మీరు హామీ యిస్తారా అని అడుగుతున్నాను. ఇప్పుడు మంత్రులుగా వున్న పి. వి. నరసింహారావు, లక్ష్మీనర్సయ్య, హైకోర్టు జడ్జిగావున్న గోపాల్‌రావు ఎక్బోటెగార్లు సమర్పించిన సమగ్రమైన రిపోర్టును బుట్టదాఖలు చేసి ఈ ప్రాజెక్టుకు కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం క్షంతవ్యం కాదు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు అక్కడి మంత్రులూ, యిక్కడి మంత్రులూ పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకుంటామని అగ్రిమెంటులో వుంది. ఈ విషయంలో ఒక్క మంత్రిగారికే కాకుండా మొత్తం మంత్రివర్గాన్నే చాలెంజ్ చేస్తున్నాను. తెలంగాణా మంత్రులు పదవులకు ఆశించి పిల్లికూనలుగా అక్కడ కూర్చున్నారు. అనాడు మీరు సమర్పించిన రిపోర్టులో ఒక్క అంశమైనా అమలు జరుగనప్పుడు మీరంతా రాజీనామా యిచ్చి బయటకు వస్తే మీ ప్రతిష్ఠ నిలబడుతుంది. అలా కాకుండా మంత్రి పదవులే మీకు ప్రధానమ్ము అనుకుంటే ఆ పదవుల్లో మీరు ఎన్ని రోజులు వుంటారో నేనూ చూస్తాను.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి :—అంత కోరికగా వుంటే మీరు రాజీనామా చేసుకోండి. నన్ను రాజీనామా చేయమంటారేమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తెలంగాణా మంత్రుల విషయం వారు చెబుతున్నారు.

శ్రీ ఏ. రామచంద్రారెడ్డి :—తెలంగాణా మంత్రులు రాజీనామా పెడితే మీరూ పెట్టవలసి వస్తుంది. పెట్టకపోతే చూద్దాం అన్నారు. 1960లో చెన్నారెడ్డి గారితో సహా సబ్‌కమిటీలో వున్న సభ్యులు ఢిల్లీకి పోయారు. అప్పుడు నీటి పారుదల మంత్రిగా వున్న హాఫీజ్ అహమ్మద్ ఇబ్రహీం గారితోనూ, ప్లానింగ్ కమీషను మెంబరు అయిన త్రివేదీ గారితోనూ మాట్లాడినారు. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఈ పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి మేము తగు చర్యలు తీసుకుంటాము అని 1960లో అభయం యిచ్చారు. అటువంటి ప్రాజెక్టు విషయంలో యింత నిర్లక్ష్యం చేస్తే మా తెలంగాణా మంత్రులు మంత్రి వర్గంలో వుండికూడా ఏమీ చేయలేక పోతున్నారు. ఈ విధంగా వారు ఎంత కాలం పదవుల్లో కూర్చుంటారో చూడ దలిచాం. ఇక రాజోలిబండ విషయం చూస్తే—అది నైజాం సర్కారు వున్నప్పుడే ఆలోచించ బడింది. అటువంటి ప్రాజెక్టును 15 సంవత్సరాలు మీ ప్రణాళికల తరువాతకూడా, ఆ చిన్న ప్రాజెక్టు క్రింద వుండే 88 వేల ఎకరాల భూమిని సేద్యంలోకి తీసుకురాలేక పోయినా ఏవో గొప్పలు చేస్తున్నట్లు మీరు చెప్పుకుంటున్నారు. కడం ప్రాజెక్టు ప్రథమ ప్రణాళికలో తీసుకున్నారు. నిర్మాణం పూర్తి అయిన ఆరు మాసాలలో గంగా ప్రవాహానికి గురై గంగలో కలిసి పోయింది. దాని పునర్నిర్మాణం చేస్తామనడం జరుగు తున్నది. దీని వల్ల 85 వేల ఎకరాలు సాగవుతుందని చెబుతున్నారు. దేశంలో కరువు, కాటకాలు యేర్పడు తున్నాయి. ఆహారం అడిగిన వారిని జైళ్లలో పెడుతున్నారు. ఆహార సమస్యను పరిష్కరించాము, అంతా బాగానే వుందని అంటూవుం టున్నారు సుబ్బారెడ్డిగారు. బెంగాల్‌లో, కేరళలో ఏమి జరుగుతున్నదో చూడండి. మనవంతు కూడా వస్తుంది.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి :– తలరాయ ఊపితే ఊపవచ్చు. మీరు balance పోయి క్రింద పడతారు జాగ్రత్త.

శ్రీ ఏ. రామచంద్రారెడ్డి :—తెలియని ప్రాజెక్టులు వున్నాయి. మూసీ నదిపై 22 ఆనకట్టలున్నాయి. నైజాం కాలంలో సాలార్‌జంగ్ నిర్మించారు. అప్పటి నుండి ఈనాటివరకు ఒక్క పైసా వాటిపై ఖర్చు పెట్టలేదు. ప్రతి ఆనకట్ట క్రింద వేల ఎకరాల భూమి వుంది. 1959లో ప్రశ్నవేస్తే, వాటి పునర్నిర్మాణానికి పూనుకుంటామని అన్నారు. Tenders పిలిస్తే యెవరూ రావడం లేదన్నారు. ఇప్పటికైనా వాటి నిర్మాణానికి పూనుకుంటే బాగుంటుంది. 7,8 లక్షలతో పూర్తి అయ్యేవని అది. గత 25 సంవత్సరాల నుంచి వీటి నిర్మాణానికి పూనుకోవడం లేదు. తెలంగాణా జిల్లాలన్నింటిలో పందలకొలది చెరువులు గండ్లు పడివున్నాయి. నల్లగొండ జిల్లాలో 700 చెరువులు గండ్లుపడి వున్నాయి. గత శాసన సభా సమావేశ సమయంలో మంత్రిగారు పిలిచినపుడు చెప్పాము. వారు C.E. ని, E.E. ని పిలిచి చెప్పడం జరిగింది. దానివల్ల లాభం లేకుండా వుంది. నైజాం పరిపాలనలో, మంత్రివర్గం లేకపోయినప్పటికి, అప్పుడు నిర్మింప బడినవి చెక్కుచెదరకుండా వున్నాయి. కడెం డాముగాని, నాగార్జున సాగర్‌వద్ద కట్టిన bridge కట్టిన ఆరు మాసాలలోనే కూలి పోయినవి. నాగార్జున సాగర్‌కు వచ్చాయి చేసిన సిమెంటును లారీలలో తరలించుకు పోతున్నారు. అంతేకాని వారిని police వారు పట్టుకు వచ్చి మిర్యాలగూడెం court లో చలాన్ చేస్తుంటే, courts వారిని వదిలి వేస్తున్నాయి. మూసీ, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు వాసిరకం సిమెంటు proportionate గా తీయకపోతే కడెం ప్రాజెక్టుకు జరిగిన ప్రమాదం సంభవిస్తుందనేది.

మంత్రివర్గం ఆలోచిస్తున్నదా ? P.W.D. ఉద్యోగస్థులను పట్టుకుని contractors ఆ విధంగా చేస్తున్నారు. అందరకూ తెలిసిన విషయమే. అయినప్పటికీ ప్రభుత్వ పక్షం వారు చెప్పారు. బయటికి వెళ్లిన తరువాత ఫలానా సమస్యలను లేవదీయండని చెప్పడం జరుగుతున్నది. వారికి ధైర్యం లేదు. అది లేనిచో దేశానికి భవిష్యత్తు లేదు. ఇక్కడ చెప్పే శక్య సాహసాలు లేకపోయినా, కాంగ్రెసు పార్టీ సమావేశంలో అయినా చెప్పరు. కాంగ్రెసులో కూడా దేశ భక్తులున్నారు. ఏమైనా మాట్లాడితే రాబోయే elections లో ticket యిస్తారో లేదో అని మరితర కారణాలవల్ల పిల్లికూనల లాగా కూర్చుంటే దేశానికి భవిష్యత్తు లేదు. మీ నిజాయితీని పాటించుకొనమని కాంగ్రెసు సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. రాయలసీమ తెలంగాణా పరిస్థితుల గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఈ రెండు ప్రాంతాలలో భూగర్భ జలాలు వున్నాయి. నిస్సారం సమితిలో బావులు లేవు. Boring machines ద్వారా అక్కడ బావులు తీసిన తరువాత 500 రూపాయలుండే పొలం ఈ రోజు 2000 రూపాయల వరకు పెరిగింది. భూగర్భజల సర్వే చేయించిన పక్షంలో తెలంగాణాలోనూ, రాయలసీమలోను వస్తున్న కరువు కాటకాలను దూరం చేయగలుగుతాము. తద్వారా మూడు పంటలు పండించవచ్చు. ఆహార కొరత తీర్చుకొనడమే కాక, ఆదాయాన్ని పెంచుకొనే అవకాశం యేర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వం దాదాపు 75 lift irrigation schemes ను మంజూరు చేసినది. కావలసినంత డబ్బు యిస్తానంటే, దానిని ఉపయోగించుకొనే స్థితిలో లేదు యీ చేతకాని ప్రభుత్వం. Oil engines ద్వారా, electric motors ద్వారా వ్యవసాయం అభివృద్ధి చేసుకొనడానికి వీలు వుంటుంది. కిరసిన్, డీజెల్ కావాలి. సప్లయి చేసే Agents అనేక మంది దేశంలో వున్నారు. Black marketeers అగుటవల్ల వారు సప్లయి చేయలేక పోతున్నారు. అందువల్ల engines మూల పడుతున్నాయి. నల్లగొండ జిల్లాలో 5 వేల యింజన్లు వున్నాయి. 40,50 మైళ్ల నుండి రైతులు వస్తుంటే వారికి రోజుకు ఒక్క డబ్బా యిస్తున్నారు. అది ఒక రోజుకు చాలదు. కనుక వారు ప్రతి రోజూ అంత దూరం రావలసి వస్తున్నది. ఇందుకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ orders బుట్ట దాఖలు చేసి బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటే వారిపై చర్యలు తీసుకోవడం లేదు. భువనగిరిలో Indian oil Corporation Agent వీరకాంతం ఇంద్రసేన రెడ్డి 26,000 లిట్టర్ల కిరసనాయిలు, జూన్ 20న బ్లాక్‌మార్కెట్లో అమ్మటం జరిగింది. వ్యవసాయ మంత్రి బలరామిరెడ్డిగారి దృష్టికి, S.P., D.S.P. collectorsకు స్వయంగా రిపోర్టు యిచ్చాము. ఈ నాటి వరకు చర్య తీసుకొనలేదు. orders ను అమలులోకి తీసుకు వచ్చేందుకు తగిన యంత్రాంగాన్ని నిర్మించాలి. తిండిగింజలు సప్లయి చేస్తామంటున్నారు. కాని మీ ప్రకటనలకు, చేతలకు ఎక్కడా పొంతన లేదు. నమ్మశక్యం కాని ప్రకటనలు చేస్తున్నారు. ఈలాంటి వాగ్దానాలు చేస్తుంటే ప్రజలు క్షమించరు. అన్నదాత అని బ్రహ్మానంద రెడ్డిగారికి బిరుదు యివ్వగానే, ఆయన చంకలు ఎగుర వేస్తున్నారు.

ఎక్కడకు పోయినా, ఢిల్లీకి పోయినా, అన్నదాత అన్నదాత అంటారట ! అందరు మంత్రులూ, ముఖ్యమంత్రులూ 'అన్నదాత' అంటే ధాన్యం పంపిస్తారని వారు తమ స్వంత ప్రయోజనంకోసం ఆ విధంగా ఉంటే ఈయన ఉబ్బి తబ్బిబ్బయి మైసూరుకు, కేరళకు బియ్యం పంపిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయ దారులు కష్టపడి చెమట ోడ్చి పండిస్తే వారియొక్క అవసరాలు, మన రాష్ట్రములో కరువు

ప్రాంతాల పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని వీరికి పన్నులు వేస్తే బాగుంటుంది గాని అర్థగోలుగా ఇతర రాష్ట్రాలకు పంపిస్తే వారి ప్రమాదానికి లోను అవుతారని మనవి చేస్తున్నాను.

Sri Tenneti Viswanatham:—Just I want to know one thing. I see from the agenda circulated here that the reply of the hon. Minister will be given tomorrow morning. The understanding yesterday when we agreed upon for the evening session was that the reply should be over and the voting should take place next day because many of the members would not be present. Now something has happened I am told that the Chief Whip did not consult even the Leader of the Opposition in changing this. I suggest that you will have to say something about it to the Chief Whip.

శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు:—ఈరోజు మధ్యాహ్నం సెషన్ పెట్టడానికి ఒప్పుకొనలేదు, నా కన్సెంట్ లేకుండ జరిగింది. అటువంటప్పుడు అపోజిషన్ లీడర్‌తో నేను కన్సల్ట్ చేయలేదనేది సరైనది కాదని మనవి చేస్తున్నాను.

Sri Tenneti Vreswanatham:—It is the duty of the Chief Whip to find out what is happening and if he is not made aware of what is happening, it is much better he does not attend this House. On the other hand when once it has come to his knowledge that the change in the programme is likely to take place, it was only proper on his part to have consulted the opposition. That is what I said. But he says that 'I was not even consulted.' It is true. But when once he came to know about it, it was his duty to go and consult the opposition. That is one of the chief privileges of the Chief Whip and he should not loose his privilege. But I would request you to formulate some traditions in this matter, otherwise everything will be in a state of uncertainty.

Sri A. C. *Subba Reddy*:—Sir, it is noted for future guidance.

[Mr. Deputy Speaker in the Chair]

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—రాయలసీమ కరువుకు పుట్టినిల్లని చెప్పనవసరం లేదు. చిన్నచిన్న ప్రాజెక్ట్స్ చెరువులు, కుంటలు వగైరా తీసుకోవాలంటే 1.5 రిటరన్ వస్తేనే తీసుకుంటామని ఒక సూత్రం పెట్టుకున్నారు. ఆ రోజుల్లో ఇంగ్లీషు వారు వ్రాసిపెట్టిన జి.ఒ.లు దృష్టిలో పెట్టుకు follow అవుతున్నారుగాని దేశకాల పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చేయడంలేదు. కనీసం, famine areas లో 1.5 అనేది తీసివేసి 1. return వస్తే చేపట్టాలని, ఈ ప్రభుత్వాన్ని ప్రత్యేకమైన శ్రద్ధ కోరుతున్నాను.

గోదావరి బేరేజి గురించి మన చీఫ్ విప్‌గారు కూడ చెప్పారు. ఆయన మాట్లాడగా నేను ఈ రోజునే విన్నాను. ఎ.సి. సుబ్బారెడ్డి గారు కూడ కన్సెషన్‌కు వెళ్లారు కాని, ఈ బడ్జెటులో ఎందుకు కేటాయించలేదని ఫైనాన్సు మినిస్టరు చీఫ్ మినిస్టరుతో మాట్లాడిన తర్వాత ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టుతామని అన్న మాట కూడ బడ్జెటులో ఏమీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ విప్‌కూడ మాట్లాడారు. గోదావరి బెరేజిక్రింద 10 లక్షల ఎకరాల భూమి ఉన్నది. 10 సంవత్సరాల క్రిందట ఇంగ్లీషువారు కట్టిపోయారు. ఆ కాటన్‌దొర ఏ స్వర్గంలో ఉన్నాడోగాని ఆ ఆనకట్ట కట్టించినందుకు తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి రైతులు ఇంటో అంతో ఉంటున్నారు. అటువంటి ఆనకట్ట వరదదెబ్బకు సరి అవుతోందని ఇక్కడ అసెంబ్లీలోను బయట బహిరంగంలో సభలో చెబుతున్నప్పటికీ ప్రభుత్వం వినుట లేదు. కాంగ్రెసు నాయకులు అన్ని పార్టీలు కలిసి సదస్సులు చేశారు చీఫ్ మినిస్టరు మొదలైన మంత్రులు అంతా వెళ్లారు. చేస్తామని చెప్పారు. కాని ఇందులో మాత్రం గోదావరి బెరేజిని నాల్గవ ప్రణాళికలో చేర్చబోతున్నామని ఉన్నది గాని దానికి డబ్బు కేటాయించలేదు. ఎందువల్లనంటే స్కీము తయారు కాలేదన్నారు. మిత్ర కమిటీ రిపోర్టు మాకు ఇప్పుడు ఇచ్చారు. ఇంకా మేము చూడలేదు. త్వరలో బేరేజి నిర్మాణానికి పూనుకోవాలనే ఉన్నది. రిపేర్చుచేస్తే లాభంలేదు, త్వరలో బేరేజి నిర్మాణానికి పూనుకోవాలని strong recommendation చేశారు. వారు ఎందుకు రికమెండ్ చేసి యీ రిపోర్టు ఇస్తే అది ఈనాడు మా చేతికి వచ్చింది. కాని దీనికి బడ్జెటులో ఏమీ కేటాయించనందుకు గాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఎకరానికి రు. 50 లు చొ. ఇస్తామని అక్కడ రైతులు కూడ ప్రకటించి దాని నిర్మాణం ఈ సంవత్సరం చేపట్టమని కోరారు. ఈ చేతకాని ప్రభుత్వం ఒక సంవత్సరంలో చేయజాలకపోతే రెండు సంవత్సరాలలో చేస్తామంటే రైతులు రెండు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇస్తామంటున్నారు. రైతులు తమ చేతుల్లో పైసలులేక పోయినప్పటికి దేశంలో ఆహార సమస్య తీర్చడానికి తోడ్పడతామని ముందుకు వచ్చినప్పుడు ఈ ప్రభుత్వం నిండు నిద్రలో ఉన్నది. ఈ ప్రభుత్వం వెంటనే పూనుకొనకపోతే గోదావరి ఆనకట్టవరద ప్రవాహానికి గురై కొట్టుకు పోతే మాత్రం బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గం ఉండదు అని ఘంటాపదంగా చెబుతున్నాను. అప్పుడు వీరు ఎక్కడ ఉంటారు? పోలీసు రక్షణలో ఇండ్లలో ఉండవలసి వస్తుంది ఆవిధంగా కావాలని అనడంలేదు; దానికి గురి అయితే ఈ మంత్రివర్గం ఉండదు, ఉండదు, అని ఘంటాపదంగా చెబుతున్నాను. కనుక ఇందులో గోదావరి బేరేజి నిర్మాణానికి కేటాయించాలని ఆఖరులో కోరుతున్నాను.

Sri A. C. Subba Reddy:—The Daniel has come to the judgment.

The House then adjourned till Half Past Eight of the clock on Wednesday, the 9th March, 1966.

APPENDIX

Note on Demands Nos. XXIXXXX,XLTII and XLVIII.

డిమాండు నెం. XXIX—బహుళ ప్రయోజక నదీ పథకాల పెట్టుబడిపై వడ్డీ	రూ. 6,47,29,000
డిమాండు నెం. XXX—నీటిపారుదల	రూ. 11,06 90,400
డిమాండు నెం. XLVII—బహుళ ప్రయోజక నదీ పథకాలపై పెట్టుబడి	రూ. 22,00,14·600
డిమాండు నెం. XLVIII—నీటిపారుదలపై పెట్టుబడి	రూ. 11,37,22,200

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—

అధ్యక్ష మహాశయా:

XXIX—బహుళప్రయోజక నదిపథకాల పెట్టుబడిపై వడ్డీ ఉన్న డిమాండు క్రింద రూ. 6,47,29,000 లకు మించని మొత్తాన్ని, XXX నీటి పారుదల డిమాండుక్రింద రూ. 11,60,90,400 లకు మించని మొత్తాన్ని, XLVII–బహు ప్రయోజక నదీపథకాలపై పెట్టుబడి అన్న డిమాండుక్రింద రూ. 22,00,14,600 లకు మించని మొత్తాన్ని, XLVIII నీటి పారుదలపై పెట్టుబడి డిమాండుక్రింద రూ. 11,37,22,200 లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందని సభవారిని కోరుతున్నాను.

2. ఈ డిమాండులకు సంబంధించిన ముఖ్యాంశాలను వివరిస్తూ, నీటిపారుదల, వరదనివారణ పథకాల విషయంలో ఇప్పటివరకూ సాధించిన ప్రగతిని గురించి, 1966–67 వ సంవత్సరపు కార్యక్రమాన్ని గురించి సభవారికి మనవిచేస్తాను

3. మూడవ పంచవర్ష ప్రణాళిక 31–3–1966 వ తేదీన పూర్తికానున్నది ప్రణాళికలో పెద్దతరహా, మధ్యతరహా కలిపి 62 పథకాలున్నాయి. వాటిలో 41 బకాయి పథకాలు, 18 క్రొత్త పథకాలు కాగా మిగిలిన మూడూ వరద నివారణ పథకాలు. వాటికితోడు నీటి పారుదల ప్రాజెక్టుల సర్వే పరిశోధనలు, భూమిపరిశోధన పరిశోధనా కార్యక్రమంకూడా ప్రణాళికలో చేరివున్నాయి. మూడవ ప్రణాళికలో

చేర్చడానికి ప్రణాళికాసంఘం ఇంతవరకూ ఆమోదించని ఈ క్రింది పథకాలను నాలుగవ ప్రణాళికలో కొత్త పథకాలుగా ప్రతిపాదించడమైంది.

1. వంశధార ప్రాజెక్టు.
2. పనసనందివాడ ప్రాజెక్టు.
3. గుంటూరు చానెలు పథకం.
4. గండిపాలెం ప్రాజెక్టు.
5. కావలి కాల్వ.
6. పులివెందుల ప్రాజెక్టు.
7. నిజాంసాగరు కాల్వ.
8. పెద్దవాగు ప్రాజెక్టు (ఖమ్మంజిల్లా).
9. మూలవాగు ప్రాజెక్టు.
10. సత్నాల ప్రాజెక్టు.

వాటికితోడు ఈ దిగువ పథకాలనుకూడా నాలుగవ ప్రణాళికలో చేర్చడానికి ప్రతిపాదించబడింది అయితే ప్రణాళికకు ఇంకా తుదిరూపమివ్వలేదు.

1. వరదరాజస్వామిగుడి ప్రాజెక్టు.
2. బహుదా రిజర్వాయరు.
3. గాజులదిన్నె ప్రాజెక్టు.
4. చెయ్యేరు రిజర్వాయరు.
5. ఏలేరు రిజర్వాయరు.
6. బైనేరు ప్రాజెక్టు.
7. సోమశిల ప్రాజెక్టు.
8. తుంగభద్ర ప్రాజెక్టు. ఎగువకాల్వ—2వ దశ.
9. గోదావరి బ్యారేజి.
10. ఆంధ్ర రిజర్వాయరు.
11. హల్దీ ప్రాజెక్టు.
12. మద్దవాగు ప్రాజెక్టు.
13. ఒట్టివాగు ప్రాజెక్టు.
14. ఎర్రగుట్టవాల ప్రాజెక్టు.
15. ఎలుగూరువాగు ప్రాజెక్టు.
16. గుడివాగు ప్రాజెక్టు.
17. పెద్దవాగు ప్రాజెక్టు. (నిజామాబాదు జిల్లా)
18. దిగువమూనేరు ప్రాజెక్టు.
19. పెన్‌గంగ ప్రాజెక్టు.
20. పెద్దవాగు ప్రాజెక్టు. (ఆదిలాబాదు జిల్లా)

21. అనుమానిలంక ప్రాజెక్టు. (ఎర్రకాల్వ రిజర్వాయరు)
22. తమ్మిలేరు రిజర్వాయరు.
23. బుడమేరు రిజర్వాయరు.

4. మూడవ ప్రణాళికలో నాగార్జునసాగరు ప్రాజెక్టు మినహా వాటిపై మొదట వేసి చరించిన మొత్తం రూ. 3,123 లక్షలు కాగా దానిని ఇటీవలే రూ. 2,798 లక్షలకు సవరించడమైంది. ఈ క్రింది 22 పథకాలు భౌతికంగా పూర్తయినవి

(ఎ) పెద్దతరహా ప్రాజెక్టులు:—

1. ప్రకాశం బ్యారేజి.
2. గొంపేరు డ్రెయినేజి.
3. రాళ్ళపాడు ప్రాజెక్టు.
4. ఎగువ పెన్నారు ప్రాజెక్టు.
5. భైరవానితిప్ప ప్రాజెక్టు.

(బి) మధ్యతరహా ప్రాజెక్టులు :-

1. నారాయణపురం ఆనకట్ట.
2. వేగవతి ఆనకట్ట.
3. సీతానగరం ఆనకట్ట.
4. నాగావళి కుడికాల్వ.
5. పైడిగాం ప్రాజెక్టు.
6. గంభీరాం గెడ్డ రిజర్వాయరు.
7. బండకట్టు కాలువ రీమోడెలింగు.
8. మల్లిమడుగు ప్రాజెక్టు.
9. కాలంగి రిజర్వాయరు.
10. నక్కలగండి ప్రాజెక్టు.
11. పాలేరు—బిట్రగుంట కాలువ.
12. పింఛా ప్రాజెక్టు.
13. దిగువ సాగిలేరు ప్రాజెక్టు.
14. జట్‌పల్లి ప్రాజెక్టు.
15. కోయిల్‌సాగరు ప్రాజెక్టు.
16. వరవాగు ప్రాజెక్టు.
17. చెన్నరాయస్వామిగుడి ప్రాజెక్టు.

5. మూడవ ప్రణాళికలో 4·08 లక్షల ఎకరాలకు ఆదనపు నీటివసతి ఏర్పడుతుంది కాగా 4·06 లక్షల ఎకరాలకు నీటిని వినియోగించుకోవడం జరుగగలదని ఆశించబడుతున్నది.

6. నాలుగవ ప్రణాళికలో తాత్కాలికంగా ప్రతిపాదించిన మొత్తం వ్యయం రూ. 75 కోట్లు. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదలకు, వరద నివారణకు సంబంధించిన వివిధ పథకాల అమలు కోసం 1966–67 కు రూ. 700 లక్షలు కేటాయించాలని మొదట అనుకొన్నప్పటికి ప్రస్తుత జాతీయ అత్యయిక పరిస్థితిలో నిధుల కొరత వల్ల రూ. 505 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. కనుక 1966–67 లో మూడవ ప్రణాళికలో మిగిలిపోయిన పథకాలకు మాత్రమే నిధులు కేటాయించడం జరిగిందన్నమాట.

7. 1966–67 వార్షిక ప్రణాళికలో ఆయా పథకాల క్రింద ఇంజనీరింగు పరిశోధనలు, ప్రాజెక్టుల సర్వే, పరిశీలనలు, కొత్త ఇన్వెస్టిగేషన్ పథక మొదలైనవి—మహబూబునగరు జిల్లాలో ఉక్కుచెట్టివాగు ప్రాజెక్టు—కాక పెద్ద తరహా మధ్యతరహా నీటిపారుదలకు, వరద నివారణకు సంబంధించిన 25 పథకాలు వున్నాయి.

8. ఈ దిగువ పెద్దతరహా ప్రాజెక్టులు వివిధ నిర్మాణదశలో వున్నాయి.

1. నాగార్జునసాగరు ప్రాజెక్టు.
2. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువకాల్వ.
3. పోచంపాడు ప్రాజెక్టు.
4. వంశధార ప్రాజెక్టు.
5 రాజోలిబండ మళ్ళింపు పథకము.
6. కడం ప్రాజెక్టు.

నాగార్జునసాగరు ప్రాజెక్టు

9. 1964–65 ఉత్తరార్థంలో ప్రవేశపెట్టిన శీఘ్రతర నిర్మాణ కార్యక్రమం ననుసరించి నాగార్జునసాగరు డాము పని కాల్వలపని చురుకుగా సాగుతున్నాయి. ఈ శీఘ్రతర కార్యక్రమం క్రింద 5.79 లక్షల ఎకరాలకు నీటిపారుదల శక్తి కల్పించే నిమిత్తం 1966 జూను నాటికి డామును +495 స్పిల్వే స్థాయికి నిర్మించాలని, ప్రధాన కుడికాల్వ త్రవ్వకపు పనిని 57 వ మైలు వరకు ప్రధాన ఎడమకాల్వ త్రవ్వకపు పనిని 44 వ మైలు వరకు పూర్తి చేయాలని తలపెట్టబడింది. ఈ కార్యక్రమాన్ని అనుసరించి కుడికాల్వ క్రింద 1 నుంచి 10 వరకుగల బ్లాకుల్లోను, కొంత వరకు 11 వ బ్లాకులోను, ఎడమ కాల్వక్రింద 1 నుంచి 6 వరకు గల బ్లాకుల్లోను పాయలు, పిల్ల కాల్వలు త్రవ్వేపని కూడా పూర్తి కావలసివున్నది.

10. ప్రాజెక్టు అంచనాల ప్రకారం మొత్తం పనిని బట్టి చూస్తే డాము రాతిపని కాంక్రీటు పనిలో 85 శాతం ప్రధాన కాల్వల త్రవ్వకపు పనిలో 48 శాతం ఇప్పటికే పూర్తియినట్లు ఖరునైపులా టన్నలు పనులు పూర్తఅయినాయి. పాయలు పిల్లకాల్వల త్రవ్వకం చురుకుగా జరుగుతున్నది. పంటకాల్వల త్రవ్వకంకూడా ప్రారంభమైంది.

11. 1965–66లో, జనవరి 1966 నాటికి ప్రాజెక్టుపై చేసిన వ్యయం రూ. 15.26 కోట్లు. ప్రారంభం నుంచి అప్పటికైనా వ్యయం సుమారు రూ. 100 కోట్లు.

12. 1965–66 వ సంవత్సరంలో నాగార్జునసాగర్‌కి కేటాయించినది రూ 18 కోట్లే ఐనా, రాష్ట్ర ప్రభుత్వం ... ఖర్చు ... రూ 20 కోట్లకు ...

13. ... నాగార్జునసాగరు ... పథకాలు కూడా అప్పుడే ప్రారంభించబడ్డాయి. ఆయకట్టు అభివృద్ధి ... బుల్‌డోజర్ల సహాయంతో భూములను ... పూర్తి చేయ ... రష్యా నుంచి వచ్చిన 21 బుల్‌డోజర్లు ... 19 ..., అమెరికా నుంచి 14 యంత్రాలు త్వరలో రానున్నాయి

14. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో నీరు వదిలేనాటికి భూములను సేద్య యోగ్యం చేసుకోవడానికి రైతులకు ద్రవ్యసహాయం సమకూర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకు రూ 830 లక్షల దీర్ఘకాలిక ఋణాల క్రింద మంజూరు చేయ నిశ్చయించింది. ఇప్పటికే రూ 167 లక్షలు మంజూరు చేయడం కూడా జరిగింది 1966 మార్చి ఆఖరు నాటికి మరో రూ. 159 లక్షలు మంజూరు చేయగలరు. స్వల్పకాలిక పరపతి సమకూర్చే పథకం కూడా పరిశీలనలో వున్నది.

15. 1966–67 వార్షిక ప్రణాళిక 1965–66 ప్రణాళిక కంటె చిన్నది కావడంవల్ల 1966–67లో ప్రాజెక్టు వ్యయం క్రింద రూ. 8.20 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది.

తుంగభద్ర ఎగువ కాల్వ

16. 1.19 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంకోసం 1956–57 లో ప్రారంభించిన ఈ పథకం అంతిమదశలో వున్నది ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన పనులన్నీ చాలవరకు పూర్తయినాయి. వచ్చే వర్షకాలంలోగా పై ప్రమాణం మేరకు పారుదలా వకాశం కల్పించే నిమిత్తం మిగిలిపోయిన పనులను 1966 జూన్ నాటికి పూర్తి చేయడం జరుగుతుంది.

17. ఇందుకు సంబంధించిన పనులను త్వరితంగా పూర్తి చేయడం కోసం భారత ప్రభుత్వం నుంచి రూ. 198 లక్షల అదనపు సహాయాన్నికోరగా ఇప్పటికే రూ. 160 లక్షల మొత్తం విడుదలైంది. మూడవ ప్రణాళికాంతానికి దీనిపై చేయదలచిన మొత్తం వ్యయం రూ. 1,514.93 లక్షలు కాగా ఆంధ్ర బోర్డు ఉభయ ప్రాంతాలలో మిగిలిన పనులన్నింటినీ పూర్తి చేయడం కోసం 1966–67 సంవత్సరానికి రూ. 198 లక్షల పైకం కేటాయించ బడింది.

18. అనంతపురం జిల్లాలో కాటక పరిస్థితు లేర్పడివున్న కారణంగా క్షామ సహాయక కార్యక్రమం క్రింద గుంతకల్లు బ్రాంచికి సంబంధించిన పనులు ప్రారంభించబడినై. వాటిపై రూ. 10 లక్షల ఖర్చింపవలెని సంకల్పించ బడింది. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువకాల్వ 2వ దశలో గుంతకల్లు బ్రాంచి ఒక భాగంగా వుంటుంది.

[illegible]

19. [illegible] 4 [illegible] 13 [illegible] 39 [illegible] 178 [illegible] 4.4 [illegible] 87 [illegible] 4 [illegible] 1965 [illegible]

[illegible]

20. రూ. 1,390 లక్షల వ్యయంతో కొత్తగా [illegible] ప్రారంభించిన పెద్దతరహా ప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 2.97 లక్షల ఎకరాలకు [illegible] ఈ ప్రాజెక్టుపై [illegible] 1966 మార్చి ఆఖరు నాటికి ఈ ప్రాజెక్టుపై రూ. 11.20 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. 1966–67 లో దీనికి కేటాయించబడిన మొత్తం 1 లక్ష రూపాయలు.

రాజోలుబండ మళ్లింపు పథకం

21. 88,000 ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కల్పించడం కోసం తెలంగాణా ప్రాంతంలో మొదటి పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రారంభించిన పెద్ద తరహా ప్రాజెక్టులలో ఇది ఒకటి. దీని నిర్మాణం పూర్తి కావచ్చినది. 28,29 నెంబరు పంట కాలువల పిల్లకాలువల పని చురుకుగా సాగుతున్నది. 67,500 ఎకరాల ఆయకట్టు ఇది వరకే అభివృద్ధి చేయబడింది. 1966 జూన్ నాటికి పూర్తిగా 88,000 ఎకరాలకు నీటి పారుదల అవకాశం కల్పించబడుతుంది. మిగిలిన పనులను పూర్తి చేయడానికిగాను, 1966–67 లో రూ 10 లక్షల మొత్తం ఏర్పాటు చేయబడింది.

కడం ప్రాజెక్టు

22. 48 మైళ్ల పొడవునకు ప్రధాన కాలువ, దాని 10 పిల్లకాలువల త్రవ్వకంతో సహా కడం డాము పునరుద్ధరణకు సంబంధించిన సివిలు పనులు దాదాపు అన్నీ పూర్తిచెయ్యబడ్డాయి. వరదగేట్ల నిర్మాణం పూర్తికావస్తున్నది. 19,300 ఎకరాల ఆయకట్టు అభివృద్ధి చేయడం జరిగింది. 1966 ఆఖరు నాటికి పూర్తిగా 85,000 ఎకరాలకు నీటిపారుదల కల్పించబడుతుంది. 1966-67లో దీనికి రూ. 10 లక్షల మొత్తం కేటాయించబడింది.

మధ్యతరహా పథకాలు

23. పై పెద్దతరహా ప్రాజెక్టు లేకాకుండా, వివిధ నిర్మాణ దశలలోవున్న ఈ క్రింది మధ్యతరహా పథకాలుకూడ 1966–67 ప్రణాళికలో చేరివున్నాయి :

1. కె.సి. కాలువ (కర్నూలు జిల్లా) :—కె.సి. కాలువ రీమోడలింగు పని పూర్తి అయింది. ఆనకట్టు రోడ్డు, కాజవేల నిర్మాణంవంటి ఆయకట్టు అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. 5 కాజవేలపై పని దాదాపు పూర్తి అయింది. 2.88 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటి పారుదల కల్పించడం జరిగింది. మూడవ పంచవర్ష ప్రణాళికా ఆఖరునాటికి రూ. 738.48 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడుతుంది. మిగిలిన పనులు పూర్తి చెయ్యడానికి గాను 1966-67 లో రూ. 12 లక్షలు కేటాయించబడింది.

2. వరాహా రిజర్వాయరు (విశాఖపట్నం జిల్లా) :—భవనాలు, కలుపు రోడ్లువంటి ప్రాథమిక పనులు పూర్తి కావస్తున్నాయి. మట్టిడాముకు స్పిల్‌వే భాగమునకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. మూడవ ప్రణాళిక ఆఖరునాటికి రూ. 14 లక్షలు ఖర్చుకాగలదు. 1966–67లో రూ. 6 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ ప్రాజెక్టువల్ల 5,000 ఎకరాల ఆయకట్టుకు నీటి పారుదల జరుగుతుంది.

3. తాండవరిజర్వాయరు (విశాఖపట్నంజిల్లా) :—దీనికి సంబంధించిన ప్రాథమిక పనులన్నీ పూర్తయినాయి. కలుపుకాల్వలు మెయిలు కాల్వలు స్పిల్వే రెగ్యులేటరు పని జరుగుతున్నది. విశాఖపట్నంలో అయిదవ స్టీలు ప్లాంటు స్థాపనకు రాష్ట్ర క్లెయిము దృష్ట్యా ఈ పథకాన్ని వీలయినంత త్వరలో పూర్తి చెయ్యడానికి ప్రత్యేకమైన కృషి జరుగుతోంది. మూడవ ప్రణాళికఆఖరునాటికి రూ. 46.86 లక్షల మొత్తం ఖర్చు పెట్టడానికి ప్రతిపాదించబడింది. 1966–67 లో రూ. 43 లక్షల మొత్తం కేటాయించబడింది.

4. తొర్రిగడ్డ పంపింగు పథకం (తూర్పు గోదావరి జిల్లా) :— ప్రధానమైన పనులు పూర్తయినాయి. పిల్ల కాలువపై పని, క్రాస్ డ్రైనేజి పనులు జరుగుతున్నాయి. ఈ పథకం క్రింద నీటిపారుదల నిమిత్తం ఇదివరకే నీటిని వదలడం జరిగింది. 9,000 ఎకరాల ఆయకట్టుకు ఇదివరకే నీటిపారుదల వసతి కల్పించడం జరిగింది. 1966 జూన్ ఆఖరునాటికి 15,400 ఎకరాల పూర్తి ఆయకట్టుకు నీటి పారుదల కల్పించడం జరుగుతుంది. మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి రూ. 4,197 లక్షల మొత్తం ఖర్చు పెట్ట బడుతుంది. 1966–67 లో రూ. 2 లక్షల మొత్తం కేటాయించబడింది.

5. జుర్రేరు రిజర్వాయరు (కర్నూలు జిల్లా) :—ప్రాజెక్టు పూర్తి అయింది. 2,300 ఎకరాల ఆయకట్టుకు పూర్తిగా నీటి పారుదల వసతి కల్పించడం జరిగింది. ఇందులో 1,500 ఎకరాల ప్రాంతం ఇదివరకే అభివృద్ధి చెయ్యబడింది. మిగిలిన పనులను పూర్తి చెయ్యడానికి గాను 1966–67లో రూ. 1 లక్ష కేటాయించ బడింది.

6. పట్టిగడ్డ ప్రాజెక్టు (శ్రీకాకుళం జిల్లా) :—[illegible] ఏర్పాట్లు, రోడ్లువంటి ప్రాథమిక పనులు ప్రారంభించబడినాయి. మూడవ ప్రణాళిక ఆఖరునాటికి కాగల వ్యయం రూ. 7.81 లక్షలు 1966–67 కు రూ. [illegible] కేటాయించబడింది.

7. కల్యాణి రిజర్వాయరు (చిత్తూరు జిల్లా) :—ఈపథకానికి ప్రణాళికా సంఘం వారి సాంకేతిక మోదం. రాష్ట్ర ప్రభుత్వంవారి మంజూరు లభించాయి. ప్రాథమిక పనులకు గాను 1966–67 లో రూ. 1 లక్ష కేటాయించబడింది.

8. పంపా రిజర్వాయరు (తూర్పు గోదావరి జిల్లా) :—ఈ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది. మూడవ ప్రణాళిక ఆఖరునాటికి రూ. 9.65 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడుతుంది. 1966–67 లో రూ. 5 లక్షల మొత్తం కేటాయించబడింది.

9. కనుపూరు కాలువ (నెల్లూరు జిల్లా) :—20వ మైలువరకు ప్రధాన కాలువ త్రవ్వకపు పని, ఈ భాగంలో క్రాస్ మేస్త్రీ పనులు చురుకుగా సాగుతున్నాయి. వచ్చే వర్షాకాలంలో ఆయా చెరువులకు నీరు సరఫరా చేయడానికి ప్రతిపాదించబడింది. మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి రూ. 45.87 లక్షల మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి ప్రతిపాదించబడింది. 1966–67 సంవత్సరానికి కేటాయించేమొత్తం రూ. 15 లక్షలు.

10. లక్నాపూరు ప్రాజెక్టు (హైదరాబాదు జిల్లా) :—మట్టిడాము, ఎడమవైపు, కుడివైపు కాలువలపని, చురుకుగా సాగుతున్నది. మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి రూ. 13.20 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడుతుంది. 1966–67 సంవత్సరానికిగాను రూ. 10 లక్షల మొత్తం కేటాయించబడింది.

11. రామడుగు ప్రాజెక్టు (నిజామాబాదు జిల్లా) :—హెడ్‌వర్క్సు, ఎడమ కాలువ నిర్మాణం పూర్తి అయింది. ఎడమవైపు కాలువకు పిల్లకాలువల త్రవ్వకం సాగుతున్నది. కుడికాలువ త్రవ్వకం క్రాసుడ్రైనేజిపనుల నిర్మాణం సాగుతున్నాయి. 3,000 ఎకరాల ఆయుకట్టుకు ఇదివరకే నీటిపారుదల అవకాశం కల్పించడం జరిగింది. 1966 జూన్ నాటికి పూర్తిగా 5,000 ఎకరాల ఆయకట్టుకు నీటి పారుదల కల్పించడం జరుగుతుంది. మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి రూ. 29.37 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడుతుంది. మిగిలిన పనులకుగాను 1966–67లో కేటాయించిన మొత్తం రూ. 2 లక్షలు.

12. పాలివాగు ప్రాజెక్టు (వరంగల్లు జిల్లా) :—డాము, కాలువల నిర్మాణం పూర్తి అయింది. పూర్తిగా 2,900 ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల అవకాశం కల్పించబడింది. వ్యవసాయం నిమిత్తం నీరు వదలడం జరిగింది. మూడవ ప్రణాళిక ఆఖరునాటికి రూ. 28.29 లక్షల మొత్తం ఖర్చుపెట్టబడుతుంది. 1966–67 కు రూ. 1వ లక్ష కేటాయించబడింది.

13. మూసీ ప్రాజెక్టు (నల్గొండ జిల్లా) :—ఈ ప్రాజెక్టుపని పూర్తి అయింది. కట్టకు సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నాయి. మూడవ ప్రణాళిక చివరకు రూ. 311.41 లక్షల

ఖర్చు పెట్టడానికి పంకల్పించ బడింది. 1966–67 లో ఈ పథకానికి రూ. 6 లక్షలు కేటాయించ బడింది. పూర్తిగా 41,800 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించ బడింది.

14. స్వర్ణ ప్రాజెక్టు (ఆదిలాబాదు జిల్లా) :—ముఖ్య భాగపు తూము నిర్మాణం, మట్టికట్ట పనిలో 27 శాతం పూర్తి అయ్యాయి. మిగిలిన భాగం పనులు జరుగుతున్నాయి. మూడవ ప్రణాళిక చివరకు రూ. 29.40 లక్షలు ఖర్చు పెట్టబడుతుంది. 1966–67 లో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ. 6 లక్షలు.

15. నల్లవాగు ప్రాజెక్టు (మెదక్ జిల్లా) :—ముఖ్య భాగపు పనులు చేపట్టబడ్డాయి. అవి చురుకుగా జరుగుతున్నాయి. మట్టిపని, వాము పైటుకు కలుపు రోడ్డుకు సంబంధించిన రాతి పనులు పూర్తి అయ్యాయి. ప్రాజెక్టు పైటువద్ద సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం పూర్తికావస్తున్నది. మూడవ ప్రణాళిక చివరివరకు రూ. 7.52 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడు తుంది. 1966–67 లో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ. 11 లక్షలు.

16. లంకాసాగర్ ప్రాజెక్టు (ఖమ్మం జిల్లా) :—కట్టకు సంబంధించిన మట్టిపని 50 శాతం వరకు పూర్తి అయింది. మిగిలినపని జరుగుతున్నది. కుడిప్రక్క ముఖభాగపు తూము నిర్మాణం, కాల్వల ప్రత్యేకం పనులు చేపట్టవలసి ఉన్నాయి. మూడవ ప్రణాళిక చివరకు రూ. 9.17 లక్షలు ఖర్చు పెట్టబడుతోంది. 1966–67లో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ 8 లక్షలు.

17. కోటిపల్లివాగు ప్రాజెక్టు (హైదరాబాదు జిల్లా) :—ఈ ప్రాజెక్టు పని జరుగుతున్నది. మూడవ ప్రణాళిక చివరకు రూ. 2.76 లక్షలు ఖర్చు పెట్టబడుతుంది. 1966–67లో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ. 1 లక్ష.

18. ఊకచెట్టువాగు ప్రాజెక్టు (మహబూబ్‌నగర్ జిల్లా) :—రూ. 43 లక్షల వ్యయంతో, 6,000 ఎకరాల అదనపు ఆయకట్టుకు పారుదల కల్పించే నిమిత్తం కోయిల్‌సాగర్ పూర్తి రిజర్వాయరు మట్టాన్ని పెంచి, రామన్న పహాడ్ వద్ద ఆనకట్ట నిర్మించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ప్రణాళికా సంఘం ఈ పథకానికి సాంకేతిక ఆమోదం తెలిపింది. పరిపాలక మంజూరు త్వరలో లభిస్తుంది. ప్రాథమిక పనుల నిమిత్తం 1966–67లో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ. 1 లక్ష.

వరదనివారణ పథకాలు

